


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




హైదరాబాద్ సంపుటి:05 సంచిక :300 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ గురువారం- 14 - మే - 2026

## రాసి పెట్టుకోండి.. ధూళిపాళ్ల ఓడిపోవడం ఖాయం: అంబటి రాంబాబు



చలో మామిళ్లపల్లి కార్యక్రమంలో ధూళిపాళ్లపై అంబటి ఫైర్

రైతుల ఇళ్లు, గోడౌన్లపై దాడి చేయించడం ఏమిటని ప్రశ్న

లోకేశ్, పెమ్మసాని ఏం చెబితే ఐజీ అది చేస్తున్నారని విమర్శ

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో గుంటూరు జిల్లా పొన్నూరు నియోజకవర్గ పరిధిలోని మామిళ్లపల్లి ఘటన ఇప్పుడు పెను దుమారం రేపుతోంది. మొక్కజొన్న రైతులపై దాడులు జరిగాయని, అక్రమ కేసులు పెట్టారంటూ వైసీపీ చేపట్టిన 'చలో మామిళ్లపల్లి' కార్యక్రమంలో మాజీ మంత్రి అంబటి రాంబాబు... ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రపై విరుచుకుపడ్డారు. రైతుల ఇళ్లు, గోడౌన్లపై దాడులు చేయించడం ఏంటని అంబటి ప్రశ్నించారు. ప్రశ్నించే వారిపైనే దాడులు చేస్తారా అంటూ మండిపడ్డారు. "వచ్చే ఎన్నికల్లో ధూళిపాళ్ల నరేంద్ర ఓడిపోవడం ఖాయం, ఇది రాసుకోండి" మిగతా..2లో

## విచారణకు హాజరుకాలేకపోతున్నాను: పోలీసులకు బండి భగీరథ్ లేఖ



వ్యక్తిగత కారణాల వల్ల హాజరుకాలేకపోతున్నట్లు వెల్లడి

విచారణకు అందుబాటులోకి వచ్చేందుకు మరో రెండు రోజులు కావాలని విజ్ఞప్తి

దర్యాప్తుకు సహకరిస్తానన్న బండి భగీరథ్

విచారణకు హాజరయ్యేందుకు మరో తేదీని కేటాయించాలని విజ్ఞప్తి

ఢిల్లీ : కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్, తనపై నమోదైన పోక్సో కేసుకు సంబంధించి బుధవారం పోలీసుల విచారణకు హాజరుకాలేదు. వ్యక్తిగత కారణాల వల్ల తాను హాజరుకాలేకపోతున్నానని, విచారణకు అందుబాటులోకి వచ్చేందుకు రెండు రోజుల గడువు కావాలని పోలీసులకు లేఖ రాశాడు. ఈ మేరకు పేట్‌బషీరాబాద్ పోలీసులకు మెయిల్ పంపించాడు. మే 8వ తేదీన మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడన్న ఆరోపణలతో భగీరథ్‌పై పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో పోక్సో చట్టం కింద కేసు నమోదైంది. మిగతా..2లో

## అపోజిషన్ లీడర్ అంటే రబ్బర్ స్టాంప్ అనేది మోదీ భావన: వీహెచ్




- అపోజిషన్ లీడర్ అంటే రబ్బర్ స్టాంప్ అని ప్రధాని మోదీ భావిస్తున్నారని ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు మండిపడ్డారు.
- సీబీఐ డైరెక్టర్ అపాయింట్మెంట్ విషయంలో అపోజిషన్ లీడర్ అభిప్రాయాన్ని తీసుకోవాలని సూచించారు.

హైదరాబాద్, మే 13: మోదీ ప్రభుత్వం రాజ్యాంగానికి తూట్లు పొడుస్తోందని ప్రభుత్వ సలహాదారు

# సీఎం రేవంత్‌రెడ్డితో ఉబర్ సీఈవో భేటీ..
# హైదరాబాద్‌లో విస్తరణపై చర్చ

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో జూబ్లీహిల్స్ నివాసంలో ఉబర్ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దారా ఖోస్రోషాహి బుధవారం సమావేశం అయ్యారు.

ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు.



హైదరాబాద్, మే 13: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో జూబ్లీహిల్స్ నివాసంలో ఉబర్ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దారా ఖోస్రోషాహి ఈరోజు (బుధవారం) సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఉబర్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ (జదీూ) మధు కన్నన్, ఉబర్ ఇండియా, సౌత్ ఆసియా ప్రెసిడెంట్ ప్రభ్‌జీత్ సింగ్, చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ ప్రవీణ్ నిప్పల్లి నాగ, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి పాల్గొన్నారు. ఉబర్ విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి ముందుకు సాగుతామని సీఈవో ఖోస్రోషాహి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో ఉబర్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను విస్తరిస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డికి ఉబర్ సీఈవో తెలిపారు. అమెరికా వెలుపల ఏర్పాటు చేసిన ఈ మొదటి సెంటర్‌లో 600 మంది ఇంజనీర్లు పనిచేస్తున్నారని సీఈవో వివరించారు. భారత్ ఫ్యూచర్ సిటీలో ఉబర్ కార్పొరేట్ ఆఫీస్ నిర్మాణానికి ఆసక్తి చూపించారు. పార్కింగ్ వ్యాపారంలోకి వచ్చే అంశాన్ని పరిశీలించాలని ఉబర్ సీఈవోకి సూచించారు ముఖ్యమంత్రి. దేశంలోని ప్రముఖ నగరాల్లో పార్కింగ్ సమస్యను ఉబర్ ప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చారు సీఎం. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా మల్టీ లెవల్ పార్కింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తే బాగుంటుందని సూచించారు. సీఎం సూచనపైన సమగ్ర అధ్యయనం చేస్తామని ఉబర్ ప్రతినిధులు తెలిపారు. వ్యాపార విస్తరణకు అన్నివిధాలుగా రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందని ఉబర్ ప్రతినిధులకు సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు.

## బండి సంజయ్ కుమారుడు దేశం దాటి పోకుండా లుకౌట్ నోటీసులు జారీ చేయాలి




- కుమారుడి నేరం రుజువైతే బండి సంజయ్ పదవికి రాజీనామా చేయాలన్న కవిత
- మోదీతో బండి సంజయ్ వేదికను పంచుకోవడం తప్పుడు సంకేతాలు పంపిందని వ్యాఖ్య

తెలంగాణలో రాజకీయ శూన్యతను భర్తీ చేసేందుకే తమ పార్టీ పుట్టిందన్న కవిత కేంద్ర మంత్రి బండి సంజయ్ కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కవిత విమర్శనాస్త్రాలు సంధించారు. పోక్సో కేసులో ఉన్న బండి సంజయ్ కుమారుడు దేశం దాటి పోకుండా పోలీసులు వెంటనే లుకౌట్ నోటీసులు జారీ చేయాలని కవిత డిమాండ్ చేశారు. ఒకవేళ నేరం రుజువైతే బండి సంజయ్ తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని స్పష్టం చేశారు. లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి తండ్రిగా బండి సంజయ్ ప్రధాని మోదీతో కలిసి వేదికను పంచుకోవడం ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు పంపిందని ఆమె అభిప్రాయపడ్డారు.

# ఇప్పుడు ఆ బ్రాండ్లన్నీ ఏపీ నుంచే
# మంత్రి నారా లోకేష్

- 'మేడ్ ఇన్ ఏపీ'పై మంత్రి నారా లోకేష్ ఆసక్తికర ట్వీట్
- ప్రపంచ స్థాయి బ్రాండ్లు ఏపీ నుంచే తయారవుతున్నాయని వెల్లడి
- రాష్ట్రంలో తయారీ రంగంపై ఓ ప్రత్యేక వీడియో విడుదల
- ప్రపంచ స్థాయి మౌలిక వసతులే ఇందుకు కారణమన్న లోకేష్




అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో తయారీ రంగం దూసుకెళుతోందని, 'మేడ్ ఇన్ ఆంధ్రప్రదేశ్' అనేది ఇప్పుడు నాణ్యతకు, నమ్మకానికి చిహ్నంగా మారుతోందని రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. రాష్ట్రంలోని తయారీ రంగం పురోగతిని వివరిస్తూ ఆయన బుధవారం సోషల్ మీడియాలో ఓ ఆసక్తికర పోస్ట్ చేశారు. దీనికి సంబంధించిన ఓ ప్రత్యేక వీడియోను కూడా పంచుకున్నారు."మొబైల్ ఫోన్లు, స్క్రీన్ల నుంచి మొదలుకొని ఏసీలు, బైక్‌లు, కార్ల వరకు.. భారతీయులు విశ్వసించే ఎన్నో బ్రాండ్లు ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో తయారవుతున్నాయి" అని లోకేష్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రపంచ స్థాయి మౌలిక వసతులు, పనుల వేగవంతమైన అమలు, బలమైన తయారీ వ్యవస్థ వల్లే ఇది సాధ్యమైందని వివరించారు. "మేడ్ ఇన్ ఆంధ్రప్రదేశ్ అనేది వేగంగా నాణ్యతకు, నమ్మకానికి ప్రతీకగా నిలుస్తోంది. ఈ ప్రయాణంలో మీరు కూడా భాగస్వాములు కండి. ఆంధ్రప్రదేశ్‌లో తయారు చేయండి.. ప్రపంచం కోసం తయారు చేయండి" అని లోకేష్ పిలుపునిచ్చారు.

## కేరళ సీఎం ఎవరనేది గురువారం ప్రకటిస్తాం




- కేరళ సీఎం విషయమై ఖర్గేతో చర్చించిన రాహుల్‌గాంధీ
- గురువారం కేరళ సీఎం పేరు ప్రకటిస్తామన్న కాంగ్రెస్ అధిష్ఠానం

ఢిల్లీ : కేరళ ముఖ్యమంత్రి ఎంపికపై కాంగ్రెస్ అధిష్ఠానం మల్లాగుల్లాలు పడుతూనే ఉంది. ఫలితాలు విడుదలై దాదాపు పది రోజులు కావొస్తున్నా సీఎంను ఎంపిక చేయడంలో

# కేరళ టు లక్షద్వీప్ 'సీప్లేన్' సర్వీస్
# ట్రయల్ రన్ సక్సెస్

- కేరళ, లక్షద్వీప్‌ల మధ్య అనుసంధానాన్ని బలోపేతం చేసే దిశగా అడుగులు
- సీప్లేన్ తొలి ట్రయల్ రన్ విజయవంతం- మూడు రోజుల పాటు జరగనున్న ట్రయల్ రన్స్



ఢిల్లీ : కేరళ, లక్షద్వీప్ మధ్య ప్రయాణ సంబంధాలలో కీలక ఘట్టం చోటుచేసుకుంది. కొచ్చిలో కేరళ, లక్షద్వీప్‌లను కలిపే సీప్లేన్ సర్వీసుల ట్రయల్ రన్ విజయవంతంగా పూర్తైంది. కొచ్చిలో సీప్లేన్ తన ప్రయోగాత్మక ల్యాండింగ్, టేకాఫ్‌లను సక్సెస్‌ఫుల్‌గా బుధవారం పూర్తి చేసింది. ఈ క్రమంలో పర్యాటక రంగానికి, ద్వీపవాసుల ప్రయాణ సౌకర్యాలకు ఇదొక కీలక పురోగతిగా భావిస్తున్నారు. అలాగే కేరళ, లక్షద్వీప్‌ల అనుసంధానాన్ని మెరుగుపరచడానికి, ద్వీప పర్యాటకానికి కొత్త ఊపునివ్వడానికి దీన్నొక కీలక చర్యగా చెబుతున్నారు.

### 12 ట్రయల్ రన్స్

ఈ తొలి సీప్లేన్ ట్రయల్ రన్ ప్రధాన లక్ష్యం ప్రాంతీయ విమానయాన కార్యకలాపాల సాధ్యాసాధ్యాలను అంచనా వేయడం, తద్వారా కొచ్చి, లక్షద్వీప్‌లోని మిగతా..2లో

## వంటగ్యాస్, బియ్యం అక్రమ రవాణా, పెట్రోల్ నిల్వలపై నిఘా ఉంచాలి




- గ్యాస్ సరఫరా, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాలపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన నాదెండ్ల
- సరిపడా నిల్వలు ఉన్నప్పటికీ పర్యవేక్షణ లోపంతో గ్యాస్ డెలివరీలో జాప్యం జరుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేసిన మంత్రి

అమరావతి : రాష్ట్రంలో ఎల్పీజీ గ్యాస్ సరఫరాలో నెలకొన్న బ్యాక్‌లాగ్స్‌ను ఈ నెల 16వ తేదీ నాటికి పూర్తిస్థాయిలో పరిష్కరించాలని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ

# సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ భేటీ..

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గురువారం కేబినెట్ భేటీ జరగనుంది.
- ఉదయం 10:30 గంటలకు ఏపీ సచివాలయంలో మంత్రిమండలి సమావేశం కానుంది.



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గురువారం కేబినెట్ భేటీ జరగనుంది. ఉదయం 10:30 గంటలకు ఏపీ సచివాలయంలో మంత్రిమండలి సమావేశం కానుంది. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పొదుపు పిలుపు, చర్యలపై సీఎం, మంత్రులు ప్రత్యేకంగా చర్చించనున్నారు. అనంతరం దీనిపై అధికారులు, మంత్రులకు సీఎం చంద్రబాబు పలు కీలక సూచనలు చేసే అవకాశం కనిపిస్తోంది.ఏపీలోని ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ అంశంపైనా మంత్రిమండలిలో సుదీర్ఘంగా చర్చించనున్నారు. 17వ ఎస్ఐపీబీ ఆమోదించిన పలు అంశాలపైనా చర్చించి ఆమోదం తెలపనున్నారు. మొత్తం 25 ప్రాజెక్టులకు సంబంధించి రూ.2,01,023 కోట్ల పెట్టుబడులకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. విశాఖలో రూ.1 లక్ష కోట్లతో రిలయన్స్ డేటా సెంటర్‌కు మంత్రిమండలి ఆమోదం తెలపనుంది. సత్యసాయి జిల్లాలో రూ.51 వేల కోట్లతో సోలార్ పవర్ ప్లాంట్‌కు ఆమోదం ఇవ్వనుంది. కడపలో రూ.12 వేల కోట్లతో అదానీ గ్రూప్ హైడ్రో ఎనర్జీ పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుకు మిగతా..2లో

## అమరావతిలో భారీ మెడికల్ ప్రాజెక్టు.. బొల్లినేని కాలేజీకి సీఎం చంద్రబాబు శంకుస్థాపన




- అమరావతి నిడమర్రులో బొల్లినేని మెడికల్ కాలేజీకి సీఎం చంద్రబాబు శంకుస్థాపన
- లక్ష మందికి నైపుణ్య శిక్షణ అందించి గ్లోబల్ మెడికల్ హబ్‌గా మార్చడమే లక్ష్యం
- గడువులోగా ప్రాజెక్టులు పూర్తి చేయాలని పారిశ్రామికవేత్తలకు స్పష్టమైన ఆదేశాలు
- అమరావతితో పాటు విశాఖ, రాయలసీమ సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు వెల్లడి
- డిసెంబరు నాటికి దేశంలోనే తొలి క్వాంటం కంప్యూటర్ ఏపీలో ఏర్పాటు చేస్తామని ప్రకటన

మొదటి పేజి తరువాయి

## సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ భేటీ..

ఆమోదముద్ర వేయనుంది. తిరుపతిలో రూ.2,500 కోట్లతో రాయల్ ఎన్‌ఫీల్డ్ ద్విచక్రవాహన తయారీ పరిశ్రమకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. పలు కీలక సంస్థలకు భూ కేటాయింపులకు సంబంధించి సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రిమండలి ఆమోదం తెలపనుంది.

## అపోజిషన్ లీడర్ అంటే రబ్బర్ స్టాంప్ అనేది మోదీ భావన: వీహెచ్

వీ.హనుమంతరావు(వీహెచ్) విమర్శలు గుప్పించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. అపోజిషన్ లీడర్ అంటే రబ్బర్ స్టాంప్ అని మోదీ భావిస్తున్నారని మండిపడ్డారు. సీబీఐ డైరెక్టర్ అపాయింట్మెంట్ విషయంలో అపోజిషన్ లీడర్ అభిప్రాయాన్ని తీసుకోవాలని సూచించారు. ప్రతిపక్ష నేత అభిప్రాయం తీసుకోకపోవడంతో రాహుల్ గాంధీ లేఖ రాసినట్లు చెప్పారు. ప్రధానికి రాహుల్ లేఖ రాయడాన్ని అభినందిస్తున్నట్లు తెలిపారు. మోదీకి అనుకూలంగా ఉన్న వాళ్లను సీబీఐ డైరెక్టర్‌గా నియమిస్తారా అని వీహెచ్ ప్రశ్నించారు. భజన చేసే వాళ్లకే మోదీ.. పదవులు ఇస్తున్నారని ఆరోపించారు. రాహుల్ పోరాటానికి తన సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు వీహెచ్ తెలిపారు. అంబేద్కర్‌ను, రాజ్యాంగాన్ని బీజేపీ అవమానిస్తోందని మండిపడ్డారు. జనగణనలో బీసీ కాలమ్ లేకపోవడం అన్యాయమన్నారు. ఆర్ఎస్ఎస్ చేతిలో నరేంద్ర మోదీ కీలు బొమ్మగా మారారని దుయ్యబట్టారు. 'సబ్ కా సాథ్.. సబ్ కా వికాస్' అబద్ధమని... బీజేపీ వికాసం మాత్రమే జరుగుతోందని వీహెచ్ వ్యాఖ్యానించారు

## కేరళ సీఎం ఎవరనేది గురువారం ప్రకటిస్తాం

ఒక నిర్ణయానికి రాలేకపోతోంది. సీఎం విషయమై చర్చించేందుకు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే నివాసానికి వెళ్లారు. దాదాపు 40 నిమిషాలు వీరిద్దరి మధ్య చర్చలు జరిగినా ముఖ్యమంత్రి పేరును ఖరారు చేయలేదు. అయితే గురువారం కేరళ సీఎం పేరును ప్రకటిస్తామని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ తెలిపారు. సీఎల్ పీ తీర్మానం మేరకు అధిష్ఠానం అందరితో చర్చలు జరిపి ఒక నిర్ణయానికి వచ్చిందని వెల్లడించారు. మరోవైపు ముఖ్యమంత్రి ఎంపికపై కాంగ్రెస్ అధిష్ఠానం జాప్యాన్ని నిరసిస్తూ రాహుల్, ప్రియాంకలకు వ్యతిరేకంగా వయనాడ్‌లోని కాంగ్రెస్ కార్యాలయం బయట కొందరు పోస్టర్లు అంటించారు. సీఎం ఎంపికపై జాపాన్ని ఇలాగే కొనసాగిస్తే వయనాడ్ నుంచి మరోసారి గెలవలేరని హెచ్చరించారు. కేసీ వేణుగోపాల్‌ను సీఎంగా ఖరారు చేస్తే కేరళ ప్రజలు ఎప్పటికీ క్షమించరని తెలిపారు. రాహుల్, ప్రియాంకల మూర్ఖపు నిర్ణయాలను కేరళ ప్రజలు అంగీకరించరని మరో పోస్టరులో రాసి ఉంది.

## ఇప్పుడు ఆ బ్రాండ్లన్నీ ఏపీ నుంచే: మంత్రి నారా లోకేష్

'ఆయన షేర్ చేసిన వీడియోలో ఏపీలో కార్యకలాపాలు సాగిస్తున్న పలు ప్రఖ్యాత కంపెనీల ఉత్పత్తులను, తయారీ యూనిట్లను ప్రదర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడులను ఆకర్షించేందుకు, పారిశ్రామిక అభివృద్ధిని ప్రోత్సహించేందుకు కట్టుబడి ఉందని ఈ పోస్ట్ ద్వారా స్పష్టమవుతోంది.

## రాసి పెట్టుకోండి.. ధూళిపాళ్ల ఓడిపోవడం ఖాయం: అంబటి రాంబాబు

అంటూ మూడేళ్ల ముందే ఆయన జోస్యం చెప్పారు. రైతుల కాలి ధూళికి ఆయన కొట్టుకుపోతారని వ్యాఖ్యానించారు. మా కుటుంబంపై, మా కులంపై , మా పార్టీపై కక్ష కట్టి ఇలాంటి దాడులు చేస్తున్నారా అని అంబటి నిలదీశారు. గుంటూరు ఐజీ త్రిపాఠి ఖాకీ డ్రెస్ వేసుకోవడం లేదని, పచ్చ డ్రెస్ (టీడీపీ రంగు) వేసుకుంటున్నారని ఆరోపించారు. లోకేశ్, పెమ్మసాని ఏం చెబితే ఐజీ అది చేస్తున్నారని విమర్శించారు. తప్పు చేస్తే ఎంతటి పెద్ద అధికారినైనా చట్టప్రకారం శిక్షిస్తామని, తప్పుడు కేసులు వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. గోడౌన్‌లో సీజ్ చేసిన మొక్కజొన్నను వెంటనే విడుదల చేయాలని కోరారు. అరెస్టులకు భయపడేది లేదని, అవసరమైతే జైలుకు వెళ్లడానికైనా సిద్ధమని అంబటి రాంబాబు స్పష్టం చేశారు.

## విచారణకు హాజరుకాలేకపోతున్నాను

ఈ కేసులో భాగంగా బుధవారం మధ్యాహ్నం రెండు గంటలకు విచారణకు హాజరుకావాలని పోలీసులు నిన్న నోటీసులు జారీ చేశారు. అయితే, తక్కువ సమయంలో నోటీసులు అందాయని, తనపై వచ్చిన తప్పుడు ఆరోపణలకు వ్యతిరేకంగా ఆధారాలు, సమాచారం సేకరించేందుకు సమయం కావాలని భగీరథ్ పోలీసులకు రాసిన లేఖలో పేర్కొన్నారు. దర్యాప్తునకు పూర్తిగా సహకరిస్తానని ఆయన స్పష్టం చేశారు. విచారణకు హాజరయ్యేందుకు మరో తేదీని సూచించాలని కోరారు. మరోవైపు, ఈ కేసులో పోలీసులు ఇప్పటికే కఠినమైన పోక్సో సెక్షన్ 5(1), 6ను ఎఫ్ఐఆర్‌లో చేర్చారు. ఈ సెక్షన్ల కింద నేరం రుజువైతే 20 ఏళ్లకు పైగా జైలు శిక్ష పడే అవకాశం ఉంది. ఈ కేసుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో డీసీపీ రితిరాజ్ పర్యవేక్షణలో దర్యాప్తు వేగవంతమైంది. ఇదిలా ఉండగా, భగీరథ్ ముందస్తు బెయిల్ కోసం తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై గురువారం విచారణ జరగనుంది. తప్పుడు కేసు పెట్టి రూ.5 కోట్లు డిమాండ్ చేశారని బాధితురాలి కుటుంబంపై భగీరథ్ కరీంనగర్‌లో ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే.

## 28 ఏళ్లుగా పెరగని పెన్షన్..!

దేశం నిత్య నూతనంగా వెలుగొందుతూ ప్రపంచవ్యాప్తం గా ముందంజలో నిలవాలంటే ఇంధనం, విద్యుత్ శక్తి నిరంతరాయంగా అవసరం. ఈ రెండింటికీ ఆధారం భూగర్భంలోని బొగ్గు నిక్షేపాలే. అలాంటి బొగ్గును విషవాయువుల మధ్య, ప్రాణాలకు తెగించి, అనారోగ్యాలతో పోరాడుతూ బొగ్గు గని కార్మికులు దేశాభివృద్ధికి తమ జీవితాలను అంకితం చేస్తారు. అయితే జీవితాంతం ఇందులో పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన అనంతరం వారికి కోల్ మైన్స్ పెన్షన్ 1998 పథకం ప్రకారం ఆనాటి జీతభత్యాలపై కేవలం 25 శాతం పెన్షన్ మాత్రమే లభిస్తోంది. అయితే గత 28 సంవత్సరాలుగా ఈ పెన్షన్ పథకాన్ని ఒక్కసారి కూడా సవరించలేదు. దేశంలోని అన్ని రంగాల్లో జీతభత్యాలు, పెన్షన్లు కాలానుగుణంగా పెరుగుతున్నప్పటికీ, బొగ్గు ఉద్యోగుల పెన్షన్ మాత్రం మార్పులేకుండా ఉండటం బాధాకరం. పెరుగుతున్న ధరలు, వైద్య ఖర్చులు, జీవన వ్యయాలతో చాలీచాలని పెన్షన్‌పై జీవితం గడపడం రిటైర్డ్ ఉద్యోగులకు అత్యంత కష్ట సాధ్యంగా మారింది. వైద్య సౌకర్యాలు కూడా సరైన స్థాయిలో లేవు. ఈ పెన్షన్ పెంపు కోసం కేంద్ర మంత్రులు, అధికారులు, రాష్ట్రపతి, ప్రధానమంత్రి తదితరులకు అనేకసార్లు వినతిపత్రాలు సమర్పించినా, ఢిల్లీ, వారణాసి, కోల్‌కతా వంటి ప్రాంతాల్లో ధర్నాలు నిర్వహించినా ఫలితం కనిపించలేదు. అనేక మంది పెన్షన్ పెంపు ఆశతోనే జీవితాలను ముగిస్తున్నారు. దేశ అభివృద్ధికి తమ చెమట, రక్తం ధారపోసిన బొగ్గు ఉద్యోగుల పట్ల కేంద్ర ప్రభుత్వం మానవత్వంతో స్పందించి, కోల్ మైన్స్ పెన్షన్ 1998 పథకాన్ని వెంటనే సవరించి పెన్షన్ పెంచాలని ప్రధానమంత్రిని వినమ్రంగా కోరుతున్నాం. అలాగే ఈ సమస్యను నిరంతరం పార్లమెంట్‌లో ప్రస్తావిస్తున్న వంశీకృష్ణకు కృతజ్ఞతలు..

## ప్రధాని పొదుపు ప్రవచనం

కేంద్రంలో బీజేపీ నేతృత్వంలోని ప్రధాని నరేంద్రమోదీ పాలన అంతా పైన పటారం, లోన లొటారమేనని తేలిపోయింది. విశ్వగురు, వికసిత్ భారత్‌గా దేశాన్ని మోదీ తీర్చిదిద్దుతున్నారని, స్వతంత్ర భారతంలోనే మోదీ పాలన స్వర్ణయుగమని బీజేపీ బృందాలు విశేషణాలు జోడించి మరీ భజనలు చేశాయి. కానీ ఇప్పుడు అసలు రంగు బయటపడింది. సాక్షాత్తు మోదీనే తన గాలిబుడగను తానే పేల్చుకున్నారు. దేశం చాలా క్లిష్ట పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నదని చేతులెత్తేశారు. ఆర్థికం అదుపు తప్పిందని చెప్పేశారు. మోదీ తెలంగాణకు వస్తున్నారు, వరాలు ఇస్తారంటూ గల్లీ బీజేపీ లీడర్లు ఎప్పటిలాగే హడావుడి చేశారు. ఇంతకుముందు వచ్చినప్పుడు కూడా రాష్ట్రానికి ఇచ్చిన వరాలో, వరహాలో ఏమీ లేకపోయినా.. ప్రచారం మీద బతికే అలవాటు వారిది. తీరా పరేడ్ గ్రౌండ్స్‌కు వచ్చి ప్రసంగ కవాతు చేసిన మోదీ పీచే ముడ్ అంటూ అటు బీజేపీ శ్రేణులను, ఇటు జనాలను ఉలిక్కిపడేలా చేశారు. దేశం పరిస్థితేం బాగాలేదని, ప్రజలు విలాసాలు తగ్గించుకోవాలని, దుబారా ఖర్చు పెట్టకూడదని సుద్దులు చెప్పారు. తెలంగాణకు ఏవో పైసలిచ్చి పోతారని అనుకుంటే పైజామాలో రెండు జేబులు తెరిచి తూచ్ అన్నారు. సరే, దేశం ఆర్థికంగా అధ్వానంగా ఉన్నది. సంక్షోభంలో కూడా చిక్కుకున్నది. మరి ప్రధాని అయిన మోదీ, ఎలా గట్టెక్కిస్తారో చెప్పాలి కదా! కానీ ఆ బాధ్యతను కూడా ప్రజల భుజాలపై పడేశారు. నిండుకున్న దేశ ఖజానా నిండుకుండలా తయారయ్యేందుకు కొన్ని చిట్కాలు చెప్పారు. ఏడాదిపాటు ప్రజలు విదేశీ ప్రయాణాలు తగ్గించుకోవాలని, ఫంక్షన్లకు బంగారం కొనుగోలు చేయవద్దని, పెట్రోల్, డీజిల్ వాడకం తగ్గించుకోవాలని, సొంత వాహనాలు వదిలిపెట్టి మెట్రో, ఆర్టీసీ వంటి ప్రజారవాణాను ఆశ్రయించాలని నొక్కి వక్కాణించారు. కానీ వ్యక్తిగత వాహనాలను తగ్గించుకొంటే, జనమంతా ప్రయాణించేందుకు సరిపడా ప్రజారవాణా వ్యవస్థ ఉన్నదో లేదో మోదీకి తెలుసా? యూరియా వాడకం కూడా తగ్గించాలని రైతులకు కూడా సలహా ఇచ్చారు. విదేశీటూర్లు, డెస్టినేషన్ వెడ్డింగ్‌ల మోజును వదిలిపెట్టాలని ప్రధాని సెలవిచ్చారు. విదేశీ ప్రయాణాలు, డెస్టినేషన్ వెడ్డింగ్‌లు, బంగారం కొనుగోళ్లు ఎంత మంది ప్రజలు చేస్తున్నారు? ఇప్పటికే యూరియా కొరతతో అన్నదాతలు అరిగోస పడుతున్నారు. ఇప్పుడు ఇంకా కోత పెట్టాలంటే రైతులు నట్టేట మునగాలా? ఆఖరికి వంట నూనె వాడకం కూడా తగ్గించుకోవాలని చెప్పారు. సరుకుల లిస్ట్ నుంచి విదేశాల నుంచి దిగుమతి అయ్యే వస్తువులను తొలగించాలని చెప్పుకొచ్చారు. అంటే వ్యాపార సంస్థలకు అంతా దోచిపెట్టగా పాలకుల అసమర్థతతో కుదేలైన అర్థిక రంగాన్ని ఇప్పుడు ప్రజలు కడుపులు కట్టుకొని నిలబెట్టాలన్నమాట. అదే దేశభక్తి అంట, ఇదొక ఎమోషనల్ బ్లాక్ మెయిలింగ్ అని ఎవరైనా అనుకోవడంలో ఏమైనా తప్పవుతుందా? దేశ ఆర్థిక పరిస్థితిపై ప్రధాని నరేంద్రమోదీ నిస్సహాయతను ప్రదర్శించడానికి కారణాలు ఏమై ఉంటాయి? 12 ఏండ్ల బీజేపీ పాలనలో దేశం ఆర్థిక రంగంలో విధ్వంసానికి గురైంది. రెండు వ్యాపార దిగ్గజాలకు దేశాన్ని దోచిపెట్టగా ఇప్పుడు ఖజానా ఖాళీ అయింది. ఇదే అసలు కారణం. విదేశీ వస్తువులను దిగుమతి చేసుకోవాలంటే డాలర్ రూపంలో చెల్లింపులు చేయాల్సి ఉంటుంది. కానీ పెద్దనోట్ల రద్దు నిర్ణయం దేశ ఆర్థిక వ్యవస్థలో భారీ కుదుపునకు కారణమైంది. 2014లో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పుడు డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ రూ.60 కాగా, 2026 నాటికి రూ.94కు చేరింది. దేశంలో వృద్ధి రేటు 2014లో 7.41శాతం ఉంటే, 2026లో 6.5గా నడుస్తున్నది. ఇలా ఏ రంగం తీసుకున్నా పతనావస్థనే కనిపిస్తున్నది. 2014లో నాటి ఎన్నికల ప్రచారంలో మోదీ మాట్లాడిన మాటలు ఇప్పుడు చూస్తే నవ్వుకోని జనాలు ఉండరు. ఇంత జరుగుతున్నా బీజేపీ పాలనలో భారత్ ప్రపంచ శక్తిగా, విశ్వగురుగా అవతరించిందంటూ కమలం పార్టీ ప్రచారకులు ఊదరగొట్టారు.

## వంటగ్యాస్, బియ్యం అక్రమ రవాణా, పెట్రోల్ నిల్వలపై నిఘా ఉంచాలి

మొదటి పేజి తరువాయి




మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. విజయవాడ నుంచి జిల్లాల పౌర సరఫరాల అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. పర్యవేక్షణాలోపంపై మంత్రి ఆగ్రహం: గ్యాస్ సరఫరా, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా నిరోధం, పెట్రోల్ బంకుల పర్యవేక్షణ వంటి కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. కొన్ని జిల్లాల్లో గ్యాస్ బుకింగ్ చేసినా డెలివరీలో తీవ్ర జాప్యం జరుగుతోందని, ముఖ్యంగా పశ్చిమ గోదావరి, ఏలూరు, అనకాపల్లి, విశాఖపట్నం, గుంటూరు జిల్లాల్లో బ్యాక్‌లాగ్స్ అధికంగా ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సరిపడా నిల్వలు ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ లోపం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని చోట్ల 5 వేలకు పైగా బుకింగ్స్ పెండింగ్‌లో ఉండటంపై అసహనం వ్యక్తం చేస్తూ, బాధ్యులైన డిస్ట్రిబ్యూటర్లపై అవసరమైతే సస్పెన్షన్ వేటు వేయాలని ఆదేశించారు. అక్రమ రవాణాపై పీడీ యాక్టు: గ్యాస్ బుక్ చేసిన 4 నుంచి 5 రోజుల్లోనే వినియోగదారుడి ఇంటికి సిలిండర్ చేరేలా యంత్రాంగం పనిచేయాలన్నారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రతి జిల్లాలో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. గోదాములు, రేషన్ దుకాణాల నుంచే బియ్యం పక్కదారి పడుతున్నట్లు సమాచారం ఉందని, అక్రమాలకు పాల్పడే డీలర్లు, ఎంఎల్ఎస్ పాయింట్ల ఇన్‌చార్జిలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కేవలం 6ఏ కేసులు మాత్రమే కాకుండా, పోలీసు శాఖతో సమన్వయం చేసుకొని అక్రమ రవాణా మాఫియాపై పీడీ యాక్టు నమోదు చేయాలని ఆదేశించారు. సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశం: పెట్రోల్ బంకుల వద్ద కృత్రిమ కొరత సృష్టించకుండా నిత్యం తనిఖీలు నిర్వహించాలని మంత్రి అధికారులకు సూచించారు. బంకుల్లో నిల్వలు ఉన్నాయని తెలిపేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయించి ప్రజల్లో ధైర్యం నింపాలని అన్నారు. బల్క్ అమ్మకాలు, అక్రమ లావాదేవీలపై నిఘా ఉంచాలని, సోషల్ మీడియాలో వదంతులు వ్యాప్తి చేసే వారిపై పోలీసుల సాయంతో చర్యలు తీసుకోవాలని చెప్పారు. కొన్ని జిల్లాల్లో నాణ్యత లేని సరుకులు సరఫరా అవుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, వాటిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల శాఖ కమిషనర్ కన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ కుమారుడు దేశం దాటి పోకుండా లుకౌట్ నోటీసులు జారీ చేయాలి

మొదటి పేజి తరువాయి

బాధితురాలి జీవితాన్ని దెబ్బతీసేలా వీడియోలు పోస్ట్ చేసిన వారిని అరెస్ట్ చేయాలని, ఆ అకౌంట్లను బ్లాక్ చేయాలని కోరారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కోసం సీఎం రేవంత్ రెడ్డి కేంద్రానికి లేఖ రాయాలని కవిత అన్నారు. ఇప్పటివరకు ఆయన ఈ ప్రాజెక్టును ఒక్కసారి కూడా సందర్శించకపోవడం ఏమిటని ఆమె ఆక్షేపించారు. ఏపీ సీఎం చంద్రబాబు పోలవరం కోసం కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నారని, కానీ తెలంగాణ ప్రభుత్వం నీటి వనరుల




వినియోగంలో విఫలమవుతోందని విమర్శించారు. తెలంగాణ రక్షణ సేన అధికారంలోకి వస్తే వాటర్ కమిషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కులగణనలో ఓబీసీ కాలమ్ తప్పనిసరిగా ఉండాలని, బీసీలకు 50 శాతం రిజర్వేషన్ల సాధన కోసం దేశవ్యాప్తంగా పోరాడతామని కవిత తెలిపారు. నీట్ పేపర్ లీక్ గురించి ఆమె మాట్లాడుతూ... జాతీయ స్థాయి పరీక్షల పేపర్ లీక్ ఘటనలను కేంద్రం సీరియస్‌గా తీసుకోవాలని, విద్యార్థుల జీవితాలతో ఆడుకోవద్దని హెచ్చరించారు. తెలంగాణలో ఉన్న రాజకీయ శూన్యతను భర్తీ చేయడానికే తమ పార్టీ పుట్టిందని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## అమరావతిలో భారీ మెడికల్ ప్రాజెక్టు.. బొల్లినేని కాలేజీకి సీఎం చంద్రబాబు శంకుస్థాపన

మొదటి పేజి తరువాయి

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని ప్రపంచస్థాయి వైద్య, నైపుణ్యాభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దే బృహత్ ప్రణాళికకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా, నిడమర్రులో "బొల్లినేని ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్కిల్, ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్" (బొల్లినేని మెడికల్ కాలేజీ అండ్ స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ) నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీ గంటి హరీష్, రాష్ట్ర మంత్రి పయ్యావుల కేశవ్, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, రాష్ట్ర సమగ్రాభివృద్ధిపై తన దార్శనికతను, ప్రభుత్వ ప్రణాళికలను ఆవిష్కరించారు. చిన్న స్థాయిలో ప్రారంభమైన కిమ్స్ ఆస్పత్రి ఇప్పుడు రూ.30 వేల కోట్ల సంస్థగా ఎదిగిన విషయాన్ని గుర్తుచేస్తూ, పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తేనే రాష్ట్రానికి, దేశానికి సంపద సృష్టి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. అమరావతి అభివృద్ధికి అనేకమంది పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

### గడువులతో కూడిన జవాబుదారీతనం

"గతంలో రాష్ట్రంలో 23 నెలల పాటు విధ్వంసం, అరాచకం చూశాను. అలాంటి పాలన నా జీవితంలో చూడలేదు. ఇప్పుడు శంకుస్థాపనలతో ఆగిపోకుండా, నిర్దేశిత గడువులోగా ప్రాజెక్టులు పూర్తి చేసి ప్రారంభోత్సవాలు కూడా జరుపుకోవాలి" అని చంద్రబాబు అన్నారు. ఈ మెడికల్ కాలేజీ, యూనివర్సిటీ నిర్మాణం 2027 నాటికి పూర్తి కావాలని ఆకాంక్షించారు. ఇటీవలే శంకుస్థాపన చేసిన గూగుల్ క్యాంపస్‌ను 2028 ఆగస్టుకు, ఆర్సెలార్ మిట్టల్ ప్లాంట్ మొదటి దశను 2028 డిసెంబరుకు పూర్తి చేయాలని ఆదేశాలిచ్చినట్లు తెలిపారు. "అనుమతులు ఆటోపైలట్ మోడ్‌లో ఇచ్చే బాధ్యత మాది. నిర్మాణాలు పూర్తి చేసి కార్యకలాపాలు ప్రారంభించే బాధ్యత పారిశ్రామికవేత్తలది" అని భరోసా ఇచ్చారు.

### బొల్లినేని ప్రాజెక్టు వివరాలు

మొత్తం 25 ఎకరాల్లో ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకోనుంది. ఇందులో 23 ఎకరాల్లో మెడికల్ కాలేజీ, 2 ఎకరాల్లో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు కానుంది. 500 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, 250 మెడికల్ సీట్లు, 1000 నాన్-మెడికల్ సీట్లు, మరో 1000 మందికి శిక్షణ ఇవ్వనున్నారు. తద్వారా లక్ష మందికి నైపుణ్యం అందించి, ప్రపంచవ్యాప్తంగా వైద్యులు, నర్సులు, పారామెడికల్ సిబ్బందికి ఉన్న డిమాండ్‌ను తీర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. "ప్రపంచంలో ప్రతి ముగ్గురు వైద్య సిబ్బందిలో ఒకరికి అమరావతిలోనే శిక్షణ ఇచ్చే స్థాయికి ఈ సంస్థ ఎదగాలి," అని సీఎం ఆకాంక్షించారు.

### రాష్ట్ర సమగ్ర అభివృద్ధి ప్రణాళిక

ముఖ్యమంత్రి తన ప్రసంగంలో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికలను వివరించారు. టెక్నాలజీ: దేశంలోనే తొలి క్వాంటం కంప్యూటర్‌ను ఈ ఏడాది డిసెంబరు నాటికి అమరావతిలో ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. పరిశ్రమలు: రాయలసీమలో ఈ నెల 15న ఫైటర్ జెట్ పరిశ్రమకు శంకుస్థాపన చేయనున్నట్లు, కర్నూలును డ్రోన్ సిటీగా, శ్రీసిటీని ఇండస్ట్రియల్ హబ్‌గా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. నగరాభివృద్ధి: అమరావతితో పాటు విశాఖను కూడా విశ్వనగరంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. హరిత ఇంధనం: విదేశాలపై ఆధారపడకుండా, ప్రతి ఇంటిపైనా సోలార్ రూఫ్‌టాప్‌లతో విద్యుత్ ఉత్పత్తి చేసుకునేలా



కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం ప్రజలపై మోపిన రూ.32 వేల కోట్ల విద్యుత్ భారాన్ని తగ్గించామని, ఛార్జీలు పెంచకుండా తగ్గిస్తున్నామని పేర్కొన్నారు. ఆరోగ్య రంగం: రాష్ట్ర బడ్జెట్‌లో వైద్యారోగ్యశాఖకు రూ.20 వేల కోట్లు కేటాయించామని, సంజీవని ద్వారా డిజిటల్ వైద్య సేవలు అందిస్తామని చెప్పారు. రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతుల త్యాగాన్ని స్మరించుకున్న చంద్రబాబు, వారి భవిష్యత్తుకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అమరావతిని భవిష్యత్ నగరంగా నిర్మించి, రాష్ట్ర యువతకు లక్షల ఉద్యోగాలు కల్పించడమే తన ఆలోచన అని స్పష్టం చేశారు.

## కేరళ టు లక్షద్వీప్ 'సీప్లేన్' సర్వీస్- ట్రయల్ రన్ సక్సెస్

మొదటి పేజి తరువాయి

వివిధ ద్వీపాల మధ్య శాశ్వత, ప్రత్యక్ష సీప్లేన్ సర్వీసుల అనుసంధానానికి పునాది వేయడమే. ఈ మిషన్ కోసం స్కైహాప్ ఏవియేషన్ లిమిటెడ్ యాజమాన్యంలోని ఇరవై సీట్ల ట్విన్ ఓటర్ సీప్లేన్‌ను ఉపయోగించారు. ఈ విమానం నీటిపైనా, భూమిపైనా ల్యాండింగ్, టేకాఫ్ అయ్యే సామర్థ్యాన్ని కలిగి ఉంది. మొత్తం మూడు రోజుల (మే 13 నుంచి ప్రారంభం) పాటు 12 ట్రయల్ రన్స్ జరగనున్నాయి. ఈ ప్రయోగాలు ప్రధానంగా రెండు మార్గాల్లో జరుగుతాయి. మొదటి మార్గం కొచ్చి- అగట్టి- కల్పేని- కవరట్టిలను కలుపుతుంది. రెండో మార్గం కొచ్చి- కదమ్మత్- కిల్తాన్- అగట్టిని కలుపుతుంది. ఈ మార్గాలు లక్షద్వీప్‌లోని వివిధ ద్వీపాలకు ప్రయాణ సమయాన్ని తగ్గించడంలో, మరిన్ని ద్వీపాలను విమాన సేవల పరిధిలోకి తీసుకురావడంలో సహాయపడతాయని అధికారులు భావిస్తున్నారు.

### కార్యకలాపాలను పర్యవేక్షిస్తున్న సీఐఏఎల్

డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ), లక్షద్వీప్ అధికారులు, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాతో సహకారంతో కొచ్చి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు లిమిటెడ్ (సీఐఏఎల్) ఈ సీప్లేన్ ట్రయల్ రన్స్ కార్యకలాపాలను సమన్వయం చేస్తోంది. సీఐఏఎల్ గ్రౌండ్ హ్యాండ్లింగ్, భద్రతా ఏర్పాట్లు, ఇతర సాంకేతిక సహాయాన్ని




అందిస్తోంది.

### టూరిజానికి మేలు

కాగా, ఈ సీప్లేన్ ప్రాజెక్ట్ లక్షద్వీప్ సమగ్ర అభివృద్ధిపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుందని అధికారులు భావిస్తున్నారు. కేరళ, లక్షద్వీప్ మధ్య ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గించడం ద్వారా ఈ సేవ పర్యాటక రంగాన్ని పునరుజ్జీవింపజేస్తుందని యోచిస్తున్నారు. అలాగే వైద్య అత్యవసర పరిస్థితులలో ద్వీపవాసులు కొచ్చికి వచ్చేందుకు వేగవంతమైన రవాణాను అందిస్తుందని అభిప్రాయపడుతున్నారు. ఈ సీప్లేన్ ప్రాజెక్టు ఆర్థికాభివృద్ధికి కూడా మార్గం సుగమం చేస్తుందని భావిస్తున్నారు. ఈ మెరుగైన రవాణా అనుసంధానం స్థానిక వ్యాపారాలను బలోపేతం చేస్తుందని, అలాగే కొత్త ఉపాధి అవకాశాలను సృష్టిస్తుందని చెబుతున్నారు.

### ఇదొక కీలక ముందడుగు : సీఐఏఎల్

కేరళ, లక్షద్వీప్‌ల మధ్య సంబంధాలను బలోపేతం చేయడానికి, అలాగే ఒక సుస్థిర రవాణా వ్యవస్థను నిర్మించడానికి ఈ ప్రయోగాత్మక సేవను కొచ్చి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు లిమిటెడ్ ఒక కీలకమైన ముందడుగుగా పరిగణిస్తోంది. ఈ ట్రయల్ రన్స్ విజయవంతమైతే భవిష్యత్తులో ఈ ప్రాంతంలో మరింత విస్తృతమైన సీప్లేన్ సేవలు ప్రారంభమయ్యే అవకాశం ఉంది. కొచ్చి నుంచి లక్షద్వీప్‌కు నడిచే షిప్‌ల సంఖ్య తగ్గడంతో ఆ దీవుల్లో నివసించే ప్రజలు తీవ్రమైన ప్రయాణ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు. మిగతా ట్రయల్ రన్స్ సక్సెస్ అయి సీప్లేన్ సేవలు అందుబాటులోకి వస్తే లక్షద్వీప్ వాసులకు రవాణా సమస్యలు తీరిపోనున్నాయి. దీంతో ఆ ద్వీపవాసులకు భారీ ఊరట లభించనుంది.

### మొదటి సీప్లేన్ సర్వీస్ ఎక్కడంటే?

దేశంలో మొట్టమొదటి సీప్లేన్ సర్వీస్ గుజరాత్‌లో 2020లో ప్రారంభమైంది. సబర్మతి నదిలో ఏర్పాటు చేసిన సీప్లేన్ సేవలను సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా అదే ఏడాది అక్టోబర్ 31న ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. అనంతరం నర్మదా నదిపై ఏర్పాటైన సర్దార్ సరోవర్ ప్రాజెక్టు వద్ద నిర్వహించే జాతీయ ఐక్యతా పరేడ్‌లో పాల్గొన్నారు. పర్యాటకానికి మరింత ప్రోత్సాహం అందించేందుకు ఈ సీప్లేన్ సర్వీసులను తీసుకొచ్చారు.

## సినిమా వేరు.. పాలన వేరు..!

ప్రజాస్వామ్యంలో ఎన్నికల విజయం ఒక నాయకుడి ప్రయాణంలో కీలక ఘట్టం. అయితే అదే సమయంలో, అది అసలు పరీక్షకు ఆరంభం కూడా. తమిళనాడులో విజయ్ సాధించిన ఘన విజయం ఇప్పుడు ఆయనకు అధికారాన్ని మాత్రమే కాకుండా, భారీ బాధ్యతను కూడా అప్పగించింది. ప్రజలు ఇచ్చిన ఈ తీర్పు ఒక నమ్మకం. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే ఇప్పుడు ఆయన ముందున్న అతిపెద్ద సవాల్. సినీ రంగంలో అపారమైన క్రేజ్ సంపాదించిన విజయ్, అదే ప్రజాదరణను రాజకీయాల్లోకి తీసుకువచ్చి విజయాన్ని అందుకో వడం ఒక విశేషం. కానీ రాజకీయాల్లో గెలవడం, పాలనలో నిలబడడం రెండూ వేర్వేరు విషయాలు.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, ప్రజల్లో రేకెత్తించిన ఆశలు ఇవి ఇప్పుడు కార్యరూపంలో కనిపించాలి.

### విజయం ఒక మార్పు చిహ్నం

ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత, విజయ్ ఎదుర్కొనే సవాళ్లు అనేకం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని స్థిరపరచడం, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, విద్య, ఆరోగ్య రంగాలను బలోపేతం చేయడం, రైతుల సమస్యలను పరిష్కరించడం.. ఇవి అన్నీ తక్షణ ప్రాధాన్యత కలిగిన అంశాలు. ఈ రంగాల్లో స్పష్టమైన విధానాలు లేకపోతే, ప్రజల్లో నిరాశ పెరగడం సహజం. ఇంకా ముఖ్యంగా, ప్రజల అంచనాలు అసాధారణ స్థాయిలో ఉన్నాయి. ఒక సినీ హీరో రాజకీయాల్లోకి వచ్చి అధికారంలోకి వచ్చినప్పుడు, ప్రజలు అతనిని కేవలం నాయకుడిగా కాకుండా, ఒక మార్పు చిహ్నంగా చూస్తారు. అదే సమయంలో, ఆ మార్పు కనిపించకపోతే విమర్శలు కూడా అదే స్థాయిలో పెరుగుతాయి.

### విజయ్ ముందున్న మార్గం



చరిత్రలో ఎం.జి. రామచంద్రన్, జయలలిత వంటి నాయకులు కూడా ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొన్నారు. ప్రజాదరణను పాలనలోకి మార్చి, సంక్షేమ పథకాల ద్వారా ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువచ్చారు. అదే విధంగా, ఎన్.టీ రామ రావు కూడా ఆత్మగౌరవాన్ని రాజకీయ అజెండాగా మార్చి ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచారు. ఈ ఉదాహరణలు విజయ్ ముందు ఉన్న మార్గాన్ని సూచిస్తున్నాయి.

### ఇమేజ్ నుంచి గవర్నెన్స్‌కి..!

అయితే, విజయ్ ముందున్న మరో కీలక సవాల్.. ఇమేజ్ నుంచి గవర్నెన్స్‌కి మారడం. సినిమాల్లో హీరోగా కనిపించడం ఒక విషయం. కానీ నిజజీవితంలో సమస్యలను పరిష్కరించే నాయకుడిగా నిలవడం మరో విషయం. దీని కోసం అనుభవజ్ఞులైన టీమ్, స్పష్టమైన విజన్‌తో పాటు నిర్ణయాత్మక నాయకత్వం అవసరం. అలాగే, కులం మతాలకు అతీతంగా అన్ని వర్గాల మద్దతును పొందడం అతని విజయానికి కారణమైతే, అదే సమతుల్యతను పాలనలో కూడా కొనసాగించాలి. ఏ వర్గం కూడా నిర్లక్ష్యం చెందకుండా, అందరికీ సమాన అవకాశాలు కల్పించే విధంగా పాలన సాగించాల్సిన బాధ్యత అతనిపై ఉంది.

### నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే ముఖ్యం!

పారదర్శకత, అవినీతి నియంత్రణ, సమర్థవంతమైన అమలు ఈ మూడు అంశాలు విజయ్ పాలనకు పునాది కావాలి. ప్రజలు ఇప్పుడు కేవలం మాటలను కాదు, ఫలితాలను ఆశిస్తున్నారు. ప్రతి నిర్ణయం ప్రజల జీవితాల్లో ప్రత్యక్షంగా మార్పు తీసుకు రావాలి. మొత్తానికి, విజయ్ గెలిచాడు ఇది ఒక వాస్తవం. కానీ అతను ఎలా పాలన అందిస్తాడు? ప్రజల నమ్మకాన్ని ఎలా నిలబెట్టుకుంటాడు? అన్నదే ఇప్పుడు ముఖ్యమైన ప్రశ్న. ఎన్నికల విజయం ఒక ప్రారంభం మాత్రమే. అసలు నాయకత్వం పాలనలోనే నిరూపించబడుతుంది. విజయ్ ముందున్న సవాల్ ఒక్కటే..ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవడం కాదు.. దాన్ని నిలబెట్టుకోవడం!

# సేవా సమితి అద్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం



**విజేత చొప్పదండి:** హనుమాన్ జయంతి సందర్భంగా చొప్పదండి సాయి మహిళా సేవా సమితి అద్యక్షురాలు దండె లావణ్య అద్వర్యంలో సాయిబాబా మందిరంలో 11సార్లు హనుమాన్ చాలీసా పారాయణం ఘనంగా చేశారు. లోక కళ్యాణార్థం,అందరు ఆయురారోగ్యాలతో సుభీక్షంగా ఉండాలని అంజన్న కు విశేష పూజలు చేశామని సేవా సమితి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన సభ్యులు దండె లావణ్య,దూస లావణ్య,బ్రహ్మణపెల్లి లత,దూస అరుణ,శారధ పిట్టల పద్మావతి, దండె జమున,కావ్య,కొత్తపెల్లి మంజుల,మంద విజయ, బొంగోని అరుణ తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి తిప్పలు





**విజేత లక్ష్మణ్ చందా :** లక్ష్మణ మండల నర్సాపూర్ గ్రామంలో తాగునీటి సమస్యలతో కొంతమంది బాధపడుతున్నారు. కొంతమందికి బోర్లు ఉండగా మరి కొంతమందికి ఈ బోరింగ్ నీళ్లే ఆధారం. ఎండాకాలం కావడంతో నిండుగా వచ్చే నీటి దారా సన్నబడడంతో గృహ అవసరాలకు ఏ మాత్రం సరిపోవడం లేదని నీటి కొరత ఏ స్థాయిలో ఉందో గమనించిన స్థానికులు ఈ విషయాన్ని గ్రామ సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి. బోరింగ్ ని రిపేర్ చేయించి. నీటి సమస్యను తీర్చాడు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేణి మల్లేష్. గ్రామ వర్కర్లు పడిగల ముత్తన్న. మోతే పెద్ద రాజన్న పాల్గొన్నారు.

# నీట్ నిర్వహణ లో విఫలమైన ఎన్టీఏ ను రద్దు చేయాలి

## ఎన్ ఎస్ యూ ఐ మండల బాధ్యుడు మహమ్మద్ సమీరుద్దీన్



**విజేత,చేవెళ్ల :** ఎంబీబీఎస్, బీడీఎస్ ప్రవేశాల కొరకు నిర్వహించే నీట్ పరీక్ష నిర్వహించడంలో విఫలమైన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ని రద్దు పర్చాలని నేషనల్ స్టూడెంట్ యూనియన్ ఆఫ్ ఇండియా చేవెళ్ళ మండల కమిటీ సభ్యుడు సమీరు డిమాండ్ చేశారు. బుధవారం ప్రకటనలో తెలుపుతూ.ఈ నెల వ తేదిన దేశవ్యాప్తంగా జరిగిన నీట్ 2026 పరీక్షను రద్దు చేయడం పట్ల మండిపడ్డారు. పకడ్బందీగా నిర్వహించాల్సిన పరీక్ష పేపర్ లీక్ కావడం పూర్తిగా ఎన్టీఏ వైఫల్యమేనని తెలిపారు. వెంటనే ఏజెన్సీ ని రద్దు పర్చాలని డిమాండ్ చేశారు. రాత్రనక పగలనక ఎంతో శ్రమించి పరీక్ష రాస్తే తీరా అట్టి పరీక్ష ను రద్దు చేసి తిరిగి ఎగ్జామ్ నిర్వహించడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని వివరించారు. నీట్ రద్దుతో 22 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడటమేనని దుయ్యబట్టారు. విద్యార్థులకు న్యాయం చేకూరేలా చూడాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని చో ఎన్ ఎస్ యూ ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

# మోడల్ స్కూల్లో ప్రారంభమైన సమ్మర్ క్యాంప్

## క్యాంపును ప్రారంభించిన చేవెళ్ల మున్సిపల్ చైర్పర్సన్ దేవర సమతా రెడ్డి,కౌన్సిలర్ మద్దెల శ్రీను



**విజేత చేవెళ్ల :** తెలంగాణ ఆదర్శ పాఠశాల చేవెళ్ళలో సమ్మర్ క్యాంప్ ను ( వేసవి శిక్షణ శిబిరం) చేవెళ్ళ మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతా రెడ్డి మరియు కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్ ప్రారంభించారు. చైర్ పర్సన్ సమత వెంకట రెడ్డి మాట్లాడుతూ పిల్లలు (మొబైల్స్) దూరంగా ఉండాలని సృజనాత్మకతను పెంపొందించుకొని కొత్త నైపుణ్యాలు నేర్చుకోవలని అన్నారు. చిత్రలేఖనం, సంగీతం, నృత్యం, యోగా, కరాటే, కంప్యూటర్ శిక్షణ, పర్సనాలిటీ డెవలప్మెంట్, సైన్స్ ప్రయోగాలు, క్విజ్ మొదలైన అంశాలు పిల్లలకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. కౌన్సిలర్ మద్దెల శ్రీను మాట్లాడుతూ చిన్నతనంలో ఇలాంటి అవకాశాలు మాకు లేకుండే ఇప్పుడున్న విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాఠశాలల అభివృద్ధి కోసం నా వంతు కృషి చేస్తానని మాట ఇవ్వడం జరిగింది. మొదటి రోజే క్యాంప్ లో దాదాపు 70 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగిందని వారికి స్నాక్స్ కూడా అందించామని మండల విద్యాధికారి పురందాస్ తెలిపారు. మండలంలోని 6 వ తరగతి నుండి 9 వ తరగతి చదివే విద్యార్థులు ఎవరైనా ఇంకా ఈ క్యాంప్ లో ప్రవేశం పొందవచని ప్రవేశం. విద్యార్థి పాస్ పోర్ట్ సైజు ఫోటోలు తీసుకొని రాగాలని సమయం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు ఉంటుందని ప్రిన్సిపాల్ చిన్నప రెడ్డి తెలిపారు.

# రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



ధాన్యం బస్తాల దిగుమతి, మిల్లింగ్ ప్రక్రియల పరిశీలన





**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** జిల్లా కేంద్రానికి సమీపంలో గల ఖానాపూర్ లోని రైస్ మిల్లులను కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. లక్ష్మీ బాలాజీ రైస్ మిల్లును, శ్రీ సిద్ధి రామేశ్వర ప్రైవేటు లిమిటెడ్ మిల్లులను సందర్శించారు. మిల్లులకు కొనుగోలు కేంద్రాల నుండి ఎన్ని లారీల ధాన్యం పంపించారు, వాటిని దిగుమతి చేసుకున్నారా, ఎంత పరిమాణంలో మిల్లింగ్ జరిపారు, మిల్లింగ్ చేసిన బియ్యాన్ని ఎలా భద్రపరుస్తున్నారు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. మిల్లుల వద్ద ఏమైనా తరుగు తీస్తున్నారా అని కలెక్టర్ ఆరా తీశారు. ఎక్కువగా ఏ రకం ధాన్యం వస్తోందని వివరాలు సేకరించారు. అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ధాన్యాన్ని వెంటదివెంట దిగుమతి చేసుకోవాలని మిల్లర్లకు సూచించారు. ధాన్యం నిల్వలను సకాలంలో దించుకోకపోతే వర్షాల వల్ల తడిపోయే ప్రమాదం ఉంటుందన్నారు. అవసరమైతే ఎక్కువ సంఖ్యలో హమాలీలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సామర్థ్యం మేరకు పూర్తి స్థాయిలో మిల్లింగ్ చేయాలని హితవు పలికారు. ధాన్యం నిల్వలు, మిల్లింగ్ చేసిన బియ్యాన్ని జాగ్రత్తగా భద్రపర్చాలని సూచించారు. ధాన్యం నిల్వ చేసేందుకు సమీపంలోని రైతు వేదికలను వినియోగించుకోవాలని తెలిపారు. మిల్లుల వద్ద ధాన్యం నిల్వలను దిగుమతి చేసుకునే విషయంలో జాప్యానికి తావులేకుండా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట డీఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీ.ఎం ప్రవీణ్, రైస్ మిల్లుల నిర్వాహకులు వి. మోహన్ రెడ్డి, శ్రవణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# ఏరియా బీసీ, ఓబీసీ లైజనింగ్ అధికారిగా బుడిగం రామకృష్ణ



శుభాకాంక్షలు తెలిపిన ఐఎన్టీయూసీ నేత తీగల క్రాంతి కుమార్

**విజేత,సత్తుపల్లి :** సత్తుపల్లి సింగరేణి పరిధిలోని కిష్టారం ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్‌లో ప్రాజెక్ట్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న బుడిగం రామకృష్ణను సత్తుపల్లి, కొత్తగూడెం ఏరియాలకు బీసీ, ఓబీసీ లైజనింగ్ అధికారిగా నియమిస్తూ సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ఐఎన్టీయూసీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సత్తుపల్లి ఏరియా ఫిట్ సెక్రటరీ బాలాజీ ఆధ్వర్యంలో ఐఎన్టీయూసీ నాయకులు బుడిగం రామకృష్ణను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న సత్తుపల్లి ఏరియా ఐఎన్టీయూసీ జాయింట్ జనరల్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ మాట్లాడుతూ, సింగరేణి సంస్థలో అవినీతి, అక్రమాలకు తావులేకుండా నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ కార్మికుల పట్ల గౌరవం, బాధ్యతతో వ్యవహరించే అధికారి బుడిగం రామకృష్ణ అని కొనియాడారు.ఇలాంటి క్రమశిక్షణ, పట్టుదల కలిగిన అధికారిని బీసీ, ఓబీసీ లైజనింగ్ అధికారిగా నియమించడం సింగరేణి యాజమాన్యం తీసుకున్న మంచి నిర్ణయమని ఆయన పేర్కొన్నారు. ఈ నియామకానికి సహకరించిన సింగరేణి బీసీ, ఓబీసీ అసోసియేషన్ అధ్యక్షుడు నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి నల్లపూరి రమేష్‌తో పాటు ఇతర నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ అధికారి శ్రీనివాస్, ఐఎన్టీయూసీ కాంట్రాక్ట్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ షేక్ బాజీ, నాయకులు దొంతిమళ్ల శ్రీనివాస్, రాజశేఖర్, రాంసింగ్, నజీర్, యాకూబ్, కోటి, బుక్క శ్రీనివాస్, బావ రమేష్, షణ్ముఖ చారి తదితర నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఇది ఉద్యోగం కాదు పేదల కష్టం పై నడుస్తున్న శ్రమ దోపిడీ ..!

## సత్తుపల్లి నియోజకవర్గంలో మహిళా కార్మికుల దయనీయ పరిస్థితి... కనీస హక్కులు లేకుండా రోజుకు 14 గంటల పని పట్టించుకొని కార్మిక శాఖ అధికారులు యూనియన్ నాయకులమని చెప్పుకొని చందాలు వసూలు చేయడం తప్ప పోరాడడంలో శూన్యం అనే విమర్శ. చర్యలు తీసుకోవాలంటోన్న భాధితులు.




**విజేత,సత్తుపల్లి :** సత్తుపల్లి, కల్లూరు, వేంసూరు, పెనుబల్లి ప్రాంతాల్లోని బట్టల షాపులు, కిరాణా, దుకాణాలు, ఫ్యాన్సీ స్టోర్లు, ఇతర వ్యాపార సముదాయాల్లో పనిచేస్తున్న కార్మికుల పరిస్థితి రోజురోజుకూ ఆందోళనకరంగా మారుతోంది. ముఖ్యంగా మహిళా కార్మికులపై జరుగుతున్న శ్రమ దోపిడీపై సోషల్ మీడియాలో తీవ్ర చర్చ జరుగుతోంది. "ఇది ఉద్యోగమా? లేక ఆధునిక వెట్టి చాకిరీనా?" అనే ప్రశ్న ఇప్పుడు ప్రజల్లో తీవ్ర ఆవేదనకు కారణమవుతోంది.

**ఉదయం నుంచి రాత్రివరకు నిరంతర పని**

ఈ ప్రాంతాల్లోని అనేక దుకాణాల్లో కార్మికులు ఉదయం షాపు తెరిచిన నాటి నుంచి రాత్రి షట్టర్ పడే వరకు పనిచేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. రోజుకు 12 నుంచి 14 గంటలపాటు విశ్రాంతి లేకుండా పని చేయిస్తున్నారని కార్మికులు చెబుతున్నారు. పని గంటలకు ఎలాంటి పరిమితులు లేకపోవడంతో ఉద్యోగులు తీవ్ర మానసిక, శారీరక ఒత్తిడికి గురవుతున్నారని సమాచారం.

**మహిళలే ఎక్కువగా బలవుతున్న పరిస్థితి**

ఈ దోపిడీ వ్యవస్థలో ఎక్కువగా మహిళలే చిక్కుకుంటున్నారని స్థానికులు చెబుతున్నారు. ఇంట్లో కుటుంబ బాధ్యతలు నిర్వర్తిస్తూ, బయట జీవన పోరాటం చేస్తూ పనిచేస్తున్న మహిళలకు సరైన జీతం కూడా అందడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నెలకు రూ.5 వేల నుంచి రూ.7 వేల వరకు మాత్రమే చెల్లిస్తూ రోజంతా కష్టపెట్టడం దారుణమని మహిళా కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**వేతన చట్టాలు ఎక్కడ?**

రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కార్మికుల కోసం అనేక చట్టాలు తీసుకువచ్చినా, వాటి అమలు మాత్రం కాగితాలకే పరిమితమైందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కనీస వేతనాలు, ఓవర్‌టైం చెల్లింపులు, వారాంత సెలవులు, ఆరోగ్య భద్రత, ప్రసూతి సెలవులు వంటి ప్రాథమిక హక్కులు కూడా చాలా చోట్ల అమలు కావడం లేదని ఆరోపణలు ఉన్నాయి.

**ప్రశ్నిస్తే ఉద్యోగం పోతుందనే భయం**

తమపై జరుగుతున్న అన్యాయంపై ప్రశ్నించాలనుకున్నా ఉద్యోగం పోతుందనే భయంతో చాలామంది కార్మికులు మౌనంగా ఉంటున్నారని సమాచారం. "పని చేయాలంటే నోరు మూసుకుని చేయాలి" అనే పరిస్థితి నెలకొనడం ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా పేద కుటుంబాలకు చెందిన మహిళలు ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఈ పరిస్థితులను భరించక తప్పడం లేదని స్థానికులు చెబుతున్నారు.

**కార్మిక మహిళల చెమటతో కోట్ల వ్యాపారాలు**

కార్మికుల శ్రమతోనే వ్యాపారాలు లాభాల్లో నడుస్తున్నప్పటికీ, వారి సంక్షేమంపై యజమానులు దృష్టి పెట్టడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. "మహిళల చెమటతో కోట్ల రూపాయల వ్యాపారాలు తిరుగుతున్నాయి... కానీ వారి జీవితాల్లో మాత్రం పేదరికం, బాధ, అసురక్షిత పరిస్థితులే ఎందుకు?" అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**కార్మిక శాఖ అధికారులపై విమర్శలు**

ఈ పరిస్థితులపై కార్మిక శాఖ అధికారులు స్పందించకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. అనేక దుకాణాల్లో కార్మిక చట్టాల ఉల్లంఘనలు జరుగుతున్నప్పటికీ తనిఖీలు కనిపించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. "అధికారులు ఉన్నారా? లేక కేవలం కాగితాలకే పరిమితమయ్యారా?" అంటూ సోషల్ మీడియాలో పోస్టులు వైరల్ అవుతున్నాయి.

**ప్రజా ప్రతినిధులు ఎందుకు మౌనం?**

స్థానిక ప్రజాప్రతినిధుల వైఖరిపై కూడా అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఎన్నికల సమయంలో ప్రజల వద్దకు వచ్చే నాయకులు, కార్మికుల సమస్యల విషయంలో మాత్రం స్పందించడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. "ఓట్లు మాత్రమే కనిపిస్తున్నాయా? కార్మికుల కష్టాలు కనిపించవా?" అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**యూనియన్ నాయకులు చందాలు వసూళ్ళకే పరిమితమయ్యారని విమర్శలు:**

కార్మికుల కోసం పోరాటం చేస్తున్నామని చెప్పుకునే కొందరు యూనియన్ నాయకులపై కూడా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కార్మికుల సమస్యలపై పోరాడడం కంటే చందాలు వసూలు చేయడంపైనే ఎక్కువ దృష్టి పెట్టారని ఆరోపణలు ఉన్నాయి. "మాటల్లో విప్లవం... పనిలో శూన్యం" అనే వ్యాఖ్యలు ఇప్పుడు కార్మిక వర్గాల్లో వినిపిస్తున్నాయి.

**తనిఖీలు చేపట్టాలి**

సత్తుపల్లి, కల్లూరు, వేంసూరు, పెనుబల్లి ప్రాంతాల్లో కార్మిక శాఖ ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కనీస వేతనాల అమలు, పని గంటల నియంత్రణ, మహిళా కార్మికుల భద్రత, ఉద్యోగ హక్కుల పరిరక్షణ కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**నిశ్శబ్దం గర్జనగా మారే ప్రమాదం**

"పేదరికాన్ని ఆసరాగా చేసుకుని శ్రమను దోచుకునే వ్యవస్థ ఇక కొనసాగదు" అంటూ సోషల్ మీడియాలో ప్రజలు హెచ్చరిస్తున్నారు. జీవించేందుకు పని చేసే మనుషులను బానిసలుగా మార్చే దోపిడీపై ఆగ్రహం రోజురోజుకూ పెరుగుతోంది. అధికారులు ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకోకపోతే, ఈ నిశ్శబ్ద ఆవేదన త్వరలోనే పెద్ద ఉద్యమంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# చివరి గింజ వరకూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది



రైతులెవ్వరూ అధైర్య పడొద్దు

టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి





**విజేత, సంగారెడ్డి ప్రతినిధి :** చివరి వడ్ల గింజ వరకూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, ఈ విషయం లో రైతులెవరూ అధైర్య పడవద్దని టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి విజ్ఞప్తి చేశారు. బుధవారం కంది మండలం కలివేముల గ్రామంలో పిఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు విషయం లో నిబద్దత తో ఉందని,రైతులు పండించిన పూర్తి ధాన్యం కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. ప్రైవేట్ రైస్ మిల్లర్ల వద్ద ధాన్యం అమ్మవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వద్దనే అమ్మాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ బ్లాక్ ప్రెసిడెంట్ చిదృప్ప రఘు, కంది మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ మొగులయ్య, మాజీ ప్రెసిడెంట్ మోతి లాల్, పిఏసిఎస్ చైర్మెన్ ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ పవిత్ర, ఉప సర్పంచ్ నాగరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సింహ రెడ్డి, వార్డు మెంబర్ లు, రైతులు పాల్గొన్నారు.

# ముబారక్ పూర్ లో వాటర్ ఫిల్టర్ ప్రారంభం



**విజేత, సంగారెడ్డి ప్రతినిధి :** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండల పరిధిలోని ముబారక్ పూర్ గ్రామంలో ప్రజల అవసరం నిమిత్తం, వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని, గ్రామ ప్రజల త్రాగు నీరు అవసరాన్ని గుర్తించుకొని గుర్తించి వాటర్ ఫిల్టర్ ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ నవీన్ యాదవ్, వార్డు మెంబర్లు గోపాల్ ఓ రామచందర్ ఓ దుర్గపు వెంకటేశం మరియు గ్రామస్తులు స్వచ్ఛంద సంస్థలు గ్రామ ప్రజలు అవసరం మొత్తం ఏర్పాటు చేశామని గ్రామ సర్పంచ్ నవీన్ తెలియజేశారు తమ గ్రామ పరిధిలో ఉన్న సమస్యలు ఏవైనా సరే తన దృష్టికి తీసుకురావాలని, ఆ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి గ్రామాన్ని తీర్చిదిద్దడానికి తన మీద నమ్మకంతో గెలిపించిన గ్రామ ప్రజల రుణానుబంధాన్ని తీర్చుకుంటానా అని గ్రామ సర్పంచ్ నవీన్ అన్నారు

# రైతుల కోసం బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుంది

**కొనుగోళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు**

**మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆగ్రహం**



**విజేత,సత్తుపల్లి :** సత్తుపల్లి నియోజకవర్గంలోని పెనుబల్లి మండలంలో రైతుల సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆందోళన వ్యక్తం చేశారు. వరి, మొక్కజొన్న కొనుగోళ్లలో తీవ్ర జాప్యం జరుగుతోందని, రైతాంగాన్ని ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన మండిపడ్డారు. మార్చి నెలలోనే వరి కోతలు ప్రారంభమైనప్పటికీ ప్రభుత్వం కొనుగోళ్లపై స్పందించలేదని, బీఆర్ఎస్ పార్టీ ధర్నాలు చేపట్టిన తర్వాతే హడావుడిగా కొనుగోళ్లు ప్రారంభించిందన్నారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ రైతుల కష్టాలను తెలుసుకునే ప్రయత్నం చేయలేదని విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా సుమారు 70 శాతం వరి ప్రైవేట్ మిల్లర్లకు అమ్ముకోవాల్సి వచ్చిందని, మిల్లర్లు బస్తాకు 12 కిలోల వరకు తాలు తీసి రైతులను దోచుకుంటున్నారని ఆరోపించారు. మొక్కజొన్న కొనుగోళ్లు చేపట్టకపోవడంతో రైతులు క్వింటాకు రూ.800 వరకు నష్టపోతున్నారని తెలిపారు. రైతు భరోసా, గన్ని బ్యాగులు, కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాల కల్పనలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కొనుగోలు కేంద్రాల్లో రాజకీయ జోక్యం అధికమైందని, బస్తాలు ఇవ్వాలన్నా, కాంట వేయాలన్నా పార్టీలు చూస్తున్న పరిస్థితి నెలకొందన్నారు. అంతేకాకుండా, కల్వకుంట్ల చంద్రశేఖర రావు హయాంలో రాజకీయాలకు అతీతంగా ప్రతి గింజ కొనుగోలు చేసి రైతులకు అండగా నిలిచామని గుర్తు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలతో వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెడుతోందని ఆరోపించారు. అనంతరం ఎమ్మార్వోకు మెమోరాండం అందజేసిన సండ్ర వెంకట వీరయ్య, ఐకేపీ ఏపీఎంను కలిసి గత 50 రోజులుగా ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ శీలపు రెడ్డి హరికృష్ణ రెడ్డి, పెనుబల్లి మండల అధ్యక్షులు కనగాల వెంకటరావు, మండల నాయకులు కోటగిరి సుధాకర్ బాబు, వినీల్, పంచాయతీ వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు భారీ సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# జాతర్ల గ్రామపంచాయతీలో జనగణన పరిశీలించిన ఎమ్మార్వో శ్యాంసుందర్



**విజేత, బోథ్ నియోజకవర్గ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల కేంద్రంలోని జాతర్ల గ్రామపంచాయతీలో కొనసాగుతున్న జనగణన కార్యక్రమాన్ని ఎమ్మార్వో శ్యాంసుందర్ పరిశీలించారు.గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేటర్లు నిర్వహిస్తున్న సర్వే విధానాన్ని తనిఖీ చేసి, ప్రజల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు.జనగణనలో ఎటువంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాల సమర్థవంతమైన అమలుకు జనగణన వివరాలు ఎంతో కీలకమని తెలిపారు.ప్రతి కుటుంబం సరైన సమాచారం అందించి సహకరించాలని గ్రామ ప్రజలను కోరారు. గ్రామంలో జనాభా, కుటుంబాల వివరాలు, సామాజిక ఆర్థిక పరిస్థితులపై సేకరిస్తున్న సమాచారం భవిష్యత్ అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేసి జనగణన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనగణన సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో నిల్వలు లేకుండా చర్యలు.. ధాన్యం తరలింపునకు పోలీసు శాఖ సహకారం..!




జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**విజేత మామడ:** మొక్కజొన్న, వరి ధాన్యం తరలింపు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్పీ జానకి షర్మిలతో కలిసి ఆయన ధాన్యం గోదాములకు తరలింపు ప్రక్రియపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ధాన్యం తరలింపు ప్రక్రియను వేగవంతశీ చేయాలనీ ఆదేశించారు. ఇప్పటికే టోల్ ప్లాజాలు, చెక్‌పోస్టుల వద్ద ఖాళీ లారీలను గుర్తించి ధాన్యం తరలింపునకు వినియోగిస్తున్నామని తెలిపారు. అవసరానికి అనుగుణంగా మరిన్ని లారీలు సమకూర్చుకోవాలని సూచించారు. లారీలు సమకూర్చే ప్రాంతాలు, అన్‌లోడింగ్ కేంద్రాల వద్ద రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ తదితర శాఖల సిబ్బందిని షిఫ్ట్‌ల వారీగా నియమించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ ధాన్యం సంచులు నిల్వ ఉండకూడదని స్పష్టం చేశారు. అవసరమైతే స్థానిక కూలీలను హమాలీలుగా నియమించుకోవాలని తెలిపారు. 25 నుంచి 30 కిలోమీటర్ల పరిధిలో అన్‌లోడింగ్ పాయింట్లు ఉన్న కేంద్రాల నుంచి ట్రాక్టర్ల ద్వారా ధాన్యం రవాణా చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ గోదాములతో పాటు ప్రైవేట్ గోదాములు, రైతు వేదికలు తదితర ప్రాంతాల్లో కూడా ధాన్యం నిల్వ చేసేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. రైతుల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, వరి, మొక్కజొన్న ధాన్యం తరలింపు ప్రక్రియ సాఫీగా పూర్తయ్యేందుకు పోలీస్ శాఖ నుంచి పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. చెక్‌పోస్టులు, టోల్‌ప్లాజాలు, ఇతర తనిఖీ కేంద్రాల్లో తగిన పోలీసు సిబ్బందిని నియమిస్తామని చెప్పారు. రైతుల నుంచి ఎవరైనా అక్రమంగా డబ్బులు వసూలు చేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఏఎస్పీ సాయికిరణ్, భైంసా సబ్‌కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీఓ రత్నకల్యాణి, డీఎస్పీ శ్రీనివాస్, పౌర సరఫరాల అధికారులు, మేనేజర్లు రాజేందర్, సుధాకర్, డీఎం మార్క్‌ఫెడ్ మహేష్, డీఆర్‌డీఓ విజయలక్ష్మి, వ్యవసాయ అధికారి అంజిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మీసేవ కేంద్రాల వద్ద అధిక వసూళ్లు

**ఇబ్బందులు పడుతున్న ప్రజలు**

**అధికారులు పర్యవేక్షించాలి**




**విజేత గోపాలపురం;** తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి. నల్లజర్ల. గోపాలపురం మండలాల్లో మీ సేవ నిర్వాహకులు అధిక వసూళ్లకు పాల్పడుతున్నారు దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు ప్రజలకు ప్రభుత్వ సేవలు సులభంగా అందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన మీసేవ కేంద్రాలు కొంతమంది నిర్వాహకుల చేతుల్లో ఆదాయ వనరులుగా మారుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. వివిధ ధృవపత్రాలు, దరఖాస్తులు, ఇతర పౌర సేవల కోసం కేంద్రాలకు వచ్చే ప్రజల నుంచి ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల కంటే అధిక మొత్తాలు వసూలు చేస్తున్నట్లు పలువురు వాపోతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి మీసేవ కేంద్రంలో అందించే సేవలు, వాటి ఛార్జీలు స్పష్టంగా ప్రజలకు కనిపించేలా రేటు పట్టిక ప్రదర్శించాల్సి ఉన్నప్పటికీ, అనేక కేంద్రాల్లో అలాంటి బోర్డులు లేకపోవడం గమనార్హం. కొన్నిచోట్ల సేవల పట్టిక లేకపోవడమే కాకుండా, అదనపు వసూళ్లపై ప్రశ్నించిన ప్రజలకు "ఆన్‌లైన్ ప్రక్రియలో అదనపు ఖర్చులు ఉంటాయి" అంటూ నిర్వాహకులు సమాధానం ఇస్తున్నారని సమాచారం. దీంతో సాధారణ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటూ, తప్పనిసరి పరిస్థితుల్లో అధిక మొత్తాలు చెల్లించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మీసేవ కేంద్రాల్లో జరుగుతున్న ఈ అధిక వసూళ్లపై సంబంధిత అధికారులు దృష్టి సారించి, ప్రభుత్వ రుసుములకే సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే ప్రతి కేంద్రంలో సేవల రుసుముల వివరాలను తప్పనిసరిగా ప్రదర్శించేలా పర్యవేక్షణ పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు బాధ్యత వహించాలి విద్యార్థులతో కలిసి భోజనం చేయండి..!

**నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**





**విజేత మామడ:** ప్రభుత్వ విద్యా సంస్థల బలోపేతానికి గ్రామ, పట్టణ ప్రజాప్రతినిధులు చురుకైన పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన 'విద్యా వారోత్సవాల' అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని సర్పంచ్‌లు, కౌన్సిలర్‌లు, విద్యాశాఖ అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కేవలం అధికారుల బాధ్యత మాత్రమే కాకుండా ప్రజాప్రతినిధుల సమిష్టి బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి గ్రామం, వార్డులోని పాఠశాలలను తరచూ సందర్శిస్తూ మౌలిక సదుపాయాలు, బోధన ప్రమాణాలు, విద్యార్థుల హాజరు వంటి అంశాలను పర్యవేక్షించాలని సూచించారు. పాఠశాలల్లో అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రజాప్రతినిధులు విద్యార్థులతో కలిసి భోజనం చేయడం ద్వారా ఆహార నాణ్యతను స్వయంగా పరిశీలించే అవకాశం ఉంటుందని తెలిపారు. గ్రామాల్లో బడి మానేసిన పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. బాల్య వివాహాల వంటి సామాజిక రుగ్మతలు విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీస్తాయని, అలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఇటీవల వెలువడిన పదో తరగతి ఫలితాల్లో జిల్లా పురోగతి సాధించడం సంతోషకరమని పేర్కొంటూ, భవిష్యత్తులో నిర్మల్ జిల్లాను రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు అందరూ సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కలెక్టర్ జ్ఞాపికలు అందజేశారు. అనంతరం జిల్లా అధికారులు కలెక్టర్ భవేశ్ మిశ్రాను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, సీపీఓ జీవరత్నం, వివిధ మండలాల ఎంఈఓలు, సర్పంచ్‌లు, కౌన్సిలర్‌లు, విద్యాశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పీర్ల మషీద్ నిర్మాణానికి రెడ్డి సంఘం ఆర్థిక సాయం

**ఐక్యతకు నిదర్శనం ఎర్రవల్లి**



**విజేత గజ్వేల్ :** ఎర్రవల్లి గ్రామం ఐక్యతకు మరోసారి నిదర్శనంగా నిలిచింది. గ్రామంలోని నిర్మాణంలో ఉన్న పీర్ల మషీద్ కు రెడ్డి సంఘం ఆధ్వర్యంలో 20 వేల రూపాయల ఆర్థిక సాయం అందించి తమ ఉదారతను చాటుకున్నారు. కుల మతాలకతీతంగా ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి ఇలాంటిఆర్థిక సహాయం అందించిన రెడ్డి సంఘం కు ముస్లిం మైనార్టీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఇలాగే అన్ని కులాలు కుల మతాలకతీతంగా ఆర్థిక సాయం అందించినట్లయితే నిర్మాణం పూర్తి అవుతుంది. కావున ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరుతున్నాం అని తెలిపారు.

# ఆదివాసీ హక్కుల సాధన కోసం భారీగా తరలిరావాలని పిలుపు

**ఆదివాసీ హక్కుల కోసం భారీ ఉద్యమానికి పిలుపు.**

**పోడు భూములు, 1/70 చట్టం**

**అమలుపై ప్రభుత్వాన్ని నిలదీస్తాం.**

**పెసా చట్టాని పకడ్బందీగా అమలు చేయాలి.**

**జల్ జంగల్ జమీన్ మా**

**జన్మహక్కు అంటూ నాయకుల నినాదం.**

**ప్రతి గ్రామం నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపు.**

**ఉట్నూర్ ప్రెస్ భవనంలో**

**మీడియాతో మాట్లాడిన తుడుం దెబ్బ.**



**విజేత, ఆదిలాబాద్ జిల్లా బ్యూరో :** ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలకేంద్రంలోని ఉట్నూర్ ప్రెస్ భవనంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్ మాట్లాడుతూ, ఆదివాసీల హక్కులు, భూములు, అస్తిత్వ పరిరక్షణ కోసం మే 17న హన్మకొండలో జరిగే తుడుం దెబ్బ ఐక్యత మహాసభ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, జల్ జంగల్ జమీన్ మా జన్మహక్కు అనే నినాదంతో నిర్వహించే ఈ మహాసభ ఆదివాసీ సమాజ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. పోడు భూముల సమస్యలు, చట్టాల అమలు లోపాలు, ఆదివాసీలపై నమోదవుతున్న అక్రమ కేసులు వంటి అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీయడానికి ఈ సభ వేదిక కానుందని పేర్కొన్నారు. ఆదివాసీ ప్రజల జీవనాధారం అయిన అడవి, భూమి, నీటిపై హక్కులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తుడుం దెబ్బ అంటే ఆదివాసీ గుండె చప్పుడు అని, అది మోగితే అడవి బిడ్డలంతా ఒక్కటవుతారని నాయకులు పేర్కొన్నారు.ప్రతి గ్రామం నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి మహాసభను జయప్రదం చేయాలని కోరారు. నాయకులు ప్రధానంగా ఈ డిమాండ్లను ప్రభుత్వ ముందుంచారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి 1/70 చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి ఆదివాసీలపై నమోదైన అక్రమ కేసులను ఎత్తివేయాలి పీసా చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలి ఎస్టీ జాబితా నుంచి లంబాడీలను తొలగించాలి. ఈ సమావేశంలో గోడం గణేష్ తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, పంద్రం జైవంత్ రావు ఆదిలాబాద్ జిల్లా గౌరవ అధ్యక్షులు, కుర్సెంగా సూర్యబాన్ రాష్ట్ర సలహాదారులు, పెందోర్ దాదిరావు జిల్లా అధ్యక్షులు, కనక ప్రభాకర్ ఉట్నూర్ డివిజన్ అధ్యక్షులు, సిడం సోనేరావు డివిజన్ సలహాదారుడు, పెందోర్ త్రిమూర్తి ఉట్నూర్ మండల అధ్యక్షులు, మెస్రం మోతిరం నార్నూర్ ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# రామయ్య తలంబ్రాలు అందుకున్న శ్రీరామ్ మధుమతి దంపతులు

**అందజేసి ఆశీర్వదించిన రామకోటి రామరాజు**

**రామయ్య కళ్యాణనికి గోటి తలంబ్రాలు అందించిన ఘనత వీరిది**



**విజేత గజ్వేల్:** సిద్దిపేట జిల్లా గజ్వేల్ కు చెందిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు భద్రాచల దేవస్థాన ముత్యాల తలంబ్రాలను కల్యాణ శేష వస్త్రాలను బుధవారం నాడు నిజామాబాద్ జిల్లా రుద్రూర్ గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త పారుపల్లి శ్రీరామ్ మధుమతి దంపతులకు అందజేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భద్రాచల రామయ్య కళ్యానానికి గోటితో వడ్లు ఓలిచి అందించి రామభక్తిని చాటుకున్నారన్నారు. అందుకే వీరికి సేవలను కొనియాడి ముత్యాల తలంబ్రాలు అందించామన్నారు. ధార్మిక కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందించడంలో ముందుండే వ్యక్తి అని వారి సేవలను కొనియాడారు.

# బాధితులకు ఆర్థిక సాయం అందజేత





**విజేత విశాఖ బ్యూరో::** అనారోగ్యంతో బాధపడుతున్న ఆనందపురం మండలం గిడిజాల గ్రామానికి చెందిన సూరావజ్జుల శ్రీనివాస్ కు సీఎం రిలీఫ్ ఫండ్ ను, 7 వ వార్డుకు చెందిన దొడ్డి తులసీరాం కుటుంబానికి బీమా సాయాన్ని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు బుధవారం అందజేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రూ. 5,23,742 విలువైన చెక్కును బాధితుడి కుటుంబ సభ్యులకు.. అలాగే ప్రమాదవశాత్తు మరణించిన దొడ్డి తులసీరాం భార్య దొడ్డి లక్ష్మికి పార్టీ తరపున రూ.5 లక్షల బీమా మొత్తాన్ని ఎంవీపీ కాలనీ క్యాంప్ కార్యాలయంలో ఆయన అందజేశారు,కార్యక్రమంలో కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, కోరాడ రాము, షిణగం రామకృష్ణ, కోరాడ వైకుంఠం, పిల్లా వెంకట్రావు, కానూరు అచ్యుతరావు, శ్రీరామ్మూర్తి, పిల్లా మోహన్ కృష్ణ, నర్సింగ్, పిల్లా రాము తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పనులను పరిశీలించిన ముమ్మన



**విజేత పెందుర్తి::** జివిఎంసి 95 వ వార్డు లొ దీర్ఘకాలిక సమస్యలను స్థానికులు అప్పటి కార్పోరేటర్ ముమ్మన దేముడు ధృష్టి కి తీసుకురాగా స్పందించిన కార్పోరేటర్ 19.87 లక్షల రూపాయల నిదులతొ వార్డు లొ ఉన్న సిసి రోడ్లు,మురుగు కాల్వలు,కల్వర్టులకు పనులను ప్రారంభించారు,ఈ సందర్భంగా గొల్లవిల్లిపాలెం, ఎల్ఐసి కాలనీ లలో పూర్తయిన సిమెంట్ రోడ్డు పనులను తాజా మాజీ కార్పొరేటర్ ముమ్మన దేవుడు బుధవారం పరిశీలించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు, స్థానిక ఎల్ఐసి కాలనీ ప్రజలు, కాలనీ ప్రెసిడెంట్ తవిటినాయుడు ముమ్మన దేముడు కు కృతజ్ఞతలు తెలిపారు, కార్యక్రమంలో వర్కు ఇన్స్పెక్టర్ సంతోష్,ఎఈ శాంతికుమారి, కాలనీ ప్రతినిదులు,బాబూరావు,సుంకరి సన్యాసిరావు,అంజమ్మ, అప్పారావు,పాల్, నర్సింగరావు, కుమార్,అరుణా రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల బలోపేతానికి సర్పంచులే చురుకైన పాత్ర పోషించాలి

## అడిషనల్ కలెక్టర్ డా.అశ్విని తనాజీ వాఖడే & జిల్లా విద్యాశాఖ అధికారి






**విజేత చొప్పదండి:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 11 నుండి మే 17 వరకు నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాలలో భాగంగా బుధవారంచొప్పదండినియోజకవర్గంలోని జవహర్ నవోదయ విద్యాలయంలోసర్పంచులు,మున్సిపాల్ ఛైర్మన్ కౌన్సిలర్ ల వర్క్ షాప్ ఘనంగానిర్వహించారు.ఈ కార్యక్రమానికి కరీంనగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ డా.అశ్విని తనాజీ వాఖడే,జిల్లా విద్యాశాఖ అధికారి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసికార్యక్రమాన్నిప్రారంభించారు. ఈసందర్భంగాఆమెమాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ,అన్ని పాఠశాలల్లో అల్పాహార పథకం,విద్యార్థులకు 24 ఐటమ్స్ కిట్, డిజిటల్ లెర్నింగ్,ప్రిపరేటరీ స్కూల్స్ వంటి నూతన విద్యా కార్యక్రమాలపై సర్పంచులకు అవగాహన కల్పించారు.ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సర్పంచులు చురుకైన పాత్ర పోషించాలని ఆమెసూచించారు. మున్సిపాల్ ఛైర్మన్ వడ్లూరి సరిత మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ల్యాబ్‌లు,డిజిటల్ విద్యా సదుపాయాలు మౌలిక వసతులఅభివృద్ధికిమున్సిపాలిటీ కట్టుబడి ఉందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగావెలిచాల సర్పంచ్ నర్సింగరావు మాట్లాడుతూ "మన బడి మన కట్టుబాటుతోనే అభివృద్ధి చెందుతుంది" అని అన్నారు. రెవెల్లి సర్పంచ్ అజయ్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల మాదిరిగా ప్రభుత్వ పాఠశాలల్లో కూడా వార్షికోత్సవాలు క్రమం తప్పకుండా నిర్వహించాలని, ప్రభుత్వ అధికారులు ప్రైవేట్ పాఠశాల కార్యక్రమాలకు హాజరు కాకుండా ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహించాలని సూచించారు. చొప్పదండి నియోగిక వర్గ విద్య శాఖ నోడల్ అధికారి జ్యోతి స్వాగత ప్రసంగం చేసి గ్రామ స్థాయిలో విద్యాభివృద్ధికి సమిష్టి కృషి అవసరమని తెలిపారు. సమగ్ర శిక్ష ప్లానింగ్ కోఆర్డినేటర్ మిలుకూరి శ్రీనివాస్ ప్రభుత్వ నూతన విద్యా కార్యక్రమాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.రామడుగు ఎమ్ ఇ ఓ రంగనాథ శర్మ కరీంనగర్ జిల్లా విద్యా నివేదికను వివరించగా, గంగాధర ఎంఈఓ బడిబాట కార్యక్రమం విద్యా రంగ విజయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవో, సీడీపీఓ, సర్పంచులు, కౌన్సిలర్లు విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.కార్యక్రమం ముగింపు సందర్భంగా విద్యాశాఖ తరపున అర్నాకొండ సర్పంచ్ వడ్లూరి లక్ష్మి ను సన్మానించారు.కార్యక్రమాన్ని అందరూ అభినందిస్తూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు.

# మాలేనత్తం,కె సి పల్లె జీపీ లను తనిఖీ చేసిన డిప్యూటీ ఎంపిడిఓ కృష్ణవేణి







**విజేత,రామసముద్రం :** మండలంలోని మాలేనత్తం కె సిపల్లె గ్రామ పంచాయతీలను బుదవారం మండల డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి కృష్ణవేణి ఆకస్మిక తనిఖీ చేసారు. హరిత రాయబారుల చే గ్రామాల్లో మురికి కాలువలను శుభ్రం చేసి జ్వరాలు ప్రభలకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లడం జరిగింది.డిప్యుటీ ఎంపిడిఓ కృష్ణవేణి హరిత రాయబారులతో మాట్లాడుతూ ప్రతి రోజు గ్రామాలకు వెళ్లి తడి చెత్త, పొడి చెత్తను సేకరించి షెడ్ కు తరలించాలన్నారు, తడి చెత్త ద్వారా వర్మీ కంపోస్ట్ ను తయారు చేయుటకు వానపాములను వదిలి వర్మి కంపోస్ట్ ను తయారు చేసి రైతులకు విక్రయించి పంచాయతీలకు ఆదాయం పెంచుకోవాలని పంచాయతీ అధికారి మారెప్ప కు తెలిపారు. తడి చెత్త,పొడి చెత్త ప్రతి ఇంటి నుండి సేకరించినప్పుడు నోట్ కామ్ ఫోటో లు తీసి పి డి వో తో కలిపి పై అధికారులకు పంపాలన్నారు ఎస్ డబ్ల్యూ పి సి షెడ్ ని తనిఖీ చేశారు.ప్రభుత్వం ద్వారా నిర్వహించే వివిధ రకాల సర్వేల ప్రగతిని సిబ్బందితో సమీక్షించారు పంచాయతీ అభివృద్ధి అధికారి ఎస్ మారప్పకు తెలియజేసారు.అలాగే గ్రామ పరిధిలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రమును తనిఖీ చేసి వర్మీ కంపోస్టు తొట్టెలను పరిశీలించి సంతృప్తిని చేసినారు. ఐవిఆర్ఎస్ ఫోన్ కాల్ పట్ల అప్రమత్తంగా ఉండి గ్రామపంచాయతీ పరిధిలో ఇంటింటా చెత్త సేకరణ జరుగుతుందా అనే ప్రశ్నకు ఒకటి నొక్కాలని దీనిపట్ల ప్రజలందరికీ అవగాహన కల్పించాలని సూచించినారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నా డిప్యూటీ ఎంపిడిఓ కృష్ణవేణి పంచాయతీ కార్యదర్శి యస్ మారప్ప స్వర్ణ గ్రామ సిబ్బంది,హరిత రాయబారులు పాల్గొన్నారు.

# ఇకపై సరస్వతీ నిలయంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం



విద్యాభివృద్ధిలో రాజీపడబోమన్న

ఎమ్మెల్యే మల్ రెడ్డి.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల

నూతన భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే.

విద్యావారోత్సవాలలో భాగంగా

ప్రజాప్రతినిధులతో చర్చావేదిక.




**విజేత, ఇబ్రహీంపట్నం :-** విద్యాకాంతులు విరాజిల్లేలా ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతామని విద్యారంగాభివృద్ధి విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తేలేదని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ఉద్ఘాటించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో రూ.3.35 కోట్లతో నిర్మించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన భవన ప్రారంభోత్సవానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, విద్యార్థులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికి, ధన్యవాదాలు తెలిపారు. దశాబ్దకాలంగా జూనియర్, డిగ్రీ కళాశాల తరగతులు ఒకే చోట షిఫ్ట్ ల వారీగా జరుగుతుండగా అనేక అవస్థలకు గురయ్యామని, ఎమ్మెల్యే ప్రత్యేక కృషితో తమ కష్టాలు తీరిపోయాయని చెప్పారు. నూతనంగా నిర్మించిన తరగతి గదులు, ల్యాబ్ లు, ఇతర సదుపాయాలు, క్రీడాప్రాంగణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సకల సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. పాలకుల నిర్లక్ష్యధోరణి కారణంగా పదేళ్లుగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అభివృద్ధి కుంటుపడిందనటానికి ఈ డిగ్రీ కళాశాల నిర్మాణతీరే నిదర్శనంగా మల్ రెడ్డి పేర్కొన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా విద్యారంగాభివృద్ధి కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, ఇందులో భాగంగానే ఆరుట్లలో పబ్లిక్ స్కూల్, నియోజకవర్గానికో యంగిండియా స్కూల్, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్కిల్ యూనివర్సిటీలాంటి వాటి ఏర్పాటుతో విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. భవిష్యత్తు తెలంగాణ నేటి విద్యార్థుల చేతుల్లోనే ఉందని.... ఆ దిశగానే ఆధునికమార్పులకనుగుణంగా విద్యావ్యవస్థలో మార్పులు తెచ్చి, కార్పొరేట్ ను తలదన్నేలా ప్రభుత్వ విద్యాసంస్థలను తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని, రైజింగ్ తెలంగాణలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా హాల్ టికెట్లు అందజేశారు.

**గురుకుల విద్యా పీఠ్ లో ప్రజాప్రతినిధులకు అవగాహన సదస్సు.**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక విద్యావారోత్సవాలలో భాగంగా ఇబ్రహీంపట్నం సమీపంలోని గురుకుల విద్యాపీఠ్ లో ప్రజాప్రతినిధులకు నిర్వహించిన అవగాహన సదస్సుకు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హాజరయ్యారు. నియోజకవర్గంలోని గ్రామాల సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొనగా... విద్యాభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలు, ప్రజాప్రతినిధుల పాత్ర, తల్లిదండ్రులకు కల్పించాల్సిన అవగాహన గురించి ఎమ్మెల్యే వారికి వివరించారు. బాలకార్మిక వ్యవస్థ పూర్తిగా నిర్మూలన, ప్రభుత్వ విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్య, మౌలిక సదుపాయాలు, ఉత్తమ ఫలితాలు, ఆధునిక ప్రపంచంలో వస్తున్న మార్పులకనుగుణంగా ఉపాధ్యాయులు, భోదనతీరు అప్డేట్ కావటంలాంటి అంశాలను విద్యానిపుణులు ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులతో చర్చించారు.

# వైద్య విద్యకు అత్యంత ప్రాధాన్యత





ఎమ్మెల్యే మద్దిపాటి

**గోపాలపురం, అక్షర విజేత:** రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు తెలిపారు. బుధవారం స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు ప్రభుత్వం అందించిన ఫ్రీజర్(శవ పేటిక)ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆస్పత్రిలోని రోగుల వార్డులను సందర్శించి రోగులను పరామర్శించి వైద్యులు అందిస్తున్న వైద్య సేవలను గూర్చి ఆరా తీశారు. శిథిలావస్థలో ఉన్న పాత ఆసుపత్రి ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. వైద్యులను ఆసుపత్రి యొక్క అవసరాలను గూర్చి అడగగా 36 వినతులతో కూడిన వినతి పత్రాన్ని వైద్యులు మరియు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ పడమటి శ్రీనివాసరావు ఎమ్మెల్యే మద్దిపాటికి అందించారు. ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న వైద్యులు, వైద్యేతర సిబ్బందిని భర్తీ చేయాలని కోరారు. రోగులకు వైద్య సేవలు అందించటలో అలసత్వం వహించొద్దని వైద్యులకు సూచించారు. పురుషుల వార్డులో ఏర్పాటుచేసిన ఏసి రోగులకు ఉపయోగిస్తున్నారా లేదా అని అడిగారు. పాత ఆసుపత్రి ప్రాంతంలో నూతన భవనాలు నిర్మాణానికి అవసరమైన బడ్జెట్ అంచనాలను తయారు చేయాల్సిందిగా స్థానిక తెదేపా నాయకులకు సూచించారు. అనంతరం మండలంలోని సంజీవపురం,గుడ్డుగూడెం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొని ప్రారంభించారు. సంజీవపురంలో గ్రామదర్శిని కార్యక్రమంలో పాల్గొని ప్రజల మౌలిక వసతులపై చర్చించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ, ద్వారకాతిరుమల దేవస్థానం ట్రస్ట్ డైరెక్టర్ రాజాబాబు, తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు కొర్లపాటి రాము, తెదేపా నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కాకర్ల రామ తులసి, గ్రామ కమిటీ అధ్యక్షులు భూ రెడ్డి వాసు, గోపాలపురం చెరుకుమిల్లి సొసైటీ అధ్యక్షులు వడ్లమూడి రమేష్, గద్దె హరిబాబు, రాజమండ్రి పార్లమెంటు కోఆర్డినేటర్ సత్యనారాయణ, మాజీ గ్రామ కమిటీ అధ్యక్షుడు జస్ట్ శ్రీధర్, హాస్పటల్ సూపరిండెంట్ డాక్టర్ హేమకుమార్, డాక్టర్ చైతన్య, డాక్టర్ దేవిశ్రీ, డాక్టర్ రుబీనా, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీ గురుకులపదో తరగతి టాపర్లను సత్కరించిన మంత్రి సవిత





**విజేత గోపాలపురం:** తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం గోపాలపురం మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ గురుకుల బాలికల పాఠశాలలో. పదో తరగతి పరీక్షా ఫలితాల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన బాలికలను విజయవాడ తుమ్మలపల్లి కళా క్షేత్రంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మరియు ఈ డబ్ల్యూఎస్ శాఖ. చేనేత. జౌళి శాఖ మాత్యులు ఎస్ సవిత జ్ఞాపికతో ఘన సత్కారం చేశారు. గురుకుల పాఠశాల కు చెందిన డీ. లీల భవాని. పల్లికొండ వినీల జాస్మిన్. లను మంత్రి అభినందించారు. జీవితంలో స్థిరపడడానికి ఎంచుకున్న మార్గం కోసం ఇష్టపడి చదివితే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని అభినందించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ జెడి డి.మల్లికార్జునరావు. మహాత్మ జ్యోతిరావు పూలే గురుకులాల సెక్రటరీ మాధవి లత. గోపాలపురం గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ రాజకుమారి. వివిధ శాఖలకు చెందిన అధికారులు. గురుకుల పాఠశాల ప్రిన్సిపల్స్. ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు. తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కనపర్రులో జనాభా గణన పరిశీలించిన డీఆర్వో




**విజేత కనపర్రు :** మండలంలోని కనపర్రు గ్రామంలో జరుగుతున్న జనాభా గణన ప్రక్రియను జిల్లా రెవెన్యూ అధికారి బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇంటింటికీ వెళ్తున్న గణన అధికారుల తీరును, వివరాల నమోదు ప్రక్రియను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ ప్రజలందరూ అధికారులకు సహకరించి ఖచ్చితమైన వివరాలను అందించాలని కోరారు. ప్రభుత్వ పథకాల రూపకల్పనకు ఈ గణాంకాలు అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక రెవెన్యూ సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నక్కవాగు ఇసుక అక్రమ రవాణా అరికట్టాలి

భూగర్భ జలాలు కాపాడాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు



**విజేత, సంగారెడ్డి ప్రతినిధి :** కంది మండలంలోని నక్కవాగు ఇసుక అక్రమ రవాణా అరికట్టాలని,భూగర్భ జలాలను కాపాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వంను డిమాండ్ చేశారు. నేడు సిపిఎం ఆధ్వర్యంలో ఒక ప్రకటన విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నక్కవాగు పరివాహక ప్రాంతంలో ఇసుకను అక్రమంగా తరలిస్తూ వ్యాపారులు కోట్లు సంపాదిస్తున్న అధికారులు స్పందించడం లేదని విమర్శించారు. తక్షణమే దీనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇసుక అక్రమ రవాణా వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని అన్నారు. భూగర్భ జలాలు కాపాడాలని అన్నారు. రైతుల పంట పొలాలు ఎండిపోకుండా ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు నక్క వాగు పరిరక్షణ కోసం ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో నక్కవాకు పరిరక్షణ కోసం పోరాటం చేస్తామని తెలిపారు.

# గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు

ఘనంగా స్వాగతం పలికిన టి డి పి పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ గౌడ్





**విజేత,రామసముద్రం :** మండలంలోని ఏఎస్ కాలనీ నందు కుమార్ యాదవ్ నిర్మించిన నూతన గృహప్రవేశ కార్యక్రమానికి బుధవారం రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు మండల టిడిపి పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. శ్రీరామ్ చినబాబు విజయ్ కుమార్ గౌడ్ ని శాలువ కప్పి పూలమాలలు వేసి మంగళ హారతులు పట్టి ఘనంగా స్వాగతం పలికారు,శ్రీరామ్ చినబాబు విజయకుమార్ గౌడ్, టిడిపి కార్యకర్తలతో స్థానిక ఎన్నికలు గురించి చర్చించుకున్నారు,ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు విజయ్ కుమార్ గౌడ్,రాజేష్,మినికి శ్రీనాథ్ రెడ్డి ,చంద్ర,రాజు, ఐ టి డి పి అశోక్, చందు,తెలుగు యువత నాయకులు మహభూబ్ ఖాన్, బీజేపీ యువ నాయకులు శ్రీకాంత్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీఆంజనేయస్వామి ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ చేసిన ప్రశాంత్ కుమార్ రెడ్డి



**విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ 11వ వార్డులో శ్రీశ్రీశ్రీ ఆంజనేయ స్వామివారి ఆలయ పునర్నిర్మాణ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో స్థానిక మున్సిపల్ చైర్మన్ టేకుల సుదర్శన్ రెడ్డి, వైస్ చైర్మన్ ముత్యాల శ్యామల భాస్కర్, కౌన్సిలర్లతో పాటు బిఆర్ఎస్ నాయకులు స్థానిక భక్తిశ్రద్ధలతో భూమి పూజ నిర్వహించారు.

# కనపర్రులో జనాభా గణన: పరిశీలించిన డీఆర్వో




**విజేత కనపర్రు :** మండలంలోని కనపర్రు గ్రామంలో జరుగుతున్న జనాభా గణన ప్రక్రియను జిల్లా రెవెన్యూ అధికారి బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇంటింటికీ వెళ్తున్న గణన అధికారుల తీరును, వివరాల నమోదు ప్రక్రియను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ ప్రజలందరూ అధికారులకు సహకరించి ఖచ్చితమైన వివరాలను అందించాలని కోరారు. ప్రభుత్వ పథకాల రూపకల్పనకు ఈ గణాంకాలు అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక రెవెన్యూ సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అల్మాస్ పేట అల్లర్ల కుట్రతో మరోసారి బట్టబయలైన వైసీపీ చీకటి రాజకీయం : ప్రత్తిపాటి



**విజేత చిలకలూరిపేట :** రాష్ట్ర అభివృద్ధిని, ప్రజల ప్రశాంతత, సంతోషాన్ని వైసీపీ భరించలేకపోతోంది : ప్రత్తిపాటిఎక్కడ, ఏ చిన్న అవకాశం దొరికినా, తమ రాజకీయ ప్రయోజనాలకు దాన్నెలా వాడుకోవాలా అని ఆ పార్టీనేతలు గోతికాడ నక్కల్లా ఎదురుచూస్తున్నారు : ప్రత్తిపాటికుట్రలు, కుయుక్తులతో కూటమి ప్రభుత్వంలో లబ్ధి పొందాలనుకోవడం... ఎండమావులతో దాహం తీర్చుకోవడం లాంటిదేనని వైసీపీ గ్రహించాలి : ప్రత్తిపాటికాలకేయులు, కాలనాగుల పార్టీ వైసీపీ నుంచి ప్రజల్ని, రాష్ట్రాన్ని ఎలా కాపాడాలో చంద్రబాబుకు బాగా తెలుసు : ప్రత్తిపాటి " ముఖ్యమంత్రి చంద్రబాబు తన అనుభవం, ఆలోచనలు, దూరదృష్టితో రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంతోషం.. ప్రశాంతతకు ఎలాంటి లోటూ లేకుండా చేస్తున్నారు. ఆయన సమర్థ నాయకత్వ ప్రతిభను భరించలేకనే వైసీపీ నాయకత్వం రాష్ట్రంలో అల్లర్లు, ఆందోళనలు సృష్టించాలని చూస్తోంది. కడప జిల్లా అల్మాస్ పేట అల్లర్ల కుట్రకోణం సాక్షిగా వైసీపీ చీకటి రాజకీయం మరోసారి బట్టబయలైంది. సున్నిత అంశాన్ని తమ స్వప్రయోజనాలకు వాడుకొని, రెండువర్గాల మధ్య చిచ్చురేపి లబ్ధి పొందాలని చూసిన వారు, శాంతిభద్రతలతో చెలగాటమాడే ప్రయత్నం చేసిన సంఘవిద్రోహులను ఎన్డీయే ప్రభుత్వం ఎట్టిపరిస్థితుల్లో వదిలిపెట్టదు. సమగ్ర విచారణానంతరం ఘటనకు బాధ్యులైనవారిని, వారికి సహకరించిన వారిని చట్టపరంగా, కఠినంగా శిక్షిస్తుంది. కాలకేయులు, కాలనాగుల పార్టీ వైసీపీ నుంచి రాష్ట్రాన్ని, ప్రజల్ని ఎలా కాపాడాలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు బాగా తెలుసు. ప్రజల రక్షణ, రాష్ట్ర పరిరక్షణ విషయంలో ఆయన ఎన్నడూ రాజీ పడరు. అధికారం కోసం వైసీపీ ఎంతకైనా తెగిస్తుంది అనడానికి పూర్వ కుట్రలే నిదర్శనం అధికారం కోసం వైసీపీ ఎంతకైనా తెగిస్తుంది అనేందుకు గొడ్డలిపోటు.. కోడికత్తి.. గులకరాయి వంటి పూర్వ కుట్ర రాజకీయాలే ప్రత్యక్ష నిదర్శనం. అధికారం కోసం పితృసమానులైన వారిని మట్టుబెట్టడం, ఆస్తికోసం కన్నపేగును, తోడబుట్టిన బంధాన్ని వేధింపులకు గురిచేయడం, పంపకాల్లో తేడాలొచ్చాయని సొంతపార్టీ వారినే కడతేర్చడాన్ని ప్రజలు చూశారు. హత్యా రాజకీయాలతో, వైసీపీది విడదీయరాని బంధం. గతంలో ఐదేళ్లు విధ్వంసంతో రాష్ట్రాన్నిసర్వనాశనం చేసి, ప్రజల్ని రోడ్లపాలు చేసినా, వైసీపీ నేతల కడుపుమంట చల్లారినట్టు లేదు. రాష్ట్రంలో ఎక్కడ, ఏ చిన్న అవకాశం దొరికినా, తమ రాజకీయ ప్రయోజనాలకు దాన్నెలా వాడుకోవాలా అని ఆ పార్టీనేతలు గోతికాడ నక్కల్లా ఎదురు చూస్తున్నారు. వారి అవినీతి మీడియా కూడా దుష్ప్రచారం తప్ప నిర్భయంగా నిజాలు చెప్పలేని దుస్థితికి దిగజారింది. చివరకు ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం తీసుకునే పారదర్శక నిర్ణయాలపై కూడా దుమ్మెత్తిపోయడమే పనిగా పెట్టుకుంది. కూటమిపాలనలో కుట్రలు, కుయుక్తులతో లబ్ధి పొందాలనుకుంటున్న వైసీపీ నేతల ఆశలు.... ఎండమావులతో దాహం తీర్చుకోవడం లాంటివే. అవి ఎప్పటికీ నెరవేరవు.. వారి క్రిమినల్ పాలిటిక్స్ రాష్ట్రంలో పనిచేయవు. ప్రజలు నేరాలు, ఘోరాల పార్టీ అయిన వైసీపీ కుటిల రాజకీయాలపై అన్నివేళలా అప్రమత్తంగా ఉండాలి." అని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు బుధవారం ఒక ప్రకటనలో సూచించారు.

## నీట్ పేపర్ లీక్ తాండూర్ లో బీ ఆర్ ఎస్ వీ ఆధ్వర్యంలో నిరసన

**అక్షర విజేత తాండూరు :** నీట్ ప్రశ్నపత్రం లీకేజీ కేంద్ర ప్రభుత్వ మోదీ నిర్లక్ష్య వైఖరి కారణంగా లికైనందు కు నిరసన కార్యక్రమం చేసి అనంతరం బీ ఆర్ ఎస్ వీ దత్తాత్రేయ రావు

**జిల్లా అధికార ప్రతినిధి మాట్లాడుతూ..**

నీట్ ప్రశ్నాపత్రం లీకై ఏకంగా పరీక్షనే రద్దు చేయాల్సిన దుస్థితి రావడం కేంద్ర ప్రభుత్వానికి సిగ్గుచేటు . పగలూ రాత్రి కష్టపడి చదివిన ఎంతోమంది విద్యార్థుల జీవితాలతో కేంద్రం చెలగాటమాడింది. 2024 లోనూ నీట్ ప్రశ్నాపత్రం లీకైన ఉదంతం నుంచి గుణపాఠం నేర్చుకోకపోవడం వల్లే మళ్లీ ఈ ఘటన పునరావృతమైంది. జాతీయ అర్హత పరీక్ష నిర్వహణలో వరుసగా వెలుగుచూస్తున్న ఈ అసమర్థత విద్యార్థుల పట్ల శాపంగా మారింది దేశవ్యాప్తంగా ఈ ఏడాది నీట్ పరీక్ష రాసిన దాదాపు 23 లక్షల మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులను కేంద్ర సర్కారు తీవ్ర మానసిక



క్షోభకు గురిచేసింది. ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారాన్ని అత్యంత సీరియస్ గా తీసుకుని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉన్నతస్థాయి దర్యాప్తునకు ఆదేశించాలి. దీని వెనక ఎంత పెద్దవాళ్ల హస్తం ఉన్నా, వాళ్లందరినీ పట్టుకుని కఠినంగా శిక్షించాలి, వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలి.అలాగే సాధ్యమైనంత త్వరగా మళ్లీ నీట్ పరీక్షను అత్యంత పకడ్బందీగా నిర్వహించి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలి. నీట్ పేపర్ లీకేజీకి పూర్తి బాధ్యత వహించి కేంద్ర ప్రభుత్వం విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు క్షమాపణలు చెప్పాలి. ఈ ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ,పంజాగుల శ్రీశైల్ రెడ్డి దత్తాత్రేయ రావు, వినోద్ కుమార్, ఇంతియాజ్ పటేల్, మజార్, విక్రాంత్, రామకృష్ణ,లి తదితరులు బీ ఆర్ఎస్ వీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి చర్యలు తీసుకుంటా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..



**విజేత:జయశంకర్ భూపాలపల్లి :** ప్రభుత్వ పాఠశాలలు బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నట్లు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు తెలిపారు.బుధవారం విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రత్యేక విద్యా వారోత్సవాల రోజు వారి కార్యాచరణ కార్యక్రమాలపై మండల విద్యాశాఖ అధికారులు, సర్పంచ్ లతో వర్క్ షాప్ నిర్వహించారు.ముందుగా సరస్వతి మాత చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలు విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పే దేవాలయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థ మీద పటిష్టమైన ఆలోచనతో ముందుకు వెళు తున్నట్లు స్పష్టం చేశారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధన జరగాలన్న లక్ష్యంతో ప్రీ ప్రైమరీ నుండి ఇంటర్మీడియట్ వరకు ఉచిత విద్య అందించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో ఒక ప్రాథమికోన్నత పాఠశాలను ఎంపిక చేసి సెమి రెసిడెన్షియల్ పాఠశాలలుగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. పాఠశాలలల్లో ప్రీ ప్రైమరీ నుంచి ఇంటర్ ఉచిత విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. జిల్లాలో 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తదుపరి వసతి గృహాల్లోని విద్యార్థులకు 200 శాతం కాస్మెటిక్ చార్జీలు, 40 శాతం డైట్ చార్జీలు పెంచినట్లు తెలిపారు. సర్పంచులు తమ తమ పరిధిలో గల పాఠశాలలను తనిఖీ చేసి విద్యాబోధన, మెనూ అమలును పరిశీలించాలని ఆయన సూచించారు. భవిష్యత్ తరాలను మంచి మార్గంలో నడిపించాల్సిన బాధ్యత మనందరిపైందని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని ఆయన స్పష్టం చేశారు. ప్రైవేట్ కంటే ప్రభుత్వ వ్యవస్థ చాలా పటిష్టమైనదని, అనుభవజ్ఞులైనటువంటి ఉపాధ్యాయులు ఉన్నారని ఆయన తెలిపారు. పాఠశాలల్లో క్రీడా స్థలాలు, కాంపౌండ్ వాల్స్ నిర్మాణానికి ప్రతిపాదనలు అందజేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో లైబ్రరీలు ఏర్పాటు చేసి విద్యార్థులకు పఠనాశక్తిని పెంపొందించడమే కాకుండా ఉద్యోగాలు సాధనకు అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉంచాలని అన్నారు. విద్యా వ్యవస్థను బలిపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఈ క్రమంలో ఎక్కడైనా తప్పులు జరిగితే ఉపేక్షించేది లేదని ఆయన స్పష్టం చేశారు. పాఠశాలల మీద నుండి విద్యుత్ లైన్లు వెళ్తుంటే అట్టి జాబితాను అందజేయాలని వాటిని ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా తొలగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ విద్యార్థుల కొరకు ప్రభుత్వం చేస్తున్న ఖర్చు భవిష్యత్తుకు పెట్టుబడి అన్నారు. విద్యా వ్యవస్థ బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వారం రోజుల పాటు వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో భాగంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రతి రోజు చేయాల్సిన కార్యక్రమాలను నిర్దేశించినట్లు తెలిపారు. విద్య మీద సర్పంచులు ఫోకస్ పెట్టి విద్యాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పన పనులు చేపట్టి పాఠశాలలను సుందరీకరణ చేసినట్లు తెలిపారు. జిల్లాలో యంగ్ ఇండియా మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఈ సంవత్సరం 10వ తరగతి, ఇంటర్ లో మంచి ఫలితాలు సాధించామని, విద్యార్థులను, ఉపాధ్యాయులను, విద్యార్థుల తల్లిదండ్రులను అభినందించారు. విద్యార్థులు బాగా చదివి మన జిల్లాకు, రాష్ట్రానికి తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తేవాలని ఆకాంక్షించారు. విద్యా వైద్యంపై ప్రభుత్వం ఎక్కువ ఫోకస్ పెడుతున్నట్లు ఆయన సూచించారు.ప్రతి పాఠశాలను ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. బడిబాట కార్యక్రమంలో విద్యార్థులను గుర్తించి ప్రభుత్వ పాఠశాలలలో చేర్పించాలని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్ఓ వసంతకుమారి, గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రాజబాబు, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్,అన్ని మండలాల ఎంఈఓలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## 11 ఏళ్ల పాలనలో బీసీలకు మోడీ ఏం వెలగబెట్టిండు?

**బీజేపీకి రాజకీయ పతనం తప్పదు**

**జనగణనలో కులగణన చేయడానికి అభ్యంతరం ఏంటి?**

**విజేత:జయశంకర్ భూపాలపల్లి:** బీసీలకు ద్రోహం చేస్తున్న బీజేపీ చరిత్రలో పతనం గాక తప్పదని, జాతి జనగణనలో సమగ్ర కులగణన చేపడుతామన్న ప్రధాని నరేంద్ర మోడీ హామీని విస్మరించాడని, నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన 11 ఏళ్ల పాలనలో బీసీలకు ఏం వెలగబెట్టిండని, బీసీలను నిలువెత్తు మోసం చేస్తున్న బీజేపీ పార్టీకి పతనం తప్పదని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నరేంద్ర మోడీ బీసీ ప్రధాని అని గొప్పలు చెప్పుకుంటూనే..ఇంకొక వైపు బీసీలకు పంగనామాలు పెడుతున్నాడని మండిపడ్డారు. దేశంలోని 140 కోట్ల మంది సాక్షిగా..బీసీ కులగణన చేపడతామని ఢిల్లీ కేంద్రంగా ప్రకటించిన ప్రధాని, ఇప్పుడు జరుపుతున్నటువంటి జనగణనలో కులగణన చేపట్టకుండా బీసీలను తీవ్రంగా మోసం చేశాడని విమర్శించారు. బీసీలను ఇదేవిధంగా మోసగిస్తే..ప్రధాని నరేంద్ర మోడీ చరిత్ర హీనుడిగా..చరిత్రపుటల్లో.. చిరస్థాయిగా నిలిచిపోతాడన్నారు. హిందూత్వం పేరుతో దేశంలో ఓటు బ్యాంకును పెంచుకుంటున్న బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఎజెండాను ముందుకు తీసుకెళ్తూ..బ్రాహ్మణులకు ఊడిగం చేస్తుందన్నారు. దేశ జనాభాలో 60 శాతం ఉన్న బీసీలు కూడా హిందువులేనని, సగభాగానికి పైగా ఉన్న బీసీలకు రాజ్యాధికారంలో వాటా దక్కడం, బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా, విద్యా, ఉద్యోగాలలో రాణించినప్పుడే దేశం అన్ని రంగాల్లో పురోగతి చెందుతుందనే విషయాన్ని మోడీ గ్రహించాలన్నారు. లేకుంటే బీజేపీపై బీసీల తిరుగుబాటు దగ్గరలోనే ఉంటుందన్నారు. ప్రజాస్వామ్యంలో మెజార్టీ ప్రజల ఆకాంక్షలను గౌరవించాల్సిన బాధ్యత ప్రధానిపై ఉందన్నారు. బీసీల డిమాండ్లను పరిష్కరించడంలో ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. బీజేపీపై బీసీలు తిరగబడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని మహేందర్ గౌడ్ మరోసారి తీవ్రంగా హెచ్చరించారు. బీసీ ప్రధానిగా నరేంద్ర మోడీ ఉన్నందుకు బీసీలుగా సిగ్గుపడుతున్నామని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో జరిగిన కులగణనను మోడల్ గా తీసుకొని కేంద్ర ప్రభుత్వం బీసీ కులగణనను చేపట్టాలన్నారు. బీసీలంతా ఒక్కతాటి మీదికి వచ్చి ఉద్యమిస్తుంటే..కేంద్ర ప్రభుత్వానికి చీమ కుట్టినట్లైనా లేకపోవడం సిగ్గుచేటన్నారు. బీజేపీ బీసీలకు ద్రోహం తలపెడుతున్నదని, భవిష్యత్తులో బీసీల ఆగ్రహానికి బీజేపీ ప్రభుత్వం భారీ మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. మెజార్టీ ఉందని రోజుకొక రాష్ట్రంలో అధికారంలోకి వస్తున్నామని బీజేపీ విర్రవీగుతోందని, బీసీలు తలుచుకుంటే బీజేపీ బంగాళాఖాతంలో కలవడం ఖాయమన్నారు. బీజేపీ ఆవిర్భావం నుంచి నేటి వరకు బీసీలకు వ్యతిరేకమని, నాటి మండల్ ఉద్యమం నుంచి నేటి కులగణన ఉద్యమం వరకు బీజేపీ వైఖరి ఏమీ మారలేదని మహేందర్ గౌడ్ తీవ్రంగా ధ్వజమెత్తారు. ప్రజాక్షేత్రంలో బీజేపీ బీసీ వ్యతిరేక వైఖరిని ఎండగట్టి కోట్లాది మంది బీసీలు ఏకమై బీజేపీని గద్దె దించే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని మహేందర్ గౌడ్ మరోసారి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



## గోవిందపురం ఆలయంలో శిలాఫలకం ధ్వంసం





**విజేత గోవిందపురం :** చిలకలూరిపేట మండలం గోవిందపురం భీమేశ్వర స్వామి ఆలయంలో శిలాఫలకం ధ్వంసం ఘటన ఉద్రిక్తత దారితీసింది. గర్భగుడిలో శివశంకర్ అనే పేరు గల శిలాఫలకం ఉంచడంపై ఇరు వర్గాల మధ్య ఘర్షణ చెలరేగింది. దీంతో గ్రామస్తులు శిలాపలకాన్ని అక్కడ నుంచి తొలగించారు. ఈ వివాదం పై రెండు వర్గాలు రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాయి .ఫిర్యాదు మేరకు దర్యాప్తు జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు.

## ఈసీజీకి రూ.2200 ప్రశ్నిస్తే డాక్టర్ దురుసు!

**శ్రీ శ్రీ కార్డియాక్ సెంటర్‌పై ఆరోపణలు**









**నల్లబెల్లి విజేత :** హనుమకొండ బాలసముద్రంలోని శ్రీ శ్రీ కార్డియాక్ సెంటర్‌లో రోగులపై అధిక ఫీజులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వెలువడుతున్నాయి. గుండె సంబంధిత సమస్యతో ఆసుపత్రికి వచ్చిన ఓ రోగికి కేవలం ఈసీజీ మాత్రమే చేసి రూ.2200 బిల్లు ఇచ్చినట్లు బాధితుడు తెలిపాడు. పరీక్ష తర్వాత "ఏం సమస్య లేదు... అవసరమైతే సర్జరీ చేసుకోవచ్చు" అని డాక్టర్ చెప్పినట్లు చెప్పాడు. అయితే చిన్న పరీక్షకే ఇంత భారీ మొత్తం ఎందుకు అని అడిగితే, డాక్టర్ దురుసుగా స్పందించాడని వేదన వ్యక్తం చేశాడు. "నీ ఇష్టం... ఏం చేస్తావో చేసుకో", "నువ్వెవరు అడగడానికి..." అంటూ అవమానకరంగా మాట్లాడినట్లు ఆరోపించాడు. డాక్టర్ ప్రవర్తనతో తీవ్ర మనస్థాపానికి గురైనట్లు వెల్లడించాడు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో అధిక ఫీజులు, అమర్యాదకర ప్రవర్తనపై వైద్య ఆరోగ్య శాఖ అధికారులు వెంటనే స్పందించి విచారణ చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## పోతుగల్లులో విద్యుత్ వైర్లు తెగి అగ్ని ప్రమాదం

**ప్రమాదంలో అగ్నికి ఆహుతైన మొక్కజొన్న పంట**

**చేతికొచ్చిన రెండెకరాల పంట కాలిపోవడంతో బోరున విలపించిన రైతు నేరెళ్ల సుధాకర్..**



**విజేత:మొగుళ్లపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని పోతుగల్లు గ్రామంలో విద్యుత్ వైర్లు తెగి మొక్కజొన్న పంట చేనులో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. దీంతో గ్రామానికి చెందిన నేరెళ్ల సుధాకర్ కు చెందిన రెండెకరాల మొక్కజొన్న పంట అగ్నికి ఆహుతైంది. చేతికొచ్చిన మొక్కజొన్న పంట అగ్ని ప్రమాదంలో కాలిపోతుండడంతో కళ్లారా చూసిన రైతు బోరున విలపించాడు. ఈ క్రమంలో అగ్ని ప్రమాదంలో మొక్కజొన్న పంట ఎక్కువగా కాలిపోకుండా గ్రామ సర్పంచ్ ఎలిగేటి తిరుపతి ప్రజలను అప్రమత్తం చేసి..వీచే వడగాలుల వలన మంటలు వ్యాప్తి చెందకుండా ప్రజల సహకారంతో మంటలను ఆర్పి వేసి..పంట నష్ట తీవ్రతను తగ్గించే విధంగా కృషి చేశాడు. వీచే వడగల్లుల వలన పంటలు వ్యాప్తి చెందుతాయనే ఉద్దేశంతో చరవాణి ద్వారా ఫైర్ స్టేషన్ సిబ్బందికి సమాచారం ఇచ్చిన..వారు ఏమాత్రం స్పందించకపోవడంతో ప్రజలు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఆ మంటలు వ్యాపించి గ్రామం కాలిపోయిన తర్వాత ఫైర్ సిబ్బంది స్పందిస్తారా అంటూ ఆగ్రహించారు. సర్పంచ్ ఎలిగేటి తిరుపతి అప్రమత్తతతో పోతుగల్లు గ్రామంలో పెను ప్రమాదం తప్పిందని, ఆయన గ్రామ ప్రజల కోసం తీసుకుంటున్న చర్యలను ప్రజలు, ఉన్నతాధికారులు అభినందిస్తున్నారు. మొక్కజొన్న పంట కాలిపోయిన రైతును ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ఈ సందర్భంగా సర్పంచ్ ఎలిగేటి తిరుపతి డిమాండ్ చేశారు.

## జాప్యం లేకుండా ధాన్యం కొనుగోలు చేపట్టాలి జిల్లా అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్..



**విజేత:కాటారం :** కాటారం మండలం కొత్తపల్లి, కాటారం వ్యవసాయ మార్కెట్ వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాప్యం లేకుండా దాన్యం కొనుగోలు చేపట్టాలని కొనుగోలు కేంద్రాల వద్ద తార్ఫాలిన్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. రవాణా సమస్య ఉంటే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని స్పష్టం చేశారు. రోజుకు రెండు లారీలు కొనుగోలు కేంద్రాలకు పంపాలని ఆదేశించారు. కచ్చితమైన రిజిస్టర్లు ఏర్పాటు చేసి వివరాలు నమోదు చేయాలని సూచించారు. అక్కడి నుండి మలహార్ మండలం కొండంపేట, కొయ్యూరు లోని కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ కొనుగోలు కేంద్రాల్లో దాన్యాన్ని శుభ్రపరచాలని తాలు, రాళ్లు ,మట్టి గుల్లలు లేని నాణ్యమైన ధాన్యాన్ని మిల్లులకు పంపించేందుకు రైతుల సహకరించాలన్నారు. ప్యాడి క్లీనింగ్ పరికరాలు అందుబాటులో లేకపోతే మరొక చోట నుంచి తెప్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డిఆర్ఓ వసంత కుమారి, పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, సహకార అధికారి వాలియా నాయక్, వ్యవసాయ అధికారి బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### మండల వైద్యాధికారిణి డాక్టర్ నవత
### ఎండ తీవ్రత సమయంలో తగిన జాగ్రత్తలు తప్పని సరిగా పాటించాలని ప్రజలకు సూచన



**విజేత:మొగుళ్లపల్లి :** ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్న నేపథ్యంలో మొగుళ్ళపల్లి మండల ప్రజలు వడదెబ్బ, హార్ట్ స్ట్రోక్ పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారిణి డాక్టర్ నవత సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. తీవ్రమైన ఎండలు మరియు వేడి గాలుల ప్రభావంతో ఆరోగ్య సమస్యలు పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరమని తెలిపారు. వడదెబ్బ అనేది అధిక ఉష్ణోగ్రతల కారణంగా శరీర ఉష్ణోగ్రత ప్రమాదకర స్థాయికి పెరిగి శరీరంలోని సహజ వ్యవస్థలు సరిగా పనిచేయకుండా చేసే తీవ్రమైన ఆరోగ్య పరిస్థితి అని వివరించారు. సరైన సమయంలో చికిత్స అందించకపోతే ప్రాణాపాయం సంభవించే అవకాశముందని హెచ్చరించారు. వడదెబ్బ లక్షణాలలో అధిక జ్వరం, తీవ్రమైన తలనొప్పి, తల తిరగడం, నీరసం, అధిక దాహం, వాంతులు, చెమటలు తగ్గిపోవడం లేదా పూర్తిగా ఆగిపోవడం, గుండె వేగంగా కొట్టుకోవడం, ఇబ్బందిగా శ్వాస తీసుకోవడం, స్పృహ కోల్పోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. ఈ లక్షణాలు కనిపించిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా సమీప ప్రభుత్వ ఆసుపత్రిని లేదా ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. ప్రత్యేకంగా చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు, రైతులు, కూలీ పనులు చేసే వారు, బయట ఎక్కువసేపు పనిచేసే కార్మికులు మరియు రక్తపోటు, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారు మరింత జాగ్రత్తగా ఉండాలన్నారు. అదేవిధంగా ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు తీసుకోవాల్సిన ముఖ్యమైన జాగ్రత్తల గురించి వివరించారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 4 గంటల వరకు అత్యవసరం అయితే తప్ప ఎండలో తిరగకూడదని తెలిపారు. బయటకు వెళ్లే సమయంలో గొడుగు, టోపీ లేదా తలపై తడి గుడ్డ ఉపయోగించాలని, లేత రంగు మరియు పలుచటి పత్తి దుస్తులు ధరించాలన్నారు. రోజంతా తరచూ మంచినీరు తాగాలని, మజ్జిగ, కొబ్బరి నీరు, నిమ్మరసం, ఓ ఆర్ ఎస్ ద్రావణం వంటి ద్రవ పదార్థాలు తీసుకోవాలన్నారు. ఖాళీ కడుపుతో బయటకు వెళ్లకూడదని, ఎక్కువసేపు ఎండలో పనిచేసే వారు మధ్య మధ్యలో విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. టీ, కాఫీ, శీతల పానీయాలు మరియు మద్యం అధికంగా తీసుకోవడం వల్ల శరీరంలో నీటి శాతం తగ్గే ప్రమాదం ఉందని తెలిపారు. ఎవరైన వడదెబ్బకు గురైనట్లయితే వెంటనే వారిని చల్లని ప్రదేశానికి తరలించి, గాలి వచ్చేలా ఉంచాలని, శరీరాన్ని తడి గుడ్డతో తుడవాలని, వీలైతే ఓఆర్ ఎస్ లేదా నీరు తాగించాలని సూచించారు. పరిస్థితి విషమిస్తే ఆలస్యం చేయకుండా సమీప ఆసుపత్రికి తరలించాలన్నారు. వడదెబ్బ పూర్తిగా నివారించదగిన ఆరోగ్య సమస్య అని, ప్రభుత్వ సూచనలు మరియు వైద్యుల సలహాలను పాటించడం ద్వారా ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. ప్రజలందరూ ఎండకాలంలో అప్రమత్తంగా ఉండి తమ కుటుంబ సభ్యుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని విజ్ఞప్తి చేశారు.

# మన బడి మన బాధ్యత నినాదంతో విద్యా వారోత్సవాల అవగాహనా సదస్సు





**విజేత,సత్తుపల్లి :** సత్తుపల్లి మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో"విద్యావారోత్సవాలు" సందర్భంగా సర్పంచ్ మరియు మున్సిపల్ కౌన్సిలర్ల అవగాహన కార్యక్రమంఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలబలోపేతం ,ప్రతివిద్యార్థికి నాణ్యమైన విద్య అందించడం, డిజిటల్ విద్యా విధానాల అమలు, సమాజభాగస్వామ్యంతో పాఠశాలల అభివృద్ధి వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.ప్రస్తుతం ఎఎక్స్ ఎల్ ల్యాబ్స్, ఎఫ్ఎల్ ఎన్ కార్యక్రమం,ఎల్ ఇపి(లెర్నింగ్ ఎన్హాన్స్ మెంట్ ప్రోగ్రామ్), డిజిటల్ క్లాస్‌రూమ్స్, పిఎంఎస్ హెచ్ ఆర్ ఐ పాఠశాలలు వంటి పలు వినూత్న విద్యా కార్యక్రమాలువిజయవంతంగాఅమలవుతున్నాయని మండల విద్యాశాఖఅధికారియన్.రాజేశ్వరరావు తెలిపారు. ముఖ్యంగా ఎఫ్ఎల్ ఎన్ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించడంజిల్లాకుగర్వకారణమని పేర్కొన్నారు.ఎర్లీ చైల్డ్ రీడ్స్ (ఇసిఆర్) కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆంగ్ల పఠన నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు వివరించారు.అదేవిధంగా ఉన్నత పాఠశాలల విద్యార్థుల కోసం ఎల్ ఇపి కార్యక్రమం ద్వారా ప్రత్యేక బోధన అందిస్తున్నట్లు తెలిపారు.ఎస్ ఎస్ సి ఫలితాలలో మెరుగుదల సాధించేందుకు నిరంతర కృషి కొనసాగుతోందని చెప్పారు.ప్రతి పాఠశాలలో డిజిటల్ లెర్నింగ్‌ను ప్రోత్సహిస్తూ ఇంటర్నెట్ సదుపాయం, ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ (ఐఎఫ్ పి), స్మార్ట్ క్లాస్‌రూమ్స్, ఖాన్ అకాడమీ మరియు ఇతర డిజిటల్ రిసోర్స్‌లను వినియోగిస్తున్నట్లు వెల్లడించారు.ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, త్వరలో ప్రారంభమయ్యే బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్, 21 వస్తువులతో కూడిన ఎడ్యుకేషనల్ కిట్, ఉచిత యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు, షూస్, బెల్టులు, టైలు వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలులో ఉన్నాయని తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్‌లు కౌన్సిలర్స్ మరియు అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి మరింత సహకరించాలని, విద్యార్థుల నమోదును పెంచేందుకు గ్రామ స్థాయిలో చైతన్యం కల్పించాలని కోరారు. గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు, మహిళాసంఘాలు,ఉపాధ్యాయులు కలిసి పనిచేస్తే ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపేతం అవుతాయని తెలిపారు."మన బడి -- మన బాధ్యత" అనే నినాదంతో ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యమని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహా, ఎంపీడీఓ నాగేశ్వర రావు, సబ్ ఇన్స్పెక్టర్, జెవిఆర్ కాలేజీ ప్రిన్సిపాల్ గోపి, కాంప్లెక్స్ చైర్మన్ శైలకుమారి,ఎంపిఓ జ్యోత్స్నాదేవి తదితరులు పాల్గొన్నారు

# అర్ధరాత్రి ఆర్టీసీ బస్సులో డీజిల్ మాయం

### రాత్రి వేళలో వాహనాల నుండి డిజిల్ దొంగలిస్తున్న ముఠానుపట్టుకున్న మహేశ్వరం పోలీసులు



**విజేత మహేశ్వరం :** మహేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలోని దిల్వార్‌గూడ / జండాగూడ ప్రాంతంలో పార్క్ చేసిన ఆర్టీసీ బస్సు నుండి సుమారు 110 లీటర్ల డీజిల్‌ను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించినట్లు ఆర్టీసీ డ్రైవర్ వాస్పుల లింగయ్య పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినాడు. అదేవిధంగా, రెండు రోజుల క్రితం అదే గ్రామానికి చెందిన నర్రే శివాకు చెందిన డీసీఎం వాహనం నెం. ఢూ-24ౕ-5332 నుండి 30 లీటర్ల డీజిల్, అలాగే గోంగళ్ల శ్రీనివాస్‌కు చెందిన మూడు టిప్పర్ వాహనాలు నెం. ఝా-07-ఖ-8165, ౨+-07-ఔ-0991, ౨+-07-ఖ-0967 నుండి మొత్తం 300 నుండి 350 లీటర్ల డీజిల్ దొంగిలించబడినట్లు ఫిర్యాదు అందినది.మొత్తంగా సుమారు 440 లీటర్ల డీజిల్‌ను రాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించినట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, మహేశ్వరం ఇన్స్పెక్టర్ రాఘవేందర్ రెడ్డి,ఆదేశాల మేరకు ఎస్సై వి . ప్రసాద్ మరియు క్రైమ్ టీమ్ సిబ్బంది 1) శివరాజ్, 2) ప్రవీణ్ లు దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా ఘటన జరిగిన ప్రదేశం పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరాలను పరిశీలించగా, ఒక బ్లూ కలర్ స్విఫ్ట్ డిజైర్ కారులో రాత్రి సమయంలో వచ్చి ఎవరూ లేని సమయాన్ని గమనించి డీజిల్ దొంగతనాలకు పాల్పడుతున్నట్లు గుర్తించారు. తదనంతరం ఇతర సాంకేతిక ఆధారాలు మరియు విశ్వసనీయ సమాచారంతో తేది 13.05.2026 నాడు నిందితులను గుర్తించి అరెస్ట్ చేయడం జరిగింది.

**అరెస్ట్ చేసిన నిందితులు:**

సాబావత్ రమేష్ ౹ా/శీ వెంకటేష్, వయస్సు 30 సంవత్సరాలు, వృత్తి: ఆటో డ్రైవర్, నివాసం: అయిలాపూర్ తండా, పటాన్‌చెరువు మండలం, సంగారెడ్డి జిల్లా. ముడావత్ గణేష్ ౹ా/శీ దేవ్లా, వయస్సు 18 సంవత్సరాలు, వృత్తి: ఆటో డ్రైవర్, నివాసం: నడిగడ్డ తండా, మియాపూర్, హైదరాబాద్. నిందితుల వద్ద నుండి సుమారు 330 లీటర్ల దొంగిలించిన డీజిల్, దొంగతనానికి ఉపయోగించిన కార్, అలాగే దొంగిలించిన డీజిల్ అమ్మగా వచ్చిన సుమారు రూ.19,500/- నగదును స్వాధీనం చేసుకున్నారు. వీరు రాత్రి సమయంలో పార్క్ చేసి ఉన్న వాహనాలను లక్ష్యంగా చేసుకుని కారులో వచ్చి డీజిల్ దొంగతనాలకు పాల్పడుతున్నట్లు విచారణలో వెల్లడైంది. నిందితులను రిమాండ్‌కు తరలించగా, కేసులో మరింత దర్యాప్తు కొనసాగుతోంది. మహేశ్వరం పోలీస్

# గంజాయి, డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ఉక్కుపాదం



మహేశ్వరం సీఐ రాఘవేందర్ రెడ్డి





**విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండల కేంద్రంలో బుధవారం మహేశ్వరం సీఐ రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నివారణ, డ్రంక్ అండ్ డ్రైవ్ నియంత్రణ, అక్రమ గంజాయి రవాణా, రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రజల్లో చట్టాలపై అవగాహన పెంపొందించడం, యువతను మాదక ద్రవ్యాల బారిన పడకుండా కాపాడడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సీఐ తెలిపారు. సదస్సులో సీఐ మాట్లాడుతూ గంజాయి వంటి మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని సూచించారు. అక్రమంగా గంజాయి రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల ప్రమాదాలు అధికమవుతున్న నేపథ్యంలో మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. అలాగే ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పేర్కొన్నారు. ఇటీవల ఇతర రాష్ట్రాల నుంచి జీవనోపాధి కోసం వచ్చిన కొందరు వ్యక్తులు సరైన గుర్తింపు కార్డులు లేకుండా సంచరిస్తున్నట్లు గుర్తించామని తెలిపారు. నేపాల్ గ్యాంగ్ తరహా సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఆధార్, గుర్తింపు పత్రాలు లేని అనుమానితులపై ప్రత్యేక నిఘా ఉంచుతున్నామని చెప్పారు. సరైన ఆధారాలు చూపించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ఎలాంటి అనుమానాస్పద వ్యక్తులు, అక్రమ కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం ఎస్సైలు రాఘవేందర్, ధనుంజయ్, ప్రసాద్, పోలీస్ సిబ్బంది, కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు.

# గోకవరం గ్రామంలో శ్రీ రామాలయ నిర్మాణానికి శ్రీ వాణి ట్రస్ట్ రూ.10 లక్షల విరాళం





**విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం గోకవరం గ్రామంలో ఆధ్యాత్మిక అభివృద్ధికి మరో ముందడుగు పడింది. గ్రామంలో నిర్మాణంలో ఉన్న శ్రీ రామాలయానికి తిరుమల తిరుపతి దేవస్థానం అనుబంధ శ్రీ వాణి ట్రస్ట్ ద్వారా రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందించబడింది. ఈ నిధులతో ఆలయ నిర్మాణ పనులు మరింత వేగవంతం కానున్నాయి. గ్రామ ప్రజలు ఈ సహాయంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమం అమలులో ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ విశేష కృషి చేసి సహకారం అందించినట్లు గ్రామస్థులు తెలిపారు. గ్రామానికి ఆధ్యాత్మికంగా, సాంస్కృతికంగా ఉపయోగపడే విధంగా ఆలయ నిర్మాణం చేపట్టడం సంతోషకరమని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధుల సహకారంతో గ్రామాభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగుతున్నాయని అన్నారు. గ్రామ ప్రజల సమిష్టి సహకారంతో ఆలయ నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే ఆలయ ప్రాంగణంలో పునాది పనులు పూర్తికాగా, తదుపరి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. భక్తులు, దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందిస్తున్నారు. అలాగే ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు గ్రామ పెద్దలు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ వేడుకకు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నట్లు సమాచారం. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, గోకవరం గ్రామానికి ఆలయం ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా నిలవడంతో పాటు యువతలో సనాతన ధర్మంపై అవగాహన పెరుగుతుందని తెలిపారు. భవిష్యత్తులో ఆలయ ప్రాంగణంలో వివిధ ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. గ్రామ మహిళలు, యువకులు, రైతులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆలయ నిర్మాణానికి తమ మద్దతు ప్రకటించారు. గ్రామ ఐక్యతకు, అభివృద్ధికి ఈ ఆలయ నిర్మాణం నిదర్శనంగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు. గోకవరం గ్రామ చరిత్రలో ఇది ఒక ప్రత్యేక ఘట్టమని స్థానికులు పేర్కొన్నారు.

# భక్తి శ్రద్ధలతో నగర సంకీర్తన కార్యక్రమం



**విజేత : తుర్కపల్లి :** తుర్కపల్లి మండల కేంద్రంలో బుధవారం నగర సంకీర్తన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఉదయం శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయం నుండి ప్రారంభమైన నగర సంకీర్తన వీధులను పులకరింపజేసింది.భక్తులు భజన చేస్తూ స్వామి వారిని కీర్తించారు .ఆధ్యాత్మిక వాతావరణం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశికం జగదీష్, మడిగే వెంకటస్వామి, తిప్పారం నాగేష్, కందుకూరి అమర్నాథ్, పాముల జంగయ్య, కందుకూరి వేణు, నాగపురి సాయి, ఆకుల సిద్ధులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను భయభ్రాంతులకు గురి చేస్తున్న బి ఆర్ ఎస్ నాయకులు



**విజేత : తుర్కపల్లి :** తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామంలో ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను బి ఆర్ ఎస్ నాయకులు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని గ్రామ సర్పంచ్ బొంత రాములు అన్నారు ఆయన మాట్లాడుతూ గత నెల 28వ తేదీన గ్రామంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినట్లు ఆ రోజు వరకు దాన్యం కొనుగోలు కేంద్రంలో రెండు రాశులు మాత్రమే ఉన్నాయని, అప్పటినుండి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా నడుస్తుందని, రెండు రోజుల క్రితం బీఆర్ఎస్ నాయకులు దాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతులను అయోమయానికి, ఆగమాగానికి గురిచేస్తూ తప్పు త్రోవ పట్టిస్తున్నారని అన్నారు. బీర్ల ఐలయ్య విమర్శించే స్థాయి బీఆర్ఎస్ నాయకులకు లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జింకల ఎల్లేష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు పెద్దగొల్ల కిష్టయ్య, జూపల్లి తిరుపతి, ఆలేటి శ్రీశైలం, గజం చింటూ, మాడిశెట్టి మహేందర్, వలబోయిన ఆంజనేయులు ,ఆవుల కృష్ణమూర్తి పాల్గొన్నారు

# ఇండ్ల జాబితాను పరిశీలించిన తహసిల్దార్



**విజేత : తుర్కపల్లి :** తుర్కపల్లి మండల కేంద్రంలో బుధవారం ఇండ్ల జాబితాను తాసిల్దార్ రవికుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్యుమరేటర్లకు కేటాయించిన బ్లాకులో ఏ ఒక్క భవనమును వదిలివేయకుండా, పునరావృతం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకొని నెంబర్ రింగును వేయాలని కోరారు. సూపర్వైజర్లు వారికి కేటాయించిన ఎన్యుమరేటర్ల బ్లాక్ లను పరిశీలించమని పంచాయతీ కార్యదర్శులకు సహకరించాలని అన్ని ఇండ్లు సర్వే చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జహంగీర్ పాల్గొన్నారు

# నిరుపేదలకు భోజనం ప్యాకెట్లు అందజేత







**విజేత , ప్రత్తిపాడు ప్రతినిధి:** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు గొల్లపూడి త్రిమూర్తులు నూతన ఎలక్ట్రికల్ బైక్ షోరూం ప్రారంభోత్సవం,కుమారుడు నరేష్,రమా దంపతుల పెళ్లిరోజు సందర్భంగా బుధవారం నిరుపేద వృద్ధులకు,చిన్నారులకు,బిక్షాటన చేసే వారికి సుమారు 50 మందికి ఆహార పొట్లాలను త్రిమూర్తులు కుటుంబ సభ్యులు,బంధువులతో కలిసి వివేకానంద సేవా సమితి సభ్యుల ఆధ్వర్యంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో గొల్లపూడి త్రిమూర్తులు,గొల్లపూడి నరేష్,రమా,నేతి వీరబాబు,నేతి రాము,నాలం సత్తిబాబు,భవాని,వివేకానంద సేవా సమితి సభ్యులు పెండ్యాల రాజు,జుత్తుల శ్రీను,రాజ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# కొంతంగి అగ్నిబాధితులకు అండగా ముద్రగడ గిరిబాబు

### బియ్యం,నిత్యావసర సరుకులు,దుస్తులు పంపిణీ





**విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం,శంఖవరం మండలం కొంతంగి గ్రామంలో ఇటీవల చోటుచేసుకున్న అగ్నిప్రమాద బాధిత కుటుంబాలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ముద్రగడ గిరిబాబు బుధవారం పరామర్శించారు.ప్రమాదంలో తాటాకిళ్లు పూర్తిగా దగ్ధమై సర్వస్వం కోల్పోయిన కుటుంబాల పరిస్థితిని తెలుసుకుని ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు తక్షణ సాయంగా బియ్యం,నిత్యావసర సరుకులు, వంట పాత్రలు,దుప్పట్లు మరియు కుటుంబ సభ్యులకు నూతన దుస్తులను అందజేశారు.బాధితులతో మాట్లాడిన గిరిబాబు,ధైర్యంగా ఉండాలని సూచిస్తూ అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.అగ్నిప్రమాదంలో ఇళ్లు కోల్పోయి కుటుంబాలు రోడ్డున పడటం బాధాకరం.ఇలాంటి కష్టకాలంలో బాధితులను ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత.మీకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి అడపా సోమేశ్,శంఖవరం మండల వైసీపీ అధ్యక్షులు నరాల శ్రీనివాస్,ప్రత్తిపాడు నియోజకవర్గ విద్యార్థి విభాగ అధ్యక్షులు దూడల శివకుమార్,గింజాల కొండబాబు,రత్నాకర్,యువజన విభాగ అధ్యక్షులు సకురు గుర్రాజు,చల్లా గంగా సత్య ప్రసాద్,చొప్పా రాంబాబు తదితర నాయకులు,కార్యకర్తలు మరియు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ కి ధ్యానం సేకరణ పై సమీక్ష చేసే తీరిక లేదా

**ఇసుక క్యారీలపై ఉన్న శ్రద్ధ**

**రైతుల ధాన్యం తరలించడంలో లేదు**

**మాజీ జిల్లా ప్రజాపరిషత్ వైస్ చైర్మన్ సిద్ధం వేణు**

**విజేత ఇల్లంతకుంట :** మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిద్ధం వేణు మాట్లాడుతూ మరో పది రోజుల్లో రోహిణి కార్తె వస్తుందని వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున యుద్ధప్రతిపాదికన ధాన్యం తూకం వేసి మిల్లులకు తరలించాలని డిమాండ్ చేశారు,ధాన్యం ఎక్కడికక్కడే పేరుకుపోయి ఉందని స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చుట్టపు చూపుగా ఇల్లంతకుంట లో నెల రోజుల క్రితం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి ఇటు వైపు తొంగిచూడటం లేదన్నారు. స్థానిక ఎమ్మెల్యేకు రైతుల పట్ల కాస్తంత అయిన జాలి లేదని కొనుగోళ్లు సాగక,లారీలు రాక రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ఎర్రటి ఎండలో అన్నమో రామచంద్ర అంటున్న కూడా ఎమ్మెల్యే కు కనికరం లేదన్నారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ వెంటనే అధికారులతో సమీక్ష నిర్వహించి ధాన్యం కొనుగోళ్లు వేగవంతంగా సాగేలా చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లా కలెక్టర్, ఇతర శాఖల అధికారులు ఇల్లంతకుంట మండలంలోని రైతులను పట్టించుకోకుండా ఉన్నారని,లారీల సమస్య తీర్చి వెంటనే కొనుగోళ్లు పూర్తి చేయాలన్నారు.ప్రభుత్వానికీ ఇసుక క్వారీల నుంచి లారీలతో ఇసుక తరలింపులో ఉన్న శ్రద్ధ రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని మిల్లులకు తఫలించడంలో ఏమాత్రం సోయి లేదన్నారు. ఇసుక క్వారీలను బంద్ చేసి ధాన్యం తరలించాలని డిమాండ్ చేశారు,ఇల్లంతకుంట మండలంలోని రైతులు ధాన్యం, పొద్దుతిరుగుడు,మొక్కజొన్నలు కొనుగోలు చేసి తరలించాలని ధర్నాలు చేస్తున్నారని,అయినప్పటికీ స్థానిక ఎమ్మెల్యే, అధికారులకు చలనం లేదన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి రెండు లారీలు పంపించి కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షుడు చేరుకుపెల్లి రాజిరెడ్డి, ఉపసర్పంచుల ఫోరమ్ మండల మాజీ అధ్యక్షుడు ఎండి.సాదుల్, ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ ఎంద్ర చందన్, రవిందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి,చేరుకుపెల్లి ఇంద్రసేనారెడ్డి తోట తిరుపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# అటెన్షన్ ప్లీజ్.. గుళ్లకు వెళ్లే ప్రయాణికులుకు ముఖ్య గమనిక.. ట్రైన్‌లో వీటిని అస్సలు తీసుకెళ్లొద్దు!




సుదూర ప్రయాణాలకు తక్కువ ఖర్చుతో ప్రయాణించాలంటే రైల్వేలు ఉత్తమ మార్గం. ప్రపంచంలోనే అతిపెద్ద రైల్వే నెట్‌వర్క్ అయిన భారతీయ రైల్వేలో నిత్యం అనేకమంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. భక్తుల రద్దీ, భద్రతా దృష్ట్యా రైల్వేశాఖ నిత్యం కొత్త రూల్స్‌ను అందుబాటులోకి తెస్తుంటుంది. కానీ చాలా మంది ప్రయాణికులకు ఇవి తెలియక.. రూల్స్ అతిక్రమించి ఫైన్ కట్టడం, లేదా జైలు శిక్షను అనుభవిస్తున్నారు. భారతీయ రైల్వేలో నిత్యం లక్షల మంది ప్రజలకు ప్రయాణాలు సాగిస్తున్నారు. రైళ్లో ప్రయాణించే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతంది. ఈ నేపథ్యంలో ప్రయాణికుల భద్రతా దృష్ట్యా రైల్వేశాఖ అనేక మార్పులు తీసుకొస్తుంది. అందులో భాగంగానే కొన్ని కొత్త నియమాలను కూడా జోడిస్తుంది. వీటి గురించి తెలియక చాలా మంది.. రూల్స్‌ను అతిక్రమించి.. జైలు పాలు అవుతున్నారు. కాబట్టి తాజాగా ట్రైన్‌లో ప్రయాణించేప్పుడు తీసుకెళ్లకూడని వస్తువుల్లో మరి కొన్నింటిని యాడ్ చేసింది. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం. చాలా మంది ప్రయాణీకులకు స్టవ్‌లు, గ్యాస్ సిలిండర్లు, మండే రసాయనాలు, పటాకులు, గ్రీజు, పేలుడు పదార్థాలు వంటి వస్తువులు రైళ్లలో నిషేధించబడ్డాయని తెలుసు. కానీ మన తినే వస్తువుల్లో కూడా కొన్నింటి ట్రైన్‌లో తీసుకెళ్లడం నిషేదమని మీకు తెలుసా?.. అవును ట్రైన్ జర్నీలో ఎండిన కొబ్బరి కాయలను తీసుకెళ్లడాన్ని రైల్వేశాఖ నిషేదించంది. ఎందుకంటే దీని బయటి పొర గరుకుగా ఉండి, ఏదైనా ప్రమాదం జరిగితే త్వరగా మండే స్వభావాన్ని కలిగి ఉంటుంది కాబట్టి రైల్వే చట్టంలోని సెక్షన్ 164, 165 ప్రకారం ఈ ఎండు కొబ్బరిని ప్రమాదకరమైన వస్తువుల జాబితాలో చేర్చారు. ఈ రైల్వేశాఖ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ఎండు కొబ్బరి కాయలను ట్రైన్‌తో తీసుకెళ్తే వాళ్లు భారీ జరిమానా లేదా జైలు శిక్షను ఎదుర్కోవలసి ఉంటుంది. రైల్వే చట్టంలోని సెక్షన్ 164 ప్రకారం, అనుమతి లేకుండా మండే లేదా ప్రమాదకరమైన వస్తువులను తీసుకెళ్తే రూ. 1,000 నుండి రూ. 5,000 వరకు జరిమానా విధించవచ్చు. కొన్నిసార్లు 3 ఏళ్లవరకు జైలు శిక్ష కూడా విధించవచ్చు. అయితే ఎక్కడికైనా తీర్థయాత్రలకు వెళ్లే భక్తులు.. మతపరమైన ప్రయోజనాల కోసం తమ పూజ సామాగ్రిలో భాగంగా ఒకటి లేదా రెండు కొబ్బరికాయలను తీసుకెళ్లవచ్చు. కానీ పెద్ద మొత్తం వాటిని తీసుకెళ్తే మీరు జరిమానా తప్పదు. అలాగే రైల్వే చట్టం, 1898 ప్రకారం, రైళ్లలో మద్యం సేవించడం లేదా మాదకద్రవ్యాల ప్రభావంతో ప్రయాణించడం ఖచ్చితంగా నిషేధించబడింది. హైడ్రోక్లోరిక్ యాసిడ్, టాయిలెట్ క్లీనింగ్ యాసిడ్, గడ్డి, ఎండిన ఆకులు, వ్యర్థ కాగితాల కట్టలు, నూనె, గ్రీజు, ఇతర మండే లేదా ప్రమాదకరమైన పదార్థాలు వంటి ప్రమాదకర రసాయనాలను కూడా ట్రైన్‌లో తీసుకెళ్లకూడదు.

# బ్లాక్ ఫ్రైడే సేల్స్.. హోటళ్ల బుకింగ్‌పై భారీ తగ్గింపు!



ఈ బుకింగ్స్‌లో నిబంధనలను తప్పకుండా పాటించాలి. ప్రీపెయిడ్ చెల్లింపులు, ఆఫర్‌ల పట్ల జాగ్రత్త వహించండి. బ్లాక్‌అవుట్ తేదీలు చాలా ఉంటాయని గుర్తించుకోండి. ప్రారంభ రేట్లు తరచుగా వారం మధ్యలో లేదా ఆఫ్‌సీజన్ ప్రయాణానికి వర్తిస్తాయని తెలుసుకోండి. పొదుపు.. బ్లాక్ ఫ్రైడే సేల్ సమయంలో హోటళ్లపై డిస్కౌంట్లు అందుబాటులో ఉన్నాయి. ఇది హోటల్ గదులు, విమానాలు, ప్యాకేజీల కోసం బుకింగ్ చేసుకోవడానికి మంచి సమయం. ముఖ్యంగా రాడిసన్ హోటల్స్ వంటి బ్రాండ్‌లు, ఎక్స్‌పీడియా వంటి ప్లాట్‌ఫారమ్‌లు ఆఫర్లను అందిస్తున్నాయి. ఈ ఆఫర్లు త్వరగా ముగిసిపోతాయి. అందుకే త్వరగా బుక్ చేసుకోవడం మంచిది. ఈ బ్లాక్ ఫ్రైడే అమ్మకాలు తరచుగా నవంబర్ ప్రారంభంలో ప్రారంభమవుతాయి. డిసెంబర్ మధ్యకాలం వరకు ఉంటాయి. ఇది ప్రయాణికులు తమ 2026 ప్రణాళికల గురించి ఆలోచించడానికి సమయం ఇస్తుంది. రాబోయే వారాల్లో దుకాణదారులు హిల్టన్ వంటి ప్రధాన బ్రాండ్ల నుండి మ్యూజియం నుంచి హోటల్స్ వరకు అనేక రకాల హోటల్స్ అందుబాటులో ఉంటాయి. మారియట్ బోన్‌వోయ్ సేల్ దాని యాప్ ద్వారా బుక్ చేసుకునే ప్రయాణికులకు అత్యధిక డిస్కౌంట్‌లను అందిస్తుంది. ఈ బుకింగ్‌పై 25% తగ్గింపును అందిస్తుంది. వసతిపై 40% వరకు తగ్గింపును కూడా అందిస్తోంది. అంటు మీరు ఎక్కడైన ట్రావెల్ చేసినప్పుడు హోటల్ గదులను తక్కువ ధరల్లోనే బుక్ చేసుకోవచ్చు. ట్రావెల్ ఏజెన్సీ నెట్‌వర్క్ ఎన్వాయ్జ్ సగం తగ్గింపుతో ట్రిప్‌లను అందిస్తుందని న్యూస్ సర్వీస్ నివేదించింది. అయితే ఈ బుకింగ్స్‌లో నిబంధనలను తప్పకుండా పాటించాలి. ప్రీపెయిడ్ చెల్లింపులు, ఆఫర్‌ల పట్ల జాగ్రత్త వహించండి. బ్లాక్‌అవుట్ తేదీలు చాలా ఉంటాయని గుర్తించుకోండి. ప్రారంభ రేట్లు తరచుగా వారం మధ్యలో లేదా ఆఫ్‌సీజన్ ప్రయాణానికి వర్తిస్తాయని తెలుసుకోండి. పొదుపు, సౌకర్యవంతమైన ప్రయాణికులకు ఈ సంవత్సరం డీల్స్ చాలా విలువైనది, డిస్కౌంట్ లగ్జరీ వెకేషన్లు, సాహసయాత్ర క్రూయిజ్‌ల నుండి రాత్రికి 100 కంటే తక్కువ ధర ఉన్న హోటళ్ల వరకు అందుబాటులో ఉంటాయి. కంపెనీలు 2026 సంవత్సరాన్ని ఆకర్షణీయమైన బ్లాక్ ఫ్రైడే ప్రోత్సాహకాలతో ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. పెనిన్సులా హోటల్స్ తన 12 లగ్జరీ ప్రాపర్టీలలో గ్లోబల్ సేల్‌ను నిర్వహించడం ఇదే మొదటి సంవత్సరం. నవంబర్ 27 నుండి డిసెంబర్ 3 వరకు బుక్ చేసుకునే అతిథులకు డిసెంబర్ 1 నుండి మార్చి 31 వరకు బసపై 20% తగ్గింపు లభిస్తుంది. పెనిన్సులా హాంకాంగ్‌లో ప్రీసేల్ రేట్లు దాదాపు 590 నుండి ప్రారంభమవుతాయి.

# సేంద్రీయ వ్యవసాయం నుండి సౌరశక్తి వరకు..

# పతంజలి పర్యావరణాన్ని ఎలా కాపాడుతోంది?




పతంజలి ఆయుర్వేద్ సంస్థ సేంద్రీయ వ్యవసాయం, సౌరశక్తి, వ్యర్థాల నిర్వహణ ద్వారా పర్యావరణ పరిరక్షణకు చురుకుగా పనిచేస్తోందని పతంజలి ఆయుర్వేద్ పేర్కొంది. సేంద్రీయ ఎరువులను అభివృద్ధి చేయడం, సౌరశక్తిని ప్రోత్సహించడం, వ్యర్థాలను కంపోస్ట్ చేయడంలో కంపెనీ చురుకుగా పాల్గొంటుంది. పతంజలి ఆయుర్వేద్ తన పర్యావరణ కార్యక్రమాల ద్వారా పర్యావరణ పరిరక్షణకు గణనీయమైన కృషి చేస్తోందని పేర్కొంది. స్వామి రామ్‌దేవ్ నాయకత్వంలో కంపెనీ ఆయుర్వేద ఉత్పత్తులను ప్రోత్సహించడమే కాకుండా స్థిరమైన వ్యవసాయం, పునరుత్పాదక శక్తి, వ్యర్థాల నిర్వహణ వంటి రంగాలలో అనేక కొత్త చర్యలు తీసుకుందని పతంజలి పేర్కొంది. ఈ కార్యక్రమాలు పర్యావరణంపై సానుకూల ప్రభావాన్ని చూపడం, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్ధారించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి.

**సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం:**

సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి పతంజలి కంపెనీ అనేక చర్యలు తీసుకుందని చెప్పారు. పతంజలి ఆర్గానిక్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ద్వారా కంపెనీ రసాయన ఎరువులపై ఆధారపడటాన్ని తగ్గించే సేంద్రీయ ఎరువులు, సేంద్రీయ పురుగుమందులను అభివృద్ధి చేసింది. ఈ ఉత్పత్తులు నేల సారాన్ని మెరుగుపరుస్తాయి. పంట నాణ్యతను పెంచుతాయి. ఎనిమిది రాష్ట్రాలలో 8,413 మంది రైతులకు శిక్షణ ఇచ్చింది. వారికి సేంద్రీయ వ్యవసాయాన్ని స్వీకరించడంలో సహాయపడింది. ఇది నేల, నీరు, వాయు కాలుష్యాన్ని తగ్గించింది. అలాగే జీవవైవిధ్యాన్ని కూడా ప్రోత్సహించింది.

**సౌరశక్తిలో కూడా పని చేయండి:**

పతంజలి సౌరశక్తి రంగంలో కూడా చురుగ్గా ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో స్వచ్ఛమైన శక్తిని ప్రోత్సహించడం ద్వారా సౌరశక్తి, ఇన్వర్టర్లు, బ్యాటరీలు వంటి ఉత్పత్తులను తమ కంపెనీ మరింత సరసమైనదిగా చేసిందని పతంజలి పేర్కొంది. ప్రతి గ్రామం, పట్టణంలో 'పతంజలి ఎనర్జీ సెంటర్లను' స్థాపించడం ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ఇది కార్బన్ ఉద్గారాలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఈ చొరవ పర్యావరణానికి ప్రయోజనం చేకూర్చడమే కాకుండా గ్రామీణ వర్గాలకు సరసమైన విద్యుత్తును కూడా అందిస్తుంది.

**వ్యర్థాల నిర్వహణలో ఆవిష్కరణలు:**

పతంజలి విశ్వవిద్యాలయం పొడి వ్యర్థాలను కంపోస్ట్‌గా మార్చడం మరియు ఆవు పేడ నుండి యాగ పదార్థాలను తయారు చేయడం అనే ప్రత్యేకమైన వ్యర్థాల నిర్వహణ కార్యక్రమాన్ని ప్రారంభించిందని పతంజలి పేర్కొంది. ఇది పురాతన జ్ఞానం మరియు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం యొక్క ప్రత్యేకమైన మిశ్రమం, ఇది వ్యర్థాలను తగ్గించడానికి మరియు స్థిరమైన పదార్థాలను సృష్టించడంలో సహాయపడుతుంది. ఈ చొరవ పర్యావరణాన్ని శుభ్రంగా ఉంచడమే కాకుండా సాంస్కృతిక విలువలను కూడా ప్రోత్సహిస్తుంది. నీటి సంరక్షణ, చెట్ల పెంపకం వంటి కార్యక్రమాలకు కూడా తమ కంపెనీ ప్రాధాన్యత ఇచ్చిందని పతంజలి తెలిపింది. నీటిని ఆదా చేసే సాంకేతికతలను కంపెనీ స్వీకరించి, పెద్ద ఎత్తున చెట్ల పెంపకం ప్రచారాలను ప్రారంభించింది. పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడానికి, వాతావరణ మార్పులను ఎదుర్కోవడానికి ఈ చర్యలు చాలా కీలకమైనవి.

# ఆదాయపు పన్ను శాఖలో ఈ 7 రకాల నోటీసుల గురించి మీకు తెలుసా?




ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు చేసిన తర్వాత ప్రజలు తరచుగా ఆదాయపు పన్ను శాఖ నుండి నోటీసులు అందుకుంటారు. ఆదాయపు పన్ను శాఖ వివిధ కారణాల వల్ల ఏడు రకాల నోటీసులను పంపవచ్చు. ఈ నోటీసులు వేర్వేరు..

ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు చేసిన తర్వాత ప్రజలు తరచుగా ఆదాయపు పన్ను శాఖ నుండి నోటీసులు అందుకుంటారు. ఆదాయపు పన్ను శాఖ వివిధ కారణాల వల్ల ఏడు రకాల నోటీసులను పంపవచ్చు. ఈ నోటీసులు వేర్వేరు విభాగాల కింద జారీ చేస్తుంటుంది. ప్రతి నోటీసుకు ప్రతిస్పందించడానికి నిర్దిష్ట గడువు ఉంటుంది. మీరు ఉద్యోగం చేస్తుంటే లేదా మొదటిసారి మీ %×ు=% దాఖలు చేస్తుంటే ఈ నోటీసులను అర్థం చేసుకోవడం మీకు చాలా ముఖ్యం. ఏడు రకాల ఆదాయపు పన్ను నోటీసుల గురించి తెలుసుకుందాం.

**1. సెక్షన్ 143(1) ప్రాసెసింగ్ తర్వాత నోటీసు:**

మీ విజయవంతంగా ప్రాసెస్ చేయబడిన తర్వాత ఈ నోటీసు జారీ చేస్తారు. ఇది మీ పన్ను లెక్కలు సరిగ్గా ఉన్నాయో లేదో మీకు తెలియజేస్తుంది. ఏవైనా అసమతుల్యతలను తనిఖీ చేస్తుంది. ఏవైనా లోపాలు కనిపిస్తే వాటిని సరిదిద్దమని మిమ్మల్ని అడుగుతారు. ఈ నోటీసుకు ప్రతిస్పందించడానికి మీకు 30 రోజుల సమయం ఉంది.

**2. సెక్షన్ 139(9) లోపభూయిష్టంగా ఐటీఆర్ నోటీసు:**

మీ ఐటీఆర్ అసంపూర్ణ సమాచారంతో దాఖలు చేస్తే లేదా తప్పు ఫారమ్‌ను ఎంచుకుంటే ఈ నోటీసు జారీ చేస్తారు. ఈ నోటీసుకు ప్రతిస్పందించడానికి మీకు 15 రోజుల సమయం ఉంది.

**3. సెక్షన్ 142(1) ఐటీఆర్ దాఖలు చేయనందుకు నోటీసు:**

మీకు పన్ను విధించదగిన ఆదాయం ఉంది. మీ ఐటీఆర్ దాఖలు చేయకపోతే మీకు ఈ నోటీసు అందవచ్చు. పన్ను విధించదగిన ఆదాయం ఉన్నప్పటికీ మీరు మీ రిటర్న్‌ను ఎందుకు దాఖలు చేయలేదని నోటీసు ద్వారా అడుగుతుంది. మీకు ప్రతిస్పందించడానికి 15 రోజుల సమయం ఉంటుంది.

**4. సెక్షన్ 143(2) ఐటీఆర్ పరిశీలనకు నోటీసు:**

ఆదాయపు పన్ను శాఖ మీ ఐటీఆర్‌ను పరిశీలించాలనుకుంటే ఈ నోటీసు పంపబడుతుంది. ఇది మీ క్లెయిమ్‌లు, తగ్గింపులు మరియు పత్రాలను అడగవచ్చు. ఈ నోటీసుకు ప్రతిస్పందించడానికి దాదాపు 15 రోజుల సమయం పడుతుంది.

**5. సెక్షన్ 148 తప్పిపోయిన ఆదాయంపై నోటీసు:**

పన్ను చెల్లింపుదారుడి ఆదాయం తక్కువగా అంచనా వేయబడిందని లేదా అంచనా నుండి తప్పించుకున్నారని నమ్మడానికి అసెస్సింగ్ అధికారికి చెల్లుబాటు అయ్యే కారణాలు ఉంటే ఈ నోటీసు అందజేస్తుంది. మీరు అసలు అంచనాలో మీ ఆదాయం మొత్తాన్ని లేదా కొంత భాగాన్ని వెల్లడించకపోతే జారీ అవుతుంది. గతంలో దాఖలు చేసిన రిటర్నులలో లోపం ఉంటే జారీ చేస్తారు. ప్రతిస్పందించడానికి మీకు 30 రోజుల సమయం ఉంటుంది.

**6. సెక్షన్ 245 చెల్లించని పన్నుల వాపసు, సర్దుబాట్లు:**

మీ పన్ను వాపసు మీ మునుపటి పన్ను బకాయిలకు సర్దుబాటు చేయకపోతే ఈ నోటీసు పంపుతుంది. ఈ నోటీసుకు ప్రతిస్పందించడానికి మీకు 30 రోజులు కూడా ఉన్నాయి.

**7. సెక్షన్ 154 ఐటీఆర్‌లో లోపాల నోటీసు:**

ఐటీఆర్ ప్రాసెస్ చేసిన తర్వాత ఏదైనా లోపం గుర్తిస్తే సెక్షన్ 154 కింద నోటీసు పంపుతుంది. ఐటీఆర్ దాఖలు చేసిన నాలుగు సంవత్సరాలలోపు ఈ నోటీసు జారీ అవుతుంది.



# ప్రపంచంలోనే అత్యంత చౌకైన మద్యం ఇదే! ధరెంతో తెలిస్తే.. తాగకుండానే కిక్కు ఎక్కేస్తుంది!

మద్యం ధరలు పెరిగితే వినియోగదారులు ఆందోళన చెందుతారు, కానీ రూ.35కే మద్యం లభించే చోటుందని తెలిస్తే ఆశ్చర్యపోతారు. ప్రపంచంలోనే అత్యంత చౌకైన మద్యం వియత్నాంలో దొరుకుతుంది. అక్కడ కేవలం 35 రూపాయలకే మద్యం పొందవచ్చు. ఉక్రెయిన్, జాంబియా వంటి దేశాల్లో కూడా తక్కువ ధరలకే మద్యం అందుబాటులో ఉంది. నిత్యం వినియోగించే వస్తువుల ధరలు పెరిగితే అవి వాడేవారు ఆందోళన చెందుతారు, ఎందుకిలా పెంచుతున్నారంటూ ప్రభుత్వాలను ప్రశ్నిస్తారు. కానీ, ఒక్క మద్యం వినియోగదారులు మాత్రం పాపం ఎంత ధర పెరిగినా ఎలాంటి కంప్లైయింట్ చేయరు. అయితే ప్రస్తుతం మద్యం ధరలు మరీ ఎక్కువగా ఉన్నాయి. గతంలో ఫుల్లు తాగే వారు.. అధిక ధరలతో ఇప్పుడు హాఫ్‌తోనే సరిపెట్టుకుంటున్నారు. లేదా గతంలో కాస్ట్లీ మద్యం తాగిన వారు ఇప్పుడు కాస్త తక్కువ రేటు మందు తాగుతున్నారు. అలాంటి వారందరికీ ఒక సూపర్ న్యూస్ ఏంటంటే.. ఒక చోట మద్యం కేవలం రూ.35లకే లభిస్తుంది. ప్రపంచంలో అత్యంత చౌకైన మద్యం ఇదే. వియత్నాం దేశంలో ఈ చౌకైన మద్యం లభిస్తుంది. వియత్నాంలో ప్రపంచంలోనే అత్యంత చౌకైన మద్యం ఉంది, దీని ధర కేవలం 35 రూపాయలు. వియత్నాం తర్వాత అత్యంత చౌకైన ఆల్కహాల్ ఉక్రెయిన్‌లో లభిస్తుంది. ఉక్రెయిన్‌లో కేవలం 45 రూపాయలకే మద్యం దొరుకుతుంది. అదేవిధంగా ఆఫ్రికన్ దేశమైన జాంబియాలో కూడా చౌకైన ఆల్కహాల్ అందుబాటులో ఉంది, ఇక్కడ ఒక బాటిల్ ధర దాదాపు 75 రూపాయలు.

# జీలకర్ర నీళ్లు తాగితే అధిక బరువు సమస్యకు చెక్ పెట్టేయొచ్చని తెలుసా?



భారత్‌లో ప్రస్తుతం ప్రతి నలుగురిలో ఒకరు అధిక బరువు బారిన పడుతున్నారు. డేటా ప్రకారం, భవిష్యత్తులో 27 కోట్ల మంది భారతీయులు ఊబకాయం బారిన పడే అవకాశం ఉంది. జంక్ ఫుడ్, ఒత్తిడి, కదలిక లేని జీవితం, స్క్రీన్ టైమ్ పెరగడం.. ఇవే ప్రధాన .. భారత్‌లో ప్రస్తుతం ప్రతి నలుగురిలో ఒకరు అధిక బరువు బారిన పడుతున్నారు. %ఔను% డేటా ప్రకారం, భవిష్యత్తులో 27 కోట్ల మంది భారతీయులు ఊబకాయం బారిన పడే అవకాశం ఉంది. జంక్ ఫుడ్, ఒత్తిడి, కదలిక లేని జీవితం, స్క్రీన్ టైమ్ పెరగడం.. ఇవే ప్రధాన కారణాలు. దీంతో డయాబెటిస్, గుండె జబ్బులు, ఒత్తిడి, జాయింట్ పెయిన్స్ వంటివి 30 ఏళ్లలోపే వస్తున్నాయి. అధిక బరువు సమస్యను తగ్గించుకోవడానికి జీలకర్ర బాగా పనిచేస్తుందని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. బరువు నియంత్రణలో జీలకర్ర వాటర్? పాత్ర ఎలా ఉంటుందో తెలుసుకుందాం.. జీలకర్ర నీళ్లను రోజూ తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఇది మెటబాలిజాన్ని యాక్టివేట్ చేస్తూ, వెయిట్ లాస్ జర్నీని సపోర్ట్ చేస్తుంది. జీలకర్ర వాటర్ హెల్తీ డైట్, ఎక్సర్‌సైజ్‌తో కలిపినప్పుడే ఎఫెక్టివ్?గా పనిచేస్తుంది. దీనిలోని యాంటీఆక్సిడెంట్స్ కొలెస్ట్రాల్‌ను కంట్రోల్ చేస్తాయి, బ్లడ్ షుగర్‌ను స్థిరంగా ఉంచుతాయి, డైజెస్టిషన్‌ను ఇంప్రూవ్ చేస్తాయి. ఫలితంగా, మెటబాలిక్ హెల్త్ మెరుగుపడి, క్యాలరీ బర్నింగ్ పెరుగుతుంది. లో-క్యాలరీ మీల్స్‌లో ఫ్లేవర్ యాడ్ చేసి, కడుపు నిండిన ఫీల్ రావడానికి సహాయపడుతుంది.

**ఎలా చేయాలి..**

1-2 టీస్పూన్ల హోల్ జీలకర్రను 1-2 కప్స్ (250-500 మి.లీ.) నీళ్లు పోసి రూమ్ టెంపరేచర్ వాటర్‌లో 8-10 గంటలు నానబెట్టాలి. ఉదయాన్నే 5-10 నిమిషాలు మరిగించి ఆ నీటిని వడగట్టాలి. ఈ జీలకర్ర నీళ్లను గోరువెచ్చగా ఉండగా తాగితే మంచి ఫలితం ఉంటుంది. రెండు చుక్కల నిమ్మరసం జోడించుకుంటే మరింత ప్రయోజనకరంగా ఉంది. పరగడపునే రోజుకు 1-2 గ్లాసుల జీలకర్ర నీళ్లు తాగితే మెటబాలిజం మెరుగవుతుంది. జీలకర్ర వాటర్ అధిక బరువు తగ్గించుకోవడానికి మ్యాజిక్ డ్రింక్ కాదు, కానీ శాస్త్రీయంగా దీనివల్ల మంచి ఫలితం ఉంటుందని నిరూపితమైంది. దీనిలోని థైమోక్వినోన్, యాంటీఆక్సిడెంట్స్ జీర్ణక్రియను వేగవంతం చేస్తాయి, మెటబాలిజాన్ని బూస్ట్ చేస్తాయి. ఉదయం ఖాళీ కడుపున ఒక గ్లాసు వెచ్చని జీలకర్ర వాటర్ తాగితే రోజంతా క్యాలరీ బర్నింగ్ రేటు పెరుగుతుంది. భోజనానికి 20-30 నిమిషాల ముందు తాగితే ఆకలి నియంత్రణలో ఉంటుంది, ఎక్కువ తినే అలవాటు తగ్గుతుంది. ఇది బ్లడ్ షుగర్‌ను స్థిరంగా ఉంచి, ఇన్సులిన్ రెసిస్టెన్స్‌ను తగ్గిస్తుంది. రోజుకు 1-2 గ్లాసుల జీలకర్ర నీళ్లు, ఆరోగ్యకరమైన ఆహారంతో పాటు రోజూ 30 నిమిషాల వ్యాయామం చేస్తే మంచి ఫలితాలు కచ్చితంగా కనిపిస్తాయి. మీరూ ఓసారి ట్రై చేసి చూడండి!

# బెల్లం, చక్కెర.. ఈ రెండింటిలో ఏది పిల్లలకు మంచిదో తెలుసా?




శీతాకాలంలో పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. వారికి ఎలాంటి ఆహారం ఇవ్వాలి? ఏది మంచిది? అనే విషయంలో తల్లిదండ్రులు ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటూ ఉంటారు. చాలా మంది తల్లిదండ్రులకు తమ పిల్లలకు బెల్లం లేదా చక్కెర ఈ రెండింటిలో ఏది ఇవ్వాలి అనే విషయంలో పలు సందేహాలు లేవనెత్తుతుంటారు.. తాకాలంలో పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. వారికి ఎలాంటి ఆహారం ఇవ్వాలి? ఏది మంచిది? అనే విషయంలో తల్లిదండ్రులు ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటూ ఉంటారు. చాలా మంది తల్లిదండ్రులకు తమ పిల్లలకు బెల్లం లేదా చక్కెర ఈ రెండింటిలో ఏది ఇవ్వాలి అనే విషయంలో పలు సందేహాలు లేవనెత్తుతుంటారు. మరికొందరు తల్లిదండ్రులు ఈ విషయంలో సరైన అవగాహన లేకపోవడం వల్ల పిల్లలకు అధిక చక్కెర కలిగిన ఆహారాలు ఇస్తుంటారు. కానీ ఇది చాలా ప్రమాదకరం. కాబట్టి చిన్న పిల్లలకు బెల్లం లేదా చక్కెర ఈ రెండింటిలో ఏది మంచిది? ఎన్ని సంవత్సరాల తర్వాత పిల్లలు తీపి ఆహారాలు తినడానికి అనుమతించాలి. దీని గురించి నిపుణులు ఏం చెబుతున్నారో ఇక్కడ తెలుసుకుందాం.. రెండు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు బెల్లం, చక్కెర వంటి తీపి పదార్థాలు ఇవ్వకూడదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఆ తర్వాత, అంటే రెండు సంవత్సరాల వయస్సు తర్వాత పిల్లలకు బెల్లం ఇవ్వవచ్చు. కానీ దాని పరిమాణం చాలా తక్కువగా ఉండాలి. చక్కెరతో పోలిస్తే బెల్లం పిల్లలకు ఇవ్వడం ఆరోగ్యానికి మంచిదే. కానీ దానిని తక్కువ పరిమాణంలో మాత్రమే ఇవ్వాలి. బెల్లంలో ఇనుము, మెగ్నీషియం వంటి ఖనిజాలు అధికంగా ఉంటాయి. ఇవి పిల్లల ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయని ఆయన అన్నారు.

**బెల్లం తినడం వల్ల కలిగే ప్రభావాలు ఇవే..**

బెల్లం రుచికి చాలా తియ్యగా ఉంటుంది. ఇది పిల్లలకు అకస్మాత్తుగా శక్తిని ఇస్తుంది. కానీ తరువాత వారు అలసిపోయినట్లు, నీరసంగా మారుతారు. బెల్లం చక్కెర మాదిరిగానే అధిక తీపి కలిగిన పదార్థం. కాబట్టి పిల్లలు పళ్ళు తోముకోకుండా బెల్లం తినకూడదు. అలాగే బెల్లంతో తయారు చేసిన స్వీట్లను కూడా వారికి ఇవ్వకూడదు. ఇది వారి దంతాలపై ప్రభావం చూపుతుంది. దంత క్షయం ప్రమాదాన్ని పెంచుతుంది. బెల్లం ఎక్కువగా తినడం వల్ల శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది. ఇది గ్యాస్, మలబద్ధకం, కడుపు నొప్పికి కూడా కారణమవుతుంది. పిల్లలు ఎక్కువగా బెల్లం తీసుకుంటే, అది కాలక్రమేణా వారి ఇన్సులిన్ సెన్సిటివిటీని ప్రభావితం చేస్తుంది. వారికి డయాబెటిస్ వచ్చే ప్రమాదాన్ని పెంచుతుంది.

# రోజూ 2 పచ్చి వెల్లుల్లి తింటే.. నూరేళ్ల ఆయుష్షు మీ సొంతం!



వెల్లుల్లి లేకుండా ఏ వంటకం కూడా పూర్తి కాదు. ఆహారంలో వెల్లుల్లిని జోడించడం వల్ల వంటకాలకు ప్రత్యేక రుచి వస్తుంది. వెల్లుల్లి తినడం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఆహారంలో వెల్లుల్లి తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తొలగిపోతాయి. ముఖ్యంగా పచ్చి వెల్లుల్లి రెబ్బలు తినడం వల్ల.. వెల్లుల్లి లేకుండా ఏ వంటకం కూడా పూర్తి కాదు. ఆహారంలో వెల్లుల్లిని జోడించడం వల్ల వంటకాలకు ప్రత్యేక రుచి వస్తుంది. వెల్లుల్లి తినడం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఆహారంలో వెల్లుల్లి తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తొలగిపోతాయి. ముఖ్యంగా పచ్చి వెల్లుల్లి రెబ్బలు తినడం వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలకు చెక్ పెట్టవచ్చు. ఇది శరీరంపై చికిత్సా ప్రభావాలను కూడా అందిస్తుంది. వెల్లుల్లిని ఎల్లప్పుడూ వంటకాల్లో ఉపయోగించడమేకాదు.. మీకు ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే వెల్లుల్లిని పచ్చిగా కూడా తినవచ్చు ప్రతిరోజూ ఉదయం పూట ఖాళీ కడుపుతో పచ్చి వెల్లుల్లి తినడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. పచ్చి వెల్లుల్లి తినడం వల్ల గొప్ప డయాబెటిస్ రోగులకు మేలు జరుగుతుంది. ఒంట్లో చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. దీనితో పాటు పచ్చి వెల్లుల్లి తినడం వల్ల రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. మీరు ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలనుకుంటే ప్రతిరోజూ పచ్చి వెల్లుల్లి రెబ్బలు రెండు తినడం మంచిది.

# మెడ చుట్టూ నలుపును సులువుగా వదిలించే ఇంటిటిప్స్ ఇవిగో..!



కొంతమంది మెడపై నల్ల మచ్చలను వదిలించుకోవడానికి ఖరీదైన చికిత్సలు, ఉత్పత్తులను ఆశ్రయిస్తారు. కానీ మెడ చుట్టూ ఉన్న నల్ల మచ్చలను వదిలించుకోవడానికి వీటిలో ఏవీ అవసరం లేదు. నిజానికి కొంతమందికి ముఖం తెల్లగా ఉన్నప్పటికీ మెడ భాగం మాత్రం నల్లగా ఉంటుంది.. చాలా మంది ముఖం మీద చూపినంత శ్రద్ధ మెడ సంరక్షణపై చూపరు. కొంతమంది ఈ నల్ల మచ్చలను వదిలించుకోవడానికి ఖరీదైన చికిత్సలు, ఉత్పత్తులను ఆశ్రయిస్తారు. కానీ మెడ చుట్టూ ఉన్న ఈ నల్ల మచ్చలను వదిలించుకోవడానికి వీటిలో ఏవీ అవసరం లేదు. నిజానికి కొంతమందికి ముఖం తెల్లగా ఉన్నప్పటికీ మెడ భాగం మాత్రం నల్లగా ఉంటుంది. సూర్యరశ్మికి గురికావడం, హార్మోన్ల మార్పులు, మృత చర్మ కణాలు పేరుకుపోవడం దీనికి ప్రధాన కారణాలు. ఈ ఇంటి నివారణల సహాయంతో ఈ సమస్యను సులభంగా పరిష్కరించవచ్చు.

**మెడ చుట్టూ ఉన్న నల్లటి మచ్చలను తొలగించడంలో ఉపయోగపడే ఇంటి చిట్కాలు**

**నిమ్మకాయ, పసుపు పేస్ట్**

నిమ్మకాయలో బ్లీచింగ్, ఎక్స్‌ఫోలియేటింగ్ ఏజెంట్లు ఉంటాయి. ఇవి నల్ల మచ్చలను తొలగించడంలో, చనిపోయిన చర్మ కణాలను తొలగించడంలో సహాయపడతాయి. పసుపులో మెలనిన్ ఉత్పత్తిని నిరోధించే, చర్మం కాంతివంతంగా ఉండేలా చేసే లక్షణాలు ఉన్నాయి. కాబట్టి పసుపులో కొన్ని చుక్కల నిమ్మకాయ రసాన్ని కలిపి పేస్ట్ లా చేసుకోవాలి. మెడ చుట్టూ ఉన్న నల్ల మచ్చలపై అప్లై చేసి కొన్ని నిమిషాలు అలాగే ఉంచాలి. అది ఆరిన తర్వాత దానిని సున్నితంగా రుద్ది గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా తరచూ చేస్తుంటే మంచి ఫలితం ఉంటుంది.

**కాఫీ, టమోటా పేస్ట్**

కాఫీ, టమోటా పేస్ట్ మెడ మీద అప్లై చేయడం నల్ల మచ్చలను తొలగించడంలో సహాయపడుతుంది. కాఫీలో చనిపోయిన చర్మ కణాలను తొలగించే ఎక్స్‌ఫోలియేటింగ్ లక్షణాలు ఉన్నాయి. దానిలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, కెఫిన్ రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. టమోటాలలో లైకోపీన్ ఉంటుంది. ఇది మెలనిన్ వర్ణద్రవ్యాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. కాబట్టి కాఫీ పౌడర్‌ను టమోటా రసంతో కలిపి పేస్ట్ లా చేసి మెడపై అప్లై చేసి 15 నిమిషాల తర్వాత నీటితో శుభ్రం చేసుకుంటే ఫలితం ఉంటుంది.

**శనగ పిండి, పెరుగు పేస్ట్**

శనగ పిండి నల్ల మచ్చలను తగ్గించడంలో, చనిపోయిన చర్మ కణాలను తొలగించడంలో సహాయపడుతుంది. ఇది చర్మంలోని అన్ని మలినాలను శుభ్రపరుస్తుంది. చర్మాన్ని మృదువుగా, ప్రకాశవంతంగా చేస్తుంది. ఒక గిన్నెలో 2 టీస్పూన్ల శనగ పిండిని తీసుకొని పెరుగుతో కలపాలి. మెడపై అప్లై చేసి 15 నిమిషాలు అలాగే ఉంచాలి. అది ఆరిన తర్వాత దానిని స్క్రబ్ చేసి నీటితో శుభ్రం చేసుకోవాలి.

**బేకింగ్ సోడాతో రోజ్ వాటర్**

మెడపై ఉన్న నల్లటి మచ్చలను తొలగించడంలో బేకింగ్ సోడా చాలా ప్రభావవంతంగా పరిగణించబడుతుంది. బేకింగ్ సోడా మురికిని తొలగిస్తుంది. చర్మానికి మెరుపును ఇస్తుంది. బేకింగ్ సోడాను రోజ్ వాటర్‌తో కలిపి పేస్ట్ లా చేసుకుని మెడపై బాగా అప్లై చేసి 7-8 నిమిషాలు అలాగే ఉంచాలి. తర్వాత నీటితో శుభ్రం చేసుకుంటే సరి.

# జలుబు తీవ్రత పెరిగే కొద్దీ R S V సంక్రమించే ప్రమాదం పెరుగుతుందా?



శీతాకాలం ప్రారంభమైంది. తక్కువ ఉష్ణోగ్రతలు అనేక వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతాయి. ఈ సీజన్‌లో శ్వాసకోశ సిన్సిటియల్ వైరస్ కేసులు వేగంగా పెరుగుతాయి. అంటే ఏమిటి? శీతాకాలంలో కేసులు ఎందుకు పెరుగుతాయి? ఢిల్లీలోని లోని పీడియాట్రిక్ విభాగానికి చెందిన డాక్టర్ హిమాన్షు భదాని ఈ వైరస్ గురించి వివరంగా వివరించారు. శీతాకాలం ప్రారంభమైంది. తక్కువ ఉష్ణోగ్రతలు అనేక వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతాయి. ఈ సీజన్‌లో శ్వాసకోశ సిన్సిటియల్ వైరస్ కేసులు వేగంగా పెరుగుతాయి. అంటే ఏమిటి? శీతాకాలంలో కేసులు ఎందుకు పెరుగుతాయి? ఈ ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి, మేము ఢిల్లీలోని లోని పీడియాట్రిక్ విభాగానికి చెందిన డాక్టర్ హిమాన్షు భదాని ఈ వైరస్ గురించి వివరంగా వివరించారు. రెస్పిరేటరీ సిన్సిటియల్ వైరస్ ఊపిరితిత్తులు, శ్వాసకోశ ఇన్ఫెక్షన్లకు కారణమవుతుందని డాక్టర్ హిమాన్షు వివరించారు. ఇది చాలా సాధారణం. చాలా మంది పిల్లలు రెండు సంవత్సరాల వయస్సులోనే ఇన్ఫెక్షన్ బారిన పడతారు. ఇది పెద్దలకు కూడా సోకుతుంది. అయితే పిల్లలలో కేసులు ఎక్కువగా కనిపిస్తాయి. కొంతమందిలో తీవ్రమైన ఇన్ఫెక్షన్లకు కారణమవుతుంది. వీరిలో 12 నెలలు, అంతకంటే తక్కువ వయస్సు ఉన్న శిశువులు, ముఖ్యంగా వివిధ వ్యాధులతో సతమతమయ్యే శిశువులు, గుండె, ఊపిరితిత్తుల వ్యాధి ఉన్నవారు, బలహీనమైన రోగనిరోధక వ్యవస్థలు ఉన్నవారు ఉన్నారు. ఏడాది పొడవునా %ాాం% కేసులు కనిపిస్తాయి. కానీ శీతాకాలంలో అవి కొద్దిగా పెరుగుతాయని డాక్టర్ హిమాన్షు వివరించారు . ఉష్ణోగ్రతలు తగ్గినప్పుడు, %ాాం% ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ఎందుకంటే ఈ సీజన్‌లో గాలిలో తేమ తక్కువగా ఉంటుంది, దీని వలన వైరస్ వేగంగా వ్యాప్తి చెందుతుంది. విటమిన్-డి లోపం కూడా ఈ సీజన్‌లో వైరస్ ప్రమాదాన్ని పెంచుతుంది. కి చెందిన చాలా కేసులు పిల్లలలో సంభవిస్తాయని, వైరస్ కొన్ని రోజుల్లోనే తగ్గిపోతుందని, గరిష్టంగా రెండు వారాలు పడుతుందని డాక్టర్ హిమాన్షు వివరిస్తున్నారు.

అయితే, కొన్ని సందర్భాల్లో, దాని లక్షణాలు తీవ్రంగా ఉండవచ్చు. నిరంతర దగ్గు, వేగంగా శ్వాస తీసుకోవడం లేదా గురక వస్తే, మీరు వెంటనే ఆసుపత్రికి వెళ్లాలి. ఈ సందర్భంలో నిర్లక్ష్యం సహించకూడదని డాక్టర్ హిమాన్షు సూచిస్తున్నారు.

**ప్రారంభ లక్షణాలు ఏమిటి?**

**చలిగా ఉండటం..**
**తీవ్రమైన ఒళ్లు నొప్పులు..**
**గొంతు నొప్పి**
**ముక్కు కారటం**
**తేలికపాటి జ్వరం**
**వేగంగా శ్వాస తీసుకోవడం**
**ముక్కులు మూసుకుపోవడం**
**నిరంతర ముక్కు కారడం..**

**ఎలా నివారించాలి?**

**చల్లని గాలి నుండి పిల్లలను రక్షించండి**
**తరచుగా చేతులు కడుక్కోండి**
**రద్దీగా ఉండే ప్రదేశాలకు పిల్లలను తీసుకెళ్లకుండా ఉండండి.**

# ముల్తానీ మట్టి ఫేస్ ప్యాక్ ఎప్పుడైనా ట్రై చేశారా? చందమామ లాంటి అందం మీ వెంటే..












ముల్తానీ మట్టిని చాలా మంది అమ్మాయిలు ముఖానికి రాసుకుంటారు. దీనివల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఇది చర్మం, జుట్టుకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఎందుకంటే ఇది అదనపు నూనె, మురికి, మృత కణాలను తొలగిస్తుంది. ఇది చర్మం, జుట్టును శుభ్రంగా, మెరిసేలా చేస్తుంది..

ముల్తానీ మట్టి చర్మం నుంచి సెబమ్‌ను గ్రహిస్తుంది. ముఖంపై జిడ్డును తగ్గిస్తుంది. దీనివల్ల చర్మం తాజాగా, మ్యాట్‌గా కనిపిస్తుంది. ముల్తానీ మట్టిని ఉపయోగించడం వల్ల ఇతర ఖరీదైన ఉత్పత్తుల అవసరం తొలగిపోతుంది.

**1 / 5**

ముల్తానీ మట్టి బ్లాక్ హెడ్స్ ను కూడా తగ్గిస్తుంది. దీని సహజ బంకమట్టి చర్మం రంధ్రాల నుంచి మురికి, నూనె, బ్యాక్టీరియాను బయటకు పంపిస్తుంది. ఇది మొటిమలు, బ్లాక్ హెడ్స్ ను తగ్గిస్తుంది.

**2 / 5**

ముల్తానీ మట్టి మృతకణాలను తొలగిస్తుంది. రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. చర్మానికి సహజమైన మెరుపును ఇస్తుంది. ఎండ వల్ల చర్మం నల్లబడటాన్ని తగ్గిస్తుంది.

**3 / 5**

ముల్తానీ మట్టి టాన్ తొలగించడానికి, వడదెబ్బ నుంచి ఉపశమనం కలిగించడానికి ఉపయోగపడుతుంది. ఇది చర్మంపై ఉన్న పెద్ద రంధ్రాలను బిగించడానికి సహాయపడుతుంది. ఫలితంగా చర్మం మృదువుగా కనిపిస్తుంది. దీని శీతలీకరణ లక్షణాలు వేసవిలో చర్మాన్ని చల్లబరుస్తాయి. ఎరుపును తగ్గిస్తాయి.

**4 / 5**

ముల్తానీ మట్టి చర్మ అసమానతలను తగ్గిస్తుంది. ఆరోగ్యకరమైన చర్మ ఆకృతిని కాపాడుకోవడానికి సహాయపడుతుంది. ముల్తానీ మట్టిని రోజ్ వాటర్, పెరుగు, తేనె లేదా పాలు వంటి వాటితో కలిపి ఫేస్ ప్యాక్‌గా అప్లై చేయవచ్చు.

## మరో షాకిచ్చిన ఎయిర్ ఇండియా!
## ప్రయాణికులు తప్పని ప్రయాణ కష్టాలు




మధ్యప్రాచ్య ఉద్రిక్తతలు, అధిక జెట్ ఇంధన ధరలు, గగనతల ఆంక్షల కారణంగా ఎయిర్ ఇండియా తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటోంది. ఈ పరిస్థితుల నేపథ్యంలో జూలై వరకు సుమారు 100 విమాన సర్వీసులను తగ్గించాలని నిర్ణయించింది. ప్రధానంగా అంతర్జాతీయ మార్గాల్లో ఈ కోతలు అమలవుతాయి. మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు, పెరుగుతున్న జెట్ ఇంధన ధరలు, గగనతల ఆంక్షల ప్రభావంతో ఎయిర్ ఇండియా భారీ ఒత్తిడిని ఎదుర్కొంటోంది. ఈ పరిస్థితుల నేపథ్యంలో జూలై వరకు దేశీయ, అంతర్జాతీయంగా దాదాపు 100 విమాన సర్వీసులను తగ్గించాలని సంస్థ నిర్ణయించింది. ఎయిర్ ఇండియా సీఈఓ, మేనేజింగ్ డైరెక్టర్ క్యాంప్‌బెల్ విల్సన్ ఉద్యోగులకు పంపిన సందేశంలో ఇప్పటికే ఏప్రిల్, మే నెలల్లో కొన్ని విదేశీ సర్వీసులను తగ్గించినట్లు తెలిపారు. ప్రస్తుతం పరిస్థితులు మరింత క్లిష్టంగా మారడంతో, జూన్, జూలై నెలల్లో కూడా అదనపు కోతలు అమలు చేయాల్సి వస్తోందని చెప్పారు.ఎయిర్ ఇండియా ప్రస్తుతం రోజుకు సుమారు 1,100 విమానాలను నడుపుతోంది. అయితే యూరప్, ఉత్తర అమెరికా, ఆస్ట్రేలియా, సింగపూర్ వంటి కీలక అంతర్జాతీయ మార్గాల్లో కార్యకలాపాలను తగ్గించనుంది. ముఖ్యంగా మధ్యప్రాచ్య ఘర్షణల కారణంగా కొన్ని గగనతలాలు మూసివేయబడటంతో విమానాలను ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నడపాల్సి వస్తోంది. దీనివల్ల ప్రయాణ సమయం పెరగడమే కాకుండా ఇంధన వినియోగం కూడా భారీగా పెరిగింది. జెట్ ఇంధన ధరలు కూడా విమానయాన రంగానికి పెద్ద సవాలుగా మారాయి. ఏప్రిల్ 24తో ముగిసిన వారంలో ప్రపంచ సగటు జెట్ ఇంధన ధర బ్యారెల్‌కు 179.46 డాలర్లకు చేరుకుంది. ఫిబ్రవరి చివరిలో ఇది 99.40 డాలర్లుగా ఉండగా, కేవలం కొన్ని వారాల్లోనే దాదాపు 80 శాతం పెరిగింది. ఈ పెరుగుదల నష్టాల్లో ఉన్న ఎయిర్ ఇండియాపై మరింత భారంగా మారింది. మార్చి 31, 2026తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి ఎయిర్ ఇండియా గ్రూప్ సుమారు రూ.22,000 కోట్ల నష్టాన్ని నమోదు చేసినట్లు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఖర్చులను నియంత్రించేందుకు, నిర్వహణను స్థిరీకరించేందుకు విమానాల కోత తప్పనిసరి అయిందని సంస్థ భావిస్తోంది. ప్రయాణికులకు, ఉద్యోగులకు కలిగిన అసౌకర్యంపై సంస్థ విచారం వ్యక్తం చేసింది. మధ్యప్రాచ్య పరిస్థితులు త్వరలో సాధారణ స్థితికి చేరుకుని, ముఖ్యంగా హోర్ముజ్ జలసంధి మళ్లీ పూర్తిగా తెరుచుకుంటే కార్యకలాపాలు తిరిగి సాధారణ స్థితికి వచ్చే అవకాశం ఉందని సంస్థ ఆశాభావం వ్యక్తం చేసింది.

## కార్ల దిగుమతులపై 'ట్రంప్ టారిఫ్' బాంబు అమెరికా నిర్ణయంతో ప్రపంచ వాణిజ్యంలో అలజడి!



అమెరికా యూరోపియన్ యూనియన్ మధ్య వాణిజ్య యుద్ధం మరోసారి తీవ్రరూపం దాల్చింది. ఉమ్మడి వాణిజ్య ఒప్పందానికి విరుద్ధంగా యూరప్ నుండి దిగుమతి అయ్యే కార్లు, ట్రక్కులపై సుంకాలను 25 శాతానికి పెంచుతున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. ఈ నేపథ్యంలో, తమ ప్రయోజనాలను కాపాడుకోవడానికి అన్ని మార్గాలనూ తెరిచి ఉంచుతామని యూరోపియన్ యూనియన్ శనివారం (మే 2, 2026) హెచ్చరించింది.అమెరికా యూరోపియన్ యూనియన్ మధ్య వాణిజ్య యుద్ధం మరోసారి తీవ్రరూపం దాల్చింది. ఉమ్మడి వాణిజ్య ఒప్పందానికి విరుద్ధంగా యూరప్ నుండి దిగుమతి అయ్యే కార్లు, ట్రక్కులపై సుంకాలను 25 శాతానికి పెంచుతున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. ఈ నేపథ్యంలో, తమ ప్రయోజనాలను కాపాడుకోవడానికి అన్ని మార్గాలనూ తెరిచి ఉంచుతామని యూరోపియన్ యూనియన్ శనివారం (మే 2, 2026) హెచ్చరించింది. గత ఏడాది కుదిరిన ఒప్పందం ప్రకారం, అమెరికా పారిశ్రామిక ఉత్పత్తులపై సుంకాలను నిలిపివేయడానికి, వ్యవసాయ ఉత్పత్తులకు కోటాలను అమలు చేయడానికి ఈయూ అంగీకరించింది. దీనికి ప్రతిగా, యూరోపియన్ ఉత్పత్తులపై సుంకాన్ని 15 శాతం వద్దే ఉంచుతామని అమెరికా హామీ ఇచ్చింది. అయితే, ఈయూ తన కట్టుబాట్లను పాటించడం లేదని ఆరోపిస్తూ ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నారు. "ఈయూ ఒప్పందాన్ని ఉల్లంఘించింది. ఈ సుంకాల పెంపు ద్వారా అమెరికాకు బిలియన్ల డాలర్ల ఆదాయం రావడమే కాకుండా, విదేశీ కంపెనీలు తమ ఉత్పత్తి కేంద్రాలను అమెరికాకు తరలించేలా ఒత్తిడి పెరుగుతుంది," అని ట్రంప్ స్పష్టం చేశారు. ట్రంప్ నిర్ణయంపై బ్రస్సెల్స్‌లోని ఈయూ ప్రధాన కార్యాలయం తీవ్రంగా స్పందించింది. తాము ఒప్పందానికి కట్టుబడి ఉన్నామని, శాసన ప్రక్రియలో భాగంగా ప్రతి అడుగును వాషింగ్టన్‌కు తెలియజేస్తున్నామని ఈయూ ప్రతినిధి తెలిపారు. అమెరికా ఏ ప్రాతిపదికన ఈ నిర్ణయం తీసుకుందో వివరణ ఇవ్వాలని ఈయూ కోరింది. ఒకవేళ అమెరికా తన మొండివైఖరిని వీడకపోతే, ఐరోపా మార్కెట్‌ను కాపాడుకోవడానికి ప్రతికూల చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ప్రస్తుతం అమెరికాలో జపాన్, దక్షిణ కొరియా, కెనడా వంటి దేశాల సహకారంతో దాదాపు 100 బిలియన్ డాలర్ల విలువైన ఆటో ప్లాంట్లు నిర్మాణంలో ఉన్నాయి. వాహన తయారీ సంస్థలన్నీ అమెరికాలోనే పెట్టుబడులు పెట్టాలన్నదే ట్రంప్ లక్ష్యంగా కనిపిస్తోంది. అయితే, ఈ వాణిజ్య ఉద్రిక్తతలు పెరిగితే ప్రపంచ సప్లై చెయిన్ దెబ్బతినడమే కాకుండా, ప్రపంచ ఆర్థిక స్థిరత్వం ప్రమాదంలో పడే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## RBI కీలక నిర్ణయం
## భారత్‌కు టన్నుల టన్నుల బంగారం!




రష్యా-ఉక్రెయిన్ యుద్ధం వంటి భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో దేశాలు తమ విదేశీ బంగారు నిల్వల భద్రతపై ఆందోళన చెందుతున్నాయి. ఈ క్రమంలో భారత రిజర్వ్ బ్యాంక్ తన మొత్తం బంగారంలో 77 శాతం స్వదేశానికి తిరిగి తీసుకువచ్చింది. ఇది కేవలం ఆర్థిక నిర్ణయం కాదు, వ్యూహాత్మక భద్రతా చర్య.అమెరికా ఇరాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు, అలాగే రష్యా ఉక్రెయిన్ యుద్ధం తర్వాత ప్రపంచ దేశాలు తమ విదేశీ ఆస్తుల భద్రతపై కొత్తగా ఆలోచించడం ప్రారంభించాయి. ముఖ్యంగా బంగారు నిల్వల విషయంలో విదేశాల్లో ఉంచడం సురక్షితమా? అనే ప్రశ్న కేంద్ర బ్యాంకులను ఆందోళనకు గురిచేస్తోంది. ఈ నేపథ్యంలో భారత్ సహా అనేక దేశాలు తమ బంగారాన్ని స్వదేశానికి తిరిగి తీసుకువస్తున్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తాజాగా విడుదల చేసిన నివేదిక ప్రకారం భారతదేశం వద్ద ఉన్న మొత్తం బంగారు నిల్వల్లో దాదాపు 77 శాతం ప్రస్తుతం దేశీయంగానే నిల్వ ఉంది. మొత్తం 880.52 టన్నుల బంగారంలో సుమారు 680 టన్నులు భారత్‌లో ఉండగా, మిగతా భాగం బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్, బ్యాంక్ ఫర్ ఇంటర్నేషనల్ సెటిల్మెంట్స్ వంటి విదేశీ సంస్థల వద్ద ఉంది. కేవలం ఆరు నెలల్లోనే 104 టన్నులకుపైగా బంగారాన్ని భారత్‌కు తిరిగి తీసుకురావడం ఈ మార్పు వేగాన్ని చూపిస్తోంది. ఇది కేవలం ఆర్థిక నిర్ణయం మాత్రమే కాదు, వ్యూహాత్మక భద్రతా చర్యగా కూడా భావిస్తున్నారు. రష్యాపై పాశ్చాత్య ఆంక్షలు, ఆఫ్ఘనిస్తాన్ విదేశీ ఆస్తుల నిలిపివేత వంటి ఘటనలు, విదేశాల్లో ఉన్న నిధులు రాజకీయ పరిస్థితుల కారణంగా ఎప్పుడైనా నిలిచిపోవచ్చనే భయాన్ని పెంచాయి. అందుకే కేంద్ర బ్యాంకులు తమ బంగారంపై ప్రత్యక్ష నియంత్రణ కలిగి ఉండాలని కోరుకుంటున్నాయి. గతంలో లండన్ వంటి నగరాల్లో బంగారం నిల్వ చేయడానికి ప్రధాన కారణం అంతర్జాతీయ వాణిజ్య సౌలభ్యం. అక్కడి మార్కెట్ల ద్వారా బంగారాన్ని వేగంగా కొనుగోలు చేయడం, అమ్మడం, తాకట్టు పెట్టడం సులభంగా ఉండేది. కానీ ఇప్పుడు భౌగోళిక రాజకీయ పరిస్థితులు మారడంతో, లిక్విడిటీ కంటే సార్వభౌమ భద్రతకు దేశాలు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నాయి. అయితే భారత్ పూర్తిగా విదేశీ నిల్వలను ఖాళీ చేయడం లేదు. అంతర్జాతీయ లావాదేవీలు, అత్యవసర ద్రవ్య అవసరాల కోసం కొంత బంగారాన్ని విదేశాల్లోనే కొనసాగిస్తోంది. అయినప్పటికీ అధిక భాగాన్ని దేశీయ ఖజానాల్లో ఉంచడం ద్వారా ఆర్థిక స్వావలంబనను బలోపేతం చేయాలని ఆర్‌బిఐ వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోంది.

# కూతురు చదువు, పెళ్లికి ఇక నో టెన్షన్..
# కేంద్రం తెచ్చిన ఈ సూపర్ స్కీమ్ గురించి తెలుసా..?



ఇంట్లో ఆడపిల్ల పుట్టిందంటే సాక్షాత్తు ఆ మహాలక్ష్మి అడుగుపెట్టిందని అర్థం. అయితే ఆ మహాలక్ష్మి పెరిగి పెద్దదై ఉన్నత చదువులు చదవాలన్నా, ఘనంగా వివాహం జరగాలన్నా నేటి కాలంలో ఆర్థిక ప్రణాళిక చాలా ముఖ్యం. కూతురు భవిష్యత్తు గురించి ఆలోచించే ప్రతి తండ్రికి ఒక అద్భుతమైన వరం సుకన్య సమృద్ధి యోజన. కేవలం చిన్న పొదుపుతోనే మీ పాప బంగారు భవిష్యత్తుకు బలమైన పునాది ఎలా వేయవచ్చో తెలుసుకుందాం.తల్లిదండ్రుల కల తమ కూతురును ఉన్నత చదువులు చదివించడం, ఘనంగా వివాహం చేయడం. అయితే పెరుగుతున్న ఖర్చుల దృష్ట్యా ఇప్పటి నుండే సరైన ప్రణాళికతో పొదుపు చేయడం చాలా అవసరం. ఆడపిల్లల ఆర్థిక భద్రత కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అద్భుతమైన పథకమే సుకన్య సమృద్ధి యోజన. . ఇది కేవలం ఒక సేవింగ్స్ అకౌంట్ మాత్రమే కాదు, మీ కూతురు కన్న కలలను నిజం చేసే ఒక ఆర్థిక భరోసా. అత్యధిక వడ్డీ రేటు, పన్ను మినహాయింపు వంటి ఆఫర్స్ ఉన్న ఈ పథకం గురించి పూర్తి వివరాలు తెలుసుకుందాం..

**ఎవరు ఖాతా తెరవవచ్చు?**

సుకన్య సమృద్ధి ఖాతాను పుట్టినప్పటి నుండి 10 ఏళ్ల వయస్సు వచ్చే వరకు ఎప్పుడైనా తెరవవచ్చు. తల్లిదండ్రులు లేదా చట్టపరమైన సంరక్షకులు బాలిక పేరు మీద ఈ ఖాతాను ప్రారంభించాలి. ఒక బాలికకు ఒక ఖాతా మాత్రమే అనుమతించబడుతుంది. ఒక కుటుంబంలో గరిష్టంగా ఇద్దరు కుమార్తెలకు ఈ ప్రయోజనం వర్తిస్తుంది. కవలలు లేదా ముగ్గురు పిల్లలు కలిగినప్పుడు ప్రత్యేక మినహాయింపులు ఉంటాయి.

**పెట్టుబడి విధానం: ఎంత పొదుపు చేయాలి..?**

ఇది ఒక దీర్ఘకాలిక క్రమశిక్షణతో కూడిన పొదుపు పథకం. ఇందులో పెట్టుబడి పెట్టడం చాలా సులభం. ఖాతా తెరిచిన తేదీ నుండి 15 సంవత్సరాల పాటు మీరు డిపాజిట్లు చేయాల్సి ఉంటుంది. కనిష్టంగా ఏడాదికి రూ. 250 నుండి గరిష్టంగా రూ. 1.5 లక్షల వరకు పెట్టుబడి పెట్టవచ్చు. ఒకేసారి కాకుండా ఏడాదిలో మీకు వీలైనప్పుడు విడతల వారీగా కూడా డబ్బులు జమ చేసే వెసులుబాటు ఉంది.

**ఆకర్షణీయమైన వడ్డీ రేట్లు**

ప్రస్తుతం అందుబాటులో ఉన్న స్థిర-ఆదాయ పథకాలలో సుకన్య సమృద్ధి పథకానిదే పైచేయి. ప్రస్తుతం ప్రభుత్వం దీనిపై 8.2శాతం వడ్డీని అందిస్తోంది. వడ్డీని ఏటా చక్రవడ్డీ పద్ధతిలో లెక్కిస్తారు. దీనివల్ల కాలం గడిచేకొద్దీ మీ పెట్టుబడి ఊహించని రీతిలో పెరుగుతుంది. ఇది మార్కెట్ హెచ్చుతగ్గులతో ముడిపడి లేనందున మీ డబ్బుకు పూర్తి భద్రత ఉంటుంది.

**మెచ్యూరిటీ విత్‌డ్రావల్స్**

ఇది దీర్ఘకాలిక లక్ష్యాల కోసం రూపొందించబడింది కాబట్టి ఇందులో 21 ఏళ్ల లాక్-ఇన్ పీరియడ్ ఉంటుంది. ఖాతా తెరిచిన 21 ఏళ్ల తర్వాత మెచ్యూరిటీ అవుతుంది. ఒకవేళ బాలికకు 18 ఏళ్లు నిండి వివాహం నిశ్చయమైతే అప్పుడు ఖాతాను క్లోజ్ చేయవచ్చు. కుతూరుకు 18 ఏళ్లు నిండిన తర్వాత ఉన్నత చదువుల కోసం ఖాతాలోని బ్యాలెన్స్‌లో 50శాతం వరకు విత్‌డ్రా చేసుకునే అవకాశం ఉంది.

**పన్ను ప్రయోజనాలు: ﾠ కేటగిరీ**

సుకన్య సమృద్ధి పథకం EEE కేటగిరీ కిందకు వస్తుంది. అంటే పెట్టుబడి పెట్టిన మొత్తానికి పన్ను ఉండదు. ఏటా వచ్చే వడ్డీపై పన్ను పడదు. మెచ్యూరిటీ తర్వాత తీసుకునే పూర్తి మొత్తంపై కూడా రూపాయి పన్ను చెల్లించక్కర్లేదు.

**గుర్తుంచుకోవలసిన విషయాలు**

సుకన్య సమృద్ధి యోజన అనేది కేవలం పొదుపు మాత్రమే కాదు, మీ కుమార్తె భవిష్యత్తుకు ఒక భరోసా. అయితే ఇది దీర్ఘకాలిక పథకం కాబట్టి, మీకు అత్యవసరంగా కావాల్సిన డబ్బును ఇందులో పెట్టకుండా, భవిష్యత్తు లక్ష్యాల కోసం కేటాయించిన మొత్తాన్ని పెట్టుబడిగా పెట్టడం ఉత్తమం. వడ్డీ రేట్లు ప్రభుత్వం ఎప్పటికప్పుడు సమీక్షిస్తుంది కాబట్టి తాజా రేట్లను గమనిస్తూ ఉండాలి.

# కేవలం 20 నిమిషాల్లో రూ. 1.75 కోట్లు.!
# లాటరీ, బెట్టింగ్ కాదు ఎలానో తెలిస్తే మతిపోతుంది











మీ ట్రేడింగ్ అకౌంట్‌లో పొరపాటున కోట్లు కనిపిస్తే ఏం చేస్తారు? భయం వేస్తుందా లేక అదృష్టం అనుకుంటారా? మహారాష్ట్రకు చెందిన రాజ్ గురు అనే ట్రేడర్ అకౌంట్‌లో ఒకరోజు అకస్మాత్తుగా రూ. 40 కోట్ల మార్జిన్ ప్రత్యక్షమైంది. ఇది బ్రోకర్ చేసిన చిన్న పొరపాటే అయినా, ఓ వ్యక్తి తన తెలివితేటలతో రూ. 1.75 కోట్ల లాభంగా మార్చుకున్నాడు.

ఈ కేసు 2022లోది.. కానీ లీగల్ బ్యాటిల్‌లో గెలవడానికి నాలుగేళ్లు పట్టింది. ఈ ఏడాది జనవరిలో కథ సుఖాంతమైంది. మరి అదేంటంటే.. స్టాక్ మార్కెట్‌లో ట్రేడింగ్ చేసే ప్రతి ఒక్కరికీ ఒక కల ఉంటుంది.. "ఒక్కసారి పెద్ద మొత్తంలో క్యాపిటల్ చేతికి వస్తే బాగుండు" అని. 2018లో మహారాష్ట్రకు చెందిన రాజ్ గురు అనే సామాన్య ట్రేడర్ విషయంలో ఆ కల నిజమైంది. కాకపోతే అది అతనికి అదృష్టమో లేక విధి ఆడిన వింత నాటకమో అర్థం కావడానికి అతనికి కొంచెం సమయం పట్టింది.

**1 / 5**

ఒకరోజు ఉదయం రాజ్ గురు తన కోటక్ సెక్యూరిటీస్ అకౌంట్ ఓపెన్ చేయగానే, కళ్లు బైర్లు కమ్మే అంకె కనిపించింది. అకౌంట్‌లో ఏకంగా రూ. 40 కోట్ల మార్జిన్ ఉంది! అది సిస్టమ్ లోపమని అతనికి తెలుసు, కానీ ఆ అవకాశాన్ని వదులుకోవాలనుకోలేదు. వెంటనే బ్యాంక్ నిఫ్టీ ఆప్షన్స్‌లో భారీ లాట్ సైజుతో ట్రేడ్ మొదలుపెట్టాడు.

**2 / 5**

మొదటి ట్రేడ్‌లో రూ. 50 లక్షల లాస్! ఏ సామాన్యుడైనా సరే ఆ నష్టానికి వణికిపోయి ట్రేడింగ్ ఆపేస్తాడు. కానీ రాజ్ గురు డీలా పడలేదు. తన ట్రేడింగ్ నైపుణ్యాన్ని నమ్ముకుని రెండో ట్రేడ్ చేశాడు. ఫలితం? కేవలం 20 నిమిషాల్లో రూ. 2.25 కోట్ల ప్రాఫిట్! నెట్ ప్రాఫిట్ రూ. 1.75 కోట్లు.

**3 / 5**

లాభం రాగానే బ్రోకరేజ్ సంస్థ అలర్ట్ అయ్యి మార్జిన్ బ్లాక్ చేసింది. "ఆ ప్రాఫిట్ మాది, అది మా సిస్టమ్ తప్పిదం వల్ల వచ్చింది" అని కోటక్ వాదించింది. కానీ రాజ్ గురు వెనక్కి తగ్గలేదు. "సిస్టమ్ తప్పు మీది కావచ్చు, కానీ ట్రేడ్ చేసింది నేను, రిస్క్ తీసుకుంది నేను. నష్టం వస్తే మీరేం చేసేవారు?" అని ప్రశ్నించాడు. ఈ వివాదం బొంబాయి హైకోర్టుకు చేరింది.

**4 / 5**

కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజ్ గురు తరపున అద్భుతంగా వాదించారు. ట్రేడింగ్ అనేది హ్యాకింగ్ కాదు, అది ఒక నైపుణ్యం అని స్పష్టం చేశారు. మార్కెట్‌లో 99 శాతం మంది నష్టపోతుంటే, తన టాలెంట్‌తో ప్రాఫిట్ సంపాదించిన రాజ్ గురుకు ఆ డబ్బు చెందాలని కోర్టు తీర్పునిచ్చింది. రూ. 1.75 కోట్లు అతనికి చెల్లించాలని కోటక్ సెక్యూరిటీస్‌ను ఆదేశించింది. ఇది కేవలం ఒక ట్రేడర్ విజయం మాత్రమే కాదు, వ్యవస్థలోని లోపాలను ప్రశ్నించిన ఒక సామాన్యుడి ధైర్యానికి నిదర్శనం అని బిజినెస్ నిపుణులు అన్నారు.

## సామాన్యుడికి షాకింగ్ న్యూస్..
## కేంద్రం చెబుతున్నది నిజమవుతుందా?




ఒకవేళ పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగితే, అది రవాణా రంగంపై నేరుగా ప్రభావం చూపుతుంది. తద్వారా నిత్యావసర వస్తువులు, కూరగాయల ధరలు కూడా పెరిగే అవకాశం ఉంది. ఇది సామాన్యుడి బడ్జెట్‌ను తలకిందులు చేస్తుంది. ఈ ధరల పెంపుపై ప్రభుత్వం అధికారిక ప్రకటన అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరల పెరుగుదల నేపథ్యంలో, దేశీయంగా ఇంధన ధరల పెంపు అనివార్యమని ప్రభుత్వ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. గత కొంతకాలంగా స్థిరంగా ఉన్న పెట్రోల్, డీజిల్ ధరలు త్వరలోనే పెరిగే అవకాశం ఉందని సంకేతాలు వెలువడుతున్నాయి.

**ధరల పెంపునకు గల కారణాలు:**

ముడిచమురు ధరల పెరుగుదల: అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధరలు పెరగడం వల్ల చమురు శుద్ధి సంస్థల పై అదనపు భారం పడుతోంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ పడిపోవడం వల్ల చమురు దిగుమతులు మరింత ఖరీదైనవిగా మారుతున్నాయి.

భూరాజకీయ ఉద్రిక్తతలు: గ్లోబల్ మార్కెట్‌లో జరుగుతున్న భౌగోళిక రాజకీయ మార్పులు చమురు సరఫరాపై ప్రభావం చూపుతున్నాయి.

**ప్రభుత్వ వర్గాల వాదన**

ప్రభుత్వ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం, ధరల పెంపును ప్రస్తుతానికి తోసిపుచ్చలేము. ధరలను పెంచకుండా ఎంతకాలం నియంత్రించగలమనేది చమురు సంస్థల ఆర్థిక పరిస్థితిపై ఆధారపడి ఉంటుందని వారు పేర్కొంటున్నారు. వినియోగదారులపై భారం తగ్గించేందుకు పన్నుల తగ్గింపు వంటి చర్యలను ప్రభుత్వం ఆలోచిస్తున్నప్పటికీ, అంతర్జాతీయ పరిస్థితులు అనుకూలించకపోతే ధరల పెంపు అనివార్యం కావచ్చు.

**సామాన్యుడిపై ప్రభావం**

ఒకవేళ పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగితే, అది రవాణా రంగంపై నేరుగా ప్రభావం చూపుతుంది. తద్వారా నిత్యావసర వస్తువులు, కూరగాయల ధరలు కూడా పెరిగే అవకాశం ఉంది. ఇది సామాన్యుడి బడ్జెట్‌ను తలకిందులు చేస్తుంది. ఈ ధరల పెంపుపై ప్రభుత్వం అధికారిక ప్రకటన చేయనప్పటికీ, అంతర్జాతీయ పరిణామాలు చూస్తుంటే వాహనదారులకు భారం తప్పేలా లేదు. ప్రభుత్వం పన్నులు తగ్గించి ఉపశమనం కలిగిస్తుందో లేదో వేచి చూడాలి.

## గ్యాస్ సిలిండర్ బుకింగ్‌లో కొత్త రూల్స్
## ఇక నుంచి అలా చేస్తే కుదరదు మరింత కఠినతరం!




ఇప్పుడు వినియోగదారులు వాట్సాప్‌దవెబ్‌సైట్ లేదా మొబైల్ యాప్ ద్వారా బుకింగ్ చేయడాన్ని కంపెనీలు ప్రోత్సహిస్తున్నాయి. గ్యాస్ ఏజెన్సీకి వెళ్లాల్సిన అవసరం లేకుండా డిజిటల్ పద్ధతుల్లోనే చెల్లింపులు చేసే వెసులుబాటును మరింత సరళతరం చేశారు..ప్రతి నెలా మొదటి తేదీన చమురు కంపెనీలు గ్యాస్ ధరలు, పంపిణీ నిబంధనలను సమీక్షిస్తుంటాయి. ఈ క్రమంలో 2026 మే 1 నుండి ఇండేన్‌భారత్ గ్యాస్ , హెచ్‌పి గ్యాస్ వినియోగదారులకు సంబంధించి కొన్ని కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. సాధారణంగా ప్రతి నెల 1న గ్యాస్ సిలిండర్ ధరలు మారుతుంటాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరల ఆధారంగా వాణిజ్య మరియు గృహ అవసరాల సిలిండర్ ధరలలో సవరణలు జరిగాయి. ప్రస్తుత నెలలో వాణిజ్య సిలిండర్ల ధరల్లో కొంత మేర మార్పు ఉండే అవకాశం ఉంది.

**2. డెలివరీ అథెంటికేషన్ కోడ్ (DAC):**

సిలిండర్ బుకింగ్ చేసినప్పుడు మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు వచ్చేలేదా ఞూజ ఇప్పుడు మరింత తప్పనిసరి చేశారు. డెలివరీ బాయ్ వచ్చినప్పుడు ఈ కోడ్ చెబితేనే సిలిండర్ అందజేస్తారు. దీనివల్ల బ్లాక్ మార్కెటింగ్ తగ్గుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

పెట్రోల్, డీజిల్ ధరలు.. అనుకున్నదొక్కటి.. అయ్యిందొక్కటి..

**3. కేవైసీ (ఖ్జ) అప్‌డేట్:**

చాలా కాలంగా గ్యాస్ కనెక్షన్ వాడుతున్న వారు, ఆధార్, ఈ-కేవైసీ పూర్తి చేయని వారి కోసం నిబంధనలు కఠినతరం చేశారు. కేవైసీ అసంపూర్తిగా ఉంటే సబ్సిడీ ఆగిపోయే ప్రమాదం ఉంది. మే నెలలో దీనిపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించే అవకాశం ఉంది.

**4. బుకింగ్ యాప్స్, పోర్టల్స్:**

ఇప్పుడు వినియోగదారులు వాట్సాప్ (ఔష్ఠ్ఘ్రాూజూజూ), వెబ్‌సైట్ లేదా మొబైల్ యాప్ ద్వారా బుకింగ్ చేయడాన్ని కంపెనీలు ప్రోత్సహిస్తున్నాయి. గ్యాస్ ఏజెన్సీకి వెళ్లాల్సిన అవసరం లేకుండా డిజిటల్ పద్ధతుల్లోనే చెల్లింపులు చేసే వెసులుబాటును మరింత సరళతరం చేశారు.

మీరు చేయవలసినవి:

మీ గ్యాస్ కనెక్షన్‌కు మొబైల్ నంబర్ లింక్ అయ్యిందో లేదో సరిచూసుకోండి.

సబ్సిడీ అర్హత ఉన్నవారు ఆధార్ సీడింగ్ పూర్తి చేయండి.

ఏదైనా సమస్య ఉంటే సంబంధిత గ్యాస్ కంపెనీ టోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించండి.

# పచ్చని పొలాల మధ్య సందడి చేస్తున్న అనుపమ.. ఫోటోలు వైరల్!



అనుపమ పరమేశ్వరన్.. ఒకప్పుడు చాలా సెలెక్టివ్ గా పాత్రలు ఎంచుకుంటూ చాలా పద్ధతిగా కనిపించి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ముఖ్యంగా ఈ మలయాళీ ముద్దుగుమ్మకు తెలుగులో భారీగానే ఆఫర్లు వచ్చాయి. దీంతో అమ్మడు రేంజ్ స్టార్ స్టేటస్ కి పెరిగిపోతుందని అందరూ అనుకున్నారు.. కానీ అనూహ్యంగా అనుపమ పరమేశ్వరన్ కి అవకాశాలు తగ్గిపోయాయి. దాంతో కొన్నాళ్లు ఇండస్ట్రీకి దూరంగా ఉన్న ఈమె.. మళ్లీ రెట్టింపు వేగంతో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది. వరుస సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తోంది. ఇటీవల పరదా అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈమె.. ఈ సినిమాతో పెద్దగా ఆకట్టుకోలేదు. మళ్ళీ ఇప్పుడు బెల్లంకొండ సాయి శ్రీనివాస్ తో కలిసి 'కిష్కింధపురి' అనే సినిమా చేసింది. ఎన్నో అంచనాల మధ్య వచ్చిన ఈ సినిమా మంచి పాజిటివ్ టాక్ కూడా దక్కించుకున్న విషయం తెలిసిందే. ఇప్పుడు 'బైసన్' అనే మరో సినిమాలో నటిస్తోంది అనుపమ. ఈ సినిమాకు సంబంధించిన ప్రతి అప్డేట్ ను తన సోషల్ మీడియా ఖాతాలో రిలీజ్ చేస్తూ అభిమానులకు చేరువయ్యే ప్రయత్నం చేస్తుంది. అలాగే మరొకవైపు సోషల్ మీడియాలో యాక్టివ్గా ఉంటూ వరుస ఫోటోలు షేర్ చేస్తూ ప్రేక్షకులను అలరిస్తోంది ఈ ముద్దుగుమ్మ. అందులో భాగంగానే తాజాగా అనుపమ షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. తాజాగా రెడ్ చుడీదార్ ధరించిన ఈమె.. పచ్చని పొలాల మధ్య పరవశించిపోతూ చూపరులను ఆకట్టుకుంది. ముఖ్యంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో మనసును ఉత్సాహపరిచేలా ఫోటోలు షేర్ చేసింది అనుపమ. నిజానికి ఈ మధ్యకాలంలో ఇలాంటి ఫోటోలు షేర్ చేసి చాలా రోజులు అయింది అంటూ అభిమానులు కూడా కామెంట్లు చేస్తున్నారు. ఏది ఏమైనా అనుపమ షేర్ చేసిన ఈ ఫోటోలు మాత్రం అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. అనుపమ కెరియర్ విషయానికి వస్తే.. 'ప్రేమమ్' సినిమాలో చిన్న పాత్ర పోషించిన అనుపమ.. ఈ మలయాళం చిత్రంతోనే తన కెరీర్ ను మొదలుపెట్టింది. ఆ తర్వాత తెలుగులో నితిన్ హీరోగా, త్రివిక్రమ్ దర్శకత్వంలో వచ్చిన అ ఆ సినిమాలో నటించి ఆకట్టుకుంది. ఈ సినిమా తర్వాత శతమానం భవతి సినిమా చేసి ఓవర్ నైట్ లోనే స్టార్ సెలబ్రిటీ అయిపోయింది అనుపమ. మధ్యలో రంగస్థలం సినిమాలో అవకాశం వచ్చిందని ఈమెనే రిజెక్ట్ చేసిందని కొంతమంది లేనిపోని రూమర్స్ క్రియేట్ చేశారు. వాటి వల్ల ఆరు నెలల పాటు ఇండస్ట్రీకి దూరంగా ఉన్న అనుపమ మళ్లీ అన్నింటిని చక్కబెట్టుకుని వరుస అవకాశాలు అందుకుంటూ బిజీగా మారింది. అలా సౌత్ లో దాదాపు చాలామంది హీరోలతో నటించి మంచి పేరు దక్కించుకుంది. ఇప్పుడు కం బ్యాక్ లో వరుస చిత్రాలతోనే కాదు ఆ చిత్రాలతో సక్సెస్ కూడా అందుకుంటూ పాన్ ఇండియా హీరోయిన్ అయ్యే దిశగా అడుగులు వేస్తోంది. మరి ఈ అమ్మడి కెరీర్ కు మంచి బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ అందించే సినిమా ఎప్పుడు పడుతుందో చూడాలి







# ముద్దుగుమ్మకు మరో లైఫ్ అండ్ డెత్ మ్యాటర్..!

సినిమా ఇండస్ట్రీలో హీరోలకు, హీరోయిన్స్‌కి ప్రతి సినిమా లైఫ్ అండ్ డెత్ మ్యాటర్ అనడంలో సందేహం లేదు. ముఖ్యంగా కెరీర్ ఆరంభంలో ప్రతి సినిమా విషయంలోనూ జాగ్రత్తగా ఉండాలి, లేదంటే ఫ్లాప్ వచ్చి కెరీర్ మొత్తం నాశనం అయ్యే అవకాశాలు ఉంటాయి. అందుకే కెరీర్ ఆరంభంలో నటీనటుల ఎంపిక సరిగ్గా లేకుంటే మొత్తం కెరీర్ ఎఫెక్ట్ కావడం మనం చూస్తూ ఉన్నాం. కెరీర్ ఆరంభంలో రెండు మూడు వరుస హిట్స్ పడితే స్టార్‌డం దక్కించుకోవడం జరుగుతుంది. అదే కెరీర్ ఆరంభంలో ఫ్లాప్స్ పడితే కెరీర్‌లో ముందుకు సాగడమే కష్టం అవుతుంది. అందుకే బాలీవుడ్‌తో పాటు అన్ని భాషల ఇండస్ట్రీలోనూ హీరోయిన్స్ కెరీర్ పరంగా నిలదొక్కుకోవాలంటే మినిమం హిట్స్ పడాల్సిందే. కానీ జాన్వీ కపూర్ లక్కీగా పెద్ద హిట్స్ పడకున్నా తన అందంతో పాటు, తన బ్యాక్ గ్రౌండ్ కారణంగా ఇండస్ట్రీలో నెగ్గుకు వస్తున్న విషయం తెల్సిందే. జాన్వీ కపూర్ బాలీవుడ్ ఎంట్రీ శ్రీదేవి నటవారసురాలిగా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన జాన్వీ కపూర్‌కి మంచి ఆరంభం లభించింది. అయితే కమర్షియల్‌గా బిగ్ సక్సెస్‌లను దక్కించుకోవడంలో జాన్వీ కపూర్ విఫలం అయింది. అయినా కూడా సోషల్ మీడియాలో ఈమె అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేయడం ద్వారా ఇండస్ట్రీలో ఎప్పటికప్పుడు గుర్తింపు దక్కించుకుంటూ వచ్చింది. జాన్వీ కపూర్ అందంతో ఆకట్టుకోవడంతో సినిమాల్లో ఆఫర్లు దక్కించుకుంటూ ఉంది. ఆ మధ్య వచ్చిన పరమ్ సుందరి సినిమాతో జాన్వీ కపూర్ ఖచ్చితంగా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకుంటుందని అంతా భావించారు. ఆమె కూడా పరమ్ సుందరి విషయంలో చాలా ఆసక్తిని పెంచుకుంది. కానీ నిరాశనే మిగిల్చిన విషయం తెల్సిందే. ఇప్పుడు ఈమె వరుణ్ ధావన్‌తో కలిసి 'సన్నీ సంస్కారికి తులసి కుమారి' సినిమాతో రాబోతున్న విషయం తెల్సిందే. సన్నీ సంస్కారికి తులసి కుమారి మూవీ ఈ సినిమాను దసరా కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అక్టోబర్ 2న విడుదల కాబోతున్న ఈ సినిమాతో జాన్వీ కపూర్ హిట్ కొట్టే అవకాశాలు ఉన్నాయని నమ్మకంగా ఉన్నారు. జాన్వీ కపూర్ ఈ సినిమాలో వరుణ్ ధావన్ తో కలిసి చేసిన రొమాన్స్ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచే అవకాశాలు ఉన్నాయి అని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఇప్పటికే ఈ సినిమాకు మంచి బజ్ క్రియేట్ అయింది. ఇప్పటికే ఈ సినిమాకు యూ/ఎ సర్టిఫికెట్ వచ్చింది. ధర్మ నేపథ్యంలో రూపొందిన ఈ రొమాంటిక్ కామెడీ సినిమాలో విభిన్నమైన ప్రేమ కథలు ఉండబోతున్నాయట. బ్రేకప్ లవ్ స్టోరీలతో పాటు, కొత్త ప్రేమలు ఎలా పుడుతాయి, ఆ సమయంలో భావోద్వేగాలు ఎలా ఉంటాయి అనేది సరదాగా చూపించే ప్రయత్నాన్ని దర్శకుడు చేశాడని మేకర్స్ చెబుతున్నారు. రామ్ చరణ్ పెద్ది మూవీలో జాన్వీ కపూర్ జాన్వీ కపూర్ బాలీవుడ్‌లో ఇప్పటికే చేసిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద నిరాశ పరుస్తూ వచ్చాయి. పరమ్ సుందరి మాదిరిగా ఈ సినిమా సన్నీ సంస్కారికి తులసి కుమారి సినిమా బాక్సాఫీస్ వద్ద నిరాశ పరిస్తే జాన్వీ కపూర్ కి హిందీలో ఆఫర్లు తగ్గే ప్రమాదం ఉందని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అందుకే బాలీవుడ్‌లో జాన్వీ కపూర్‌కి ఈ సినిమా లైఫ్ అండ్ డెత్ మ్యాటర్ అన్నట్లుగా మారింది. కేవలం జాన్వీ కపూర్‌కి మాత్రమే కాకుండా వరుణ్ ధావన్ విషయంలోనూ ఇదే పరిస్థితి. ఆయన గత చిత్రాలు బాక్సాఫీస్ వద్ద నిరాశ పరిచాయి. అందుకే ఈ సినిమా విషయమై ఆయన ఫ్యాన్స్ చాలా ఆసక్తిగా ఉన్నారు. వీరిద్దరికీ ఈ సినిమా ఎంత ముఖ్యమో అనేది సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఆకట్టుకునే అందంతో పాటు నటనలో ప్రతిభ ఉన్న జాన్వీ కపూర్‌కి ఈ సినిమా, రామ్ చరణ్ తో చేస్తున్న పెద్ది సినిమా హిట్‌ను అందిస్తాయా అనేది చూడాలి.

# రాణి ముఖర్జీ ఆ గొలుసు వెనుక స్టోరీ

'మిసెస్ ఛటర్జీ వర్సెస్ నార్వే' సినిమాలో ప్రధాన పాత్రలో నటించిన రాణి ముఖర్జీకి ఉత్తమ నటిగా జాతీయ అవార్డ్ దక్కిన విషయం తెల్సిందే. జాతీయ అవార్డ్‌ను రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకున్న రాణి ముఖర్జీ వార్తల్లో నిలిచింది. ఇటీవల ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాణి ముఖర్జీ పాల్గొన్నారు. ఆ సమయంలో ఆమె ధరించిన చీరతో పాటు, ఆమె మెడలో ధరించిన గొలుసు కూడా అందరి దృష్టిని ఆకర్షించింది. ఆమె మెడలో ధరించిన గొలుసుపై అదిరా అనే పేరు ఉండటం అందరి దృష్టిని ఆకర్షించింది. చాలా మంది ఆ సమయంలో దాన్ని ఒక డిజైన్‌గానే భావించారు. సోషల్ మీడియాలో గొలుసుపై అదిరా అక్షరాలను చూసి అంతా కూడా ఆశ్చర్యం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో కొన్ని రోజుల్లోనే ఆ గొలుసు గురించి ప్రముఖంగా చర్చ జరిగింది. దాంతో రాణి ముఖర్జీ స్పందించింది. జాతీయ అవార్డ్ దక్కించుకున్న రాణి ముఖర్జీ ప్రతి నటికి నటుడికి జాతీయ అవార్డ్ అనేది లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ లాంటిది. నాకు జాతీయ అవార్డ్ వచ్చిన సమయంలో చాలా మంది నేను అవార్డ్‌ను అందుకోవడం చూడాలి అనుకున్నారు. ముఖ్యంగా నా కూతురు అదిరా నేను జాతీయ అవార్డ్‌ను అందుకోవడంను చూడాలని అనుకుంది. కానీ ఆమె వయసు 14 ఏళ్ల వయసు లోపు ఉండటం వల్ల అక్కడకు రాలేక పోయింది. అవార్డ్ కార్యక్రమంకు 14 ఏళ్లు పూర్తి అయిన వారికి మాత్రమే అవకాశం ఇచ్చారు. అందుకే అదిరా కి అక్కడకు వచ్చే అవకాశం దక్కలేదు. అందుకే అదిరా నేను అవార్డ్ అందుకోవడం చూడలేదు. తను కార్యక్రమంకు రాకపోవడం నాకు చాలా బాధను కలిగించింది. అందుకే తను రాకున్నా తన గుర్తుగా ఏమైనా నా వెంట ఉంటే బాగుంటుంది అనుకున్నాను. అందుకే అదిరా పేరు ఉన్న గొలుసు ధరించాను అంటూ తాజా ఇంటర్వ్యూలో రాణి ముఖర్జీ చెప్పింది. అదిరా పేరుతో ఉన్న గొలుసుతో... అదిరా పేరుతో ఉన్న గొలుసు ధరించడం వల్ల కార్యక్రమానికి నా కూతురు వచ్చినట్లుగా అనిపించింది, చాలా మంది రాణి ముఖర్జీ తన వెంట కూతురును కూడా తీసుకు వెళ్లింది అంటూ సోషల్ మీడియాలో నా గొలుసు గురించి మాట్లాడుకోవడం నేను చూశాను. అవార్డ్ వేడుకలో నేను నా కూతురుతో ఉన్నట్లుగానే అనిపించింది. సోషల్ మీడియాలో ప్రస్తుతం ఈ విషయం గురించి, నా కూతురు గురించి ప్రముఖంగా మాట్లాడుకోవడం వల్ల అదిరా కూడా నాతో పాటు అవార్డ్ వేడుకకి వచ్చినట్లు అనిపించింది అంటూ రాణి ముఖర్జీ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. రాణి ముఖర్జీ తన కూతురుపై ఉన్న ప్రేమను ఇలా చూపించింది. ఆ మధ్య రాణి ముఖర్జీ తన కూతురు ఇండస్ట్రీలో అడుగు పెట్టే అవకాశం ఉంది అంటూ చెప్పుకొచ్చింది అంటూ వార్తలు వచ్చాయి. కానీ తాజా ఇంటర్వ్యూలో మాత్రం అదిరా ఇండస్ట్రీ ఎంట్రీ గురించి స్పందించలేదు. మిసెస్ చటర్జీ వర్సెస్ నార్వే సినిమా.. 2023లో విడుదలైన మిసెస్ చటర్జీ వర్సెస్ నార్వే సినిమాలో రాణి ముఖర్జీ పాత్ర అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ లీగల్ డ్రామాకి ఆషిమా చిబ్బర్ దర్శకత్వం వహించారు. రాణి ముఖర్జీ, అనిర్బన్ భట్టాచార్య, నీనా గుప్తా, జిమ్ సర్భ్ లు నటించారు. ఈ సినిమా అనురూప్ భట్టాచార్య, సాగరికా చక్రవర్తి అనే భారతీయ వలస దంపతుల నిజ జీవిత కథ నుండి ప్రేరణ పొందింది. ఈ సినిమాకు థియేట్రికల్ రిలీజ్ సమయంలో పాజిటివ్ రివ్యూలు వచ్చినప్పటికీ కమర్షియల్‌గా భారీ వసూళ్లు నమోదు కాలేదు. అయినా కూడా రాణి ముఖర్జీ కి మంచి ప్రశంసలు దక్కాయి. 2025 భారత ప్రభుత్వం ప్రకటించిన 71వ జాతీయ చలన చిత్ర అవార్డ్‌ల్లో రాణి ముఖర్జీకి ఉత్తమ నటిగా అవార్డ్ దక్కింది. సినిమా కమర్షియల్‌గా భారీ విజయాన్ని సొంతం చేసుకోలేక పోయినా కూడా జాతీయ అవార్డ్ దక్కడంతో రాణి



# రష్మిక థామా ట్రైలర్ వచ్చేసింది!

రష్మిక మందన్న.. నేషనల్ క్రష్ గా గుర్తింపు తెచ్చుకున్న ఈమె ఒకవైపు ఫ్యామిలీ ఓరియెంటెడ్.. మరొకవైపు మాస్ ఓరియంటెడ్ చిత్రాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తోంది.. అలాంటి ఈమె తాజాగా హారర్ జానర్ లోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. అందులో భాగంగానే బాలీవుడ్ లో ఆమె నటిస్తున్న హారర్ చిత్రం థామా.. ఆయుష్మాన్ ఖురానా హీరో గా నటిస్తున్న ఈ సినిమాలో రష్మిక మందన్న హీరోయిన్ గా నటిస్తోంది. ప్రముఖ బాలీవుడ్ నిర్మాణ సంస్థ మాడాక్ ఫిలిమ్స్ బ్యానర్ నుంచి వస్తున్న మోస్ట్ యాంటిసిపేటెడ్ మూవీ అని చెప్పవచ్చు. నిజానికి ఈ బ్యానర్ పై అభిమానులలో ఎప్పటికీ కూడా క్యూరియాసిటీ ఉంటుందని చెప్పాలి. ఎందుకంటే ఈ బ్యానర్ పై ఇప్పటివరకు భేదియా, మూంజ్యా, స్త్రీ వంటి సినిమాలు వచ్చి బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకున్నాయి. ఇప్పుడు అదే కోవాలో రాబోతున్న ఈ సినిమాపై కూడా అంచనాలు భారీగా పెరిగిపోయాయి. ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా అక్టోబర్ 21న దీపావళి సందర్భంగా విడుదల కాబోతోంది. విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రమోషన్స్ జోరుగా చేపట్టారు చిత్ర బృందం.. అందులో భాగంగానే హిందీలో ఈ సినిమా ట్రైలర్ ను విడుదల చేశారు. భేదియా , మూంజ్యా సినిమాలను కలుపుతూ థామా సినిమాను తెరకెక్కించినట్లు అనిపిస్తోంది. వందల ఏళ్ళ క్రితం యక్షసన్ అనే ఒక వాంపైర్ ఉంటారు. అతను ఒకరి దగ్గర బందీలై ఉంటారు. అతడిని హీరో కలవడంతో హీరోకి కూడా ఆ వాంపైర్ లక్షణాలు వస్తాయి. దాంతో తెలియకుండానే కొన్ని దుష్టశక్తులతో పోరాటం చేస్తూ ఉంటాడు. ఇక ఇలాంటి ఎలిమెంట్స్ తోనే ట్రైలర్ ను కట్ చేయడం జరిగింది. ఇందులో ఆయుష్మాన్ , నవాజుద్దీన్ సిద్ధికి, రష్మిక కనిపించారు. అలాగే హీరో తండ్రిగా పరేష్ రావల్ కామెడీ పాత్ర పోషించినట్లు చూపించారు. అన్ని రకాల ఎలిమెంట్స్ ని యాడ్ చేస్తూ ట్రైలర్ రిలీజ్ చేయడంతో ఇది కాస్త ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.. అసలే బాలీవుడ్లో ఛావా తర్వాత సికందర్ మూవీ చేసి డిజాస్టర్ ను మూటగట్టుకున్న రష్మిక ఈ సినిమాతో సక్సెస్ అవ్వాలని అభిమానులు కోరుకుంటున్నారు. రష్మిక తదుపరి చిత్రాల విషయానికి వస్తే.. అటు తమిళ్లో కాంచన ఫ్రాంచైజీ లో భాగంగా వస్తున్న కాంచన 4 లో కూడా భాగమయ్యింది. అలాగే అట్లీ , అల్లు అర్జున్ కాంబినేషన్లో వస్తున్న సినిమాలో కీలకపాత్ర పోషిస్తోంది. అలాగే రెయిన్బో, ది గర్ల్ ఫ్రెండ్ వంటి చిత్రాలలో కూడా నటిస్తున్న ఈమె మరొకవైపు విజయ్ దేవరకొండ తో కలిసి మూడో సినిమాలో కూడా నటిస్తోంది. దీనికి మైత్రి మూవీ మేకర్స్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఇలా తెలుగు, తమిళ్ , హిందీ అంటూ వరుస పెట్టి చిత్రాలు చేస్తూ మరింత బిజీగా మారిపోయింది రష్మిక. రెండు మూడేళ్లుగా వరుస బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకుంటున్న ఈమె.. వచ్చే ఏడాది ఆఖరి వరకు బిజీ షెడ్యూల్స్ తో దూసుకుపోతోంది.




# "వాషి యో వాషి".. ఓజీలో పవన్ పాడిన ఈ పాటకు ఇంత అర్థం ఉందా?




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ రాజకీయాలలో బిజీ అయిన తర్వాత కూడా అభిమానులను ఆకట్టుకోవడానికి వరుస సినిమాలు చేస్తున్నారు.. అందులో భాగంగానే జ్యోతికృష్ణ డైరెక్షన్లో వచ్చిన 'హరిహర వీరమల్లు' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈయన.. ఈ సినిమాతో మిక్స్డ్ టాక్ సొంతం చేసుకున్నారు. ఇప్పుడు సుజీత్ దర్శకత్వంలో ఓజీ అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చారు. సెప్టెంబర్ 25వ తేదీన ఈ సినిమా విడుదలైంది. మొదటి రోజే రూ.150 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్స్ వసూలు చేసి రికార్డు సృష్టించింది. డీవీవీ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై డీవీవీ దానయ్య భారీ బడ్జెట్ తో నిర్మించారు. ప్రముఖ కోలీవుడ్ హీరోయిన్ ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్ గా నటించగా.. బాలీవుడ్ స్టార్ హీరో ఇమ్రాన్ హష్మీ ఇందులో విలన్ పాత్ర పోషించారు. ఈ పాత్ర చూసిన నెటిజన్స్ కూడా బాలీవుడ్ ఒక గొప్ప నటుడిని ఉపయోగించుకోవడంలో విఫలం అయింది అంటూ కామెంట్లు చేయడం గమనార్హం. మరొకవైపు ఇందులో శ్రేయ రెడ్డి, ప్రకాష్ రాజ్, శుభలేఖ సుధాకర్ , అర్జున్ దాస్, రాజ్ ఇలా తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఇదిలా ఉండగా ప్రస్తుతం ఈ సినిమా థియేటర్లలో హౌస్ ఫుల్ బోర్డులతో రన్ అవుతున్న నేపథ్యంలో ఈ సినిమాకు సంబంధించిన కొన్ని విషయాలు కూడా సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. ఇకపోతే ఈ సినిమాలో ప్రతి అంశము కూడా అభిమానులను ఆకట్టుకుంది. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ పాడిన పాట అయితే ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు." వాషి యో వాషి" అంటూ సాగిన ఈ పాట బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంది. అయితే ఇది జపనీస్ సాంగ్ కావడంతో మన తెలుగు వాళ్లకు పెద్దగా అర్థం కాలేదు. కానీ జపాన్ లో మాత్రం ఈ పాట భారీ వైరల్ గా మారింది. దీంతో ఈ లిరిక్స్ కి అర్థం ఏమిటి? అని నెటిజన్స్ ఆరా తీయగా.. ఈ పాట లిరిక్స్ కి సంబంధించిన మీనింగ్ తాజాగా బయటకు రావడంతో ఇంత అద్భుతమైన లిరిక్స్ తెలుగులో కూడా పెట్టి ఉంటే బాగుండేది అంటూ కామెంట్లు చేస్తున్నారు. లిరిక్స్ విషయానికి వస్తే.. ఈ జపనీస్ హైకూ ను చెప్పడానికి ముందు పవన్ కళ్యాణ్ విలన్ ఓమీకి వార్నింగ్ ఇస్తాడు." ఓమీ.. ఓ మై డియర్ ఓమీ.. ఎగిరెగిరి పడుతున్నావ్.. నీలాంటి వాడిని ఎలా నేలకు దించాలో నాకు బాగా తెలుసు. చిన్నప్పుడు నా గురువు చెప్పిన కథ చెబుతాను.. విను" అంటూ వాషి యో వాషి అనే పాటను పాడతాడు పవన్ కళ్యాణ్.. ఇక ఆ పాటకు అర్థం ఏమిటి అనే విషయాన్నికొస్తే.. "గద్దా ఓ గద్దా.. నువ్వు అడవి గద్దని చంపాలి అంటే.. ముందు దాన్ని రెక్కలు తెగ నరకాలి. అది నేల మీద పడ్డాక దాని కళ్ళు పీకేయాలి. ఒక్కసారి అది గుడ్డిదైతే ఎటు పోవాలో దానికి తెలియదు. అప్పుడు దాని కాళ్లు నరికితే ఇక ఎప్పటికీ కదల్లేదు. అప్పుడు దాని రాకాసి గుండెను బయటకు లాగాలి .. గద్దా ఓ గద్దా" అంటూ జపనీస్ హైకూకి తెలుగు అర్థం వెతికేశారు నెటిజన్స్. ప్రస్తుతం ఈ లిరిక్స్ ఇప్పుడు తెలుగులో కూడా ఆకట్టుకుంటుంది

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com